


visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఆదివారం | 15 జూన్ 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 233

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, జ్యేష్ఠ బహుళ చవితి మ.2.12, శ్రవణం రా.11.46 వర్జ్యం తె.3.44 నుంచి 5.19 వరకు రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.43 నుంచి 5.35 వరకు

## తెలుగు రాష్ట్రాల్లో నీట్ ఫలితాలు విడుదల



● సత్తా చాటిన తెలుగు విద్యార్థులు ● తెలంగాణ నుంచి 41,584 మంది..ఏపీ నుంచి 36,776 మంది నీట్‌లో అర్హత సాధించిన విద్యార్థులు ● ఏపీ నుంచి కార్తీక్ రామ్‌కు 19వ ర్యాంక్, మోహిత్ శ్రీరామ్ 56వ ర్యాంక్

3లో

## అంగరంగ వైభవంగా

# గద్దర్ సినీ అవార్డులు

● సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా బన్నీ, బాలకృష్ణ ● విన్నర్‌కు సిల్వర్ మెమెంటో, రూ.5 లక్షల ప్రైజ్ మనీ ● 2024 ఉత్తమ మొదటి చిత్రం కల్కి ● 2024 రెండవ ఉత్తమ చిత్రం పొట్టేల్ ● 2024 మూడవ ఉత్తమ చిత్రం లక్కీ భాస్కర్ ● ఉత్తమ దర్శకుడు నాగ్ అశ్విన్ కల్కి ● ఉత్తమ నటుడు అల్లు అర్జున్ పుష్ప2 ● ఉత్తమ గాయని శ్రేయా ఘోషల్ పుష్ప2 ● ఉత్తమ నటి నివేదా థామస్ -35 చిన్న కథ కాదు



3లో

ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సినీ సెలబ్రిటీలను ప్రోత్సహిస్తూ వారిని గౌరవిస్తూ ఏ విధమైనటువంటి అవార్డులను ప్రకటించలేదు. గతంలో నంది అవార్డులను ప్రకటించేవారు. ప్రస్తుతం నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించారు. తాజాగా ఈ అవార్డు వేడుకలో హైదరాబాద్లోనే హైటెక్ సిటీలో ఎంతో అంగరంగ వైభవంగా జరగాయి. ఈ వేడకకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజు, ఎఫ్డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజలన చేసి వేడుకను ప్రారంభించారు. ఇక ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంట్రీ ఇవ్వడంతో బాలకృాఎష్ణ, అల్లు అర్జున్ ఇద్దరూ కూడా ముఖ్యమంత్రికి సాదర స్వాగతం పలికారు.

## జీ-7 సదస్సుకు

# ప్రధాని మోడీ

● మూడు దేశాలకు వెళ్తున్న ప్రధాని మోడీ ● సిందూర్ తర్వాత తొలి విదేశీ పర్యటన ● కెనడా, సైప్రస్, క్రొయేషియాలో వెళ్లనున్న మోడీ ● 20 ఏళ్ల తర్వాత సై ప్రస్‌లో భారత ప్రధాని పర్యటన

పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారిగా ప్రధాని నరేంద్రమోడీ విదేశీ పర్యటనకు వెళ్తున్నారు. వచ్చే వారం కెనడాలో జరగబోయే జీ-7 సదస్సుకు ప్రధాని హాజరు కానున్నారు. ఈ విషయాన్ని విదేశాంగ మంత్రిత్వ శాఖ శనివారం తెలిపింది. కెనడా ప్రధాని మార్క్ కార్నీ స్వయంగా మోడీకి ఫోన్ చేసి ఆహ్వానించారు. ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య తర్వాత కెనడా-భారత్ మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ పరిణామాల తర్వాత తొలిసారి ప్రధాని మోడీ కెనడా వెళ్తున్నారు. ప్రధాని మోదీ కెనడా పర్యటనలో ఎలాంటి మార్పు లేదని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి.



6లో

## గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రికి కేసీఆర్

వివరాలు-3లో

● రెండు రోజుల పాటు ఏఐజీలో కేసీఆర్ ● డాక్టర్ నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అవినీతిని

# సహించేది లేదు

● రుజువైతే చర్యలు తప్పవు ● ఆరోపణలు వస్తే తక్షణ విచారణ... జీరో కరెప్షన్ ఏపీ లక్ష్యం ● 10 ముఖ్యమైన ప్రజా సమస్యలపై దృష్టిపెట్టి పరిష్కరించండి ● ఐవీఆర్ఎస్ ప్రజాభిప్రాయ సేకరణపై సమీక్షలో సీఎం చంద్రబాబు

ఏ శాఖలో, ఎక్కడ, ఎవరు అవినీతికి పాల్పడినా సహించేది లేదని... జీరో కరెప్షన్ దిశగా రాష్ట్రంలో పాలనా వ్యవస్థను నిర్మించాలని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఎక్కడ అవినీతి జరుగుతుందో అక్కడ ప్రధానంగా దృాఎష్టి పెట్టి విచారణ జరపాలని... అవినీతి రుజువైతే తక్షణం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.



2లో

## సూపర్ సిక్స్ హామీలు 85 శాతం అమలు



● ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ అందిస్తున్నాం ● ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం అందిస్తున్నాం ● అన్ని పథకాల కింద యావరేజ్‌గా ప్రతి కుటుంబానికి రూ. 1,04,000 అందించాం ● మంత్రి కొలుసు పార్థసారథి

వివరాలు-2లో

## అమరావతిలో ఆందోళనలు

వైసీపీ నేత సజ్జల, జర్నలిస్ట్ కృష్ణం రాజులపై చర్యలు తీసుకోవాలంటూ ధర్నా

రాజధాని అమరావతి ప్రాంత మహిళలపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన జర్నలిస్ట్ కృాఎష్ణంరాజు, వైసీపీ నేత సజ్జల రామకృాఎష్ణారెడ్డిపై కఠిన చర్యలు తీసుకో వాలని అమరావతి ప్రాంత రైతులు డిమాండ్ చేశారు.



2లో

## గద్దర్ ఫౌండేషన్‌కు రూ.3 కోట్లు

మంజూరు చేసిన తెలంగాణ ప్రభుత్వం



3లో

ప్రజా యుద్ధ నౌక గద్దర్ ఆలోచ్నను, ఆయ్న ఆశ్యాల్ను ముందుకు తీసుకెళ్లేందుకు గానూ గద్దర్ ఫౌండేష్న్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.3 కోట్లు మంజూరు చేసింది.

## అంతా ఇంతే!




పదవి లేకపోతే ఎవరూ మాట వినరు కదా!

## వైసీపీ ఆరోపణలు నిరూపిస్తే

# రాజీనామా చేస్తా

● తల్లికి వందనంపై వైసీపీ ఆరోపణలు ● రూ.13 వేలు ఇచ్చి మిగతా రూ.2 వేలు లోకేశ్ జేబులోకి వెళ్లాయని ఆరోపణ ● తీవ్రంగా స్పందించిన మంత్రి సవిత ● ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే వైసీపీ ఇలాంటి ఆరోపణలు చేస్తోందని ఫైర్



2లో

వైసీపీ ఆరోపిస్తున్నట్లు తల్లికి వందనం నిధులు మంత్రి లోకేష్ జేబులోకి వెళ్లినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తానని మంత్రి సవిత అన్నారు. నిరూపించలేకపోతే పులివెందుల ఎమ్మెల్యే పదవికి జగన్ రాజీనామా చేయగలరా? అని సవాల్ విసిరారు. విద్య విలువ తెలిసిన నాయకుడు నారా లోకేష్ అయితే.. విద్యకు ప్రాధాన్యతనిచ్చిన ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వం అన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ఇంటిలో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి అమ్మఒడి ఇచ్చి మాట నిలబెట్టుకున్నారు.

## బీసీలందరూ ఏకమయ్యే

# సమయం ఆసన్నమైంది

● ఎమ్మెల్సీ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ● బీసీ జాతుల కోసం కలిసి పని చేద్దాం: ఎంపీ ఈటెల రాజేందర్ ● సామాజిక విప్లవంతోనే రాజ్యాధికారం సాధ్యం ● బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ టీ చిరంజీవులు ● ఓబీసీల పోరుబాట పుస్తకం : బీసీల పాశుపతాస్త్రం : వి ప్రకాష్ ● ఓబిసిల పోరుబాట విస్ఫోటనం అవుతుంది ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ● బీసీల చైతన్యం సర్వతోముఖాభివృద్ధికి నిదర్శనం ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ● బీసీలు పెరియార్‌ను ఆదర్శంగా తీసుకోవాలి : రిటైర్డ్ ఐపీఎస్ ఆఫీసర్ పూర్ణచందర్ రావు ● బీసీలందరినీ ఏకం చేసి రాజ్యాధికారం సాధిస్తాం : జాజుల




3లో

## ప్రభుత్వం మామిడి రైతులను

# ఆదుకుంటుంది



2లో

● నాణ్యమైన మామిడి కాయలను వివిధ ప్రవేట్ కంపెనీలకు రైతులు సరఫరా చేయాలి ● మామిడి రైతులకు 168 కోట్ల రూపాయల సబ్సిడీ ● రాష్ట్ర వ్యవసాయ, సహకార అనుబంధ రంగాల శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు




# ఒకే కుటుంబంలో 12 మందికి తల్లికి వందనం డబ్బులు..!

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన తల్లికి వందనాన్ని తాజాగా అమలు చేసింది. ఏడాది లేటుగా అమలు చేస్తున్నన్న విమర్శలను పక్కనబెడితే కుటుంబంలో ఎంతమంది పిల్లలుంటే అంత మందికి ఈ పథకం డబ్బులు ఇస్తామన్న హామీ మాత్రం పక్కాగా అమలు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన ఓ అరుదైన రికార్డు ఘటనను తెలుగు దేశం పార్టీ తమ ఎక్స్ హ్యాండిల్ లో పోస్టు చేసింది. ఇప్పటికే వివిధ వైసీపీ అధినేత వైఎస్ జగన్ నియోజకవర్గం పులివెందులలో సైతం తల్లికి వందనం అమలు చేస్తున్న తీరుపై పలు వీడియోలు పోస్ట్ చేస్తున్న టీడీపీ.. తాజాగా అన్నమయ్య జిల్లాలో ఒకే కుటుంబంలో ఏకంగా 12 మంది పిల్లలకు ఈ పథకం డబ్బులు పడ్డాయన్న సమాచారంతో పాటు వీడియోను సైతం పోస్టు చేసింది. ఉమ్మడి కుటుంబంలో ముగ్గురు తల్లులు ఉండటం వారికి మొత్తం 12 మంది పిల్లలు ఉండటంతో వారందరికీ ఈ పథకం లబ్ధి చేకూరింది.

**ఉమ్మడి కుటుంబంలో 12 మంది పిల్లలకు పడిన తల్లికి వందనం.**

అన్నమయ్య జిల్లా కలకడలో ఉమ్మడి కుటుంబంలో ఉన్న ముగ్గురు తల్లులకు, వారి 12 మంది పిల్లలకు తల్లికి వందనం డబ్బులు జమ అయ్యాయి. ఒకేసారి రూ.1.56 లక్షలు తమ అకౌంట్ లో పడటంతో, ఆ కుటుంబం, ఆ తల్లుల సంతోషానికి అవధులు లేవు. అన్నమయ్య జిల్లా కలకడలో ఉమ్మడి కుటుంబంలో ఉన్న ముగ్గురు తల్లులకు, వారి 12 మంది పిల్లలకు తల్లికి వందనం డబ్బులు జమ అయ్యాయని టీడీపీ తమ హ్యాండిల్ లో వీడియో పోస్టు చేసింది. ఒకేసారి రూ.1.56 లక్షలు తమ అకౌంట్ లో పడటంతో, ఆ కుటుంబం, ఆ తల్లుల సంతోషానికి అవధులు లేవని తెలిపింది. ఇదే తరహాలో రాష్ట్రంలో పలు చోట్ల ఒకే కుటుంబాల్లో తల్లికి వందనం పథకం డబ్బులు తీసుకున్న వారి వీడియోల్ని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తోంది. వీటికి మంచి స్పందన లభిస్తోంది.

## జగన్‌కు వ్యవస్థ, రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై నమ్మకంలేదు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈవీఎంలు ధ్వంసం చేసేవారిని, కోర్టు ఫైళ్లు తగులబెట్టేవారిని, హత్యలు చేసి డోర్ డెలివరి చేసేవారిని జగన్ హీరోలు చేశారు. నేడు కొమ్మినేనిని కూడా హీరో చేయాలని చూస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేవ్యక్తి జగన్. కోర్టు ఫైళ్లను తగులబెట్టిన కాకాణి, నందిగం సురేష్, పిన్నెల్లి రామకృష్ణారెడ్డిలు చేసిన తప్పుకు శిక్ష అనుభవిస్తూ జైళ్లకు వెళ్లారు, ఇక జగన్ కూడా జైలుకు వెళ్లబోతున్నాడు. జగన్ నేర ప్రవృత్తిని గమనించే జనం11 సీట్లకే పరిమితం చేశారు. జగన్ కు మహిళలపట్ల ఏమాత్రం గౌరవం లేదు.. ఉందనుకుంటే వెంటనే మహిళలకు క్షమాపణ చెప్పాలి. కొమ్మినేనికి షరతులతో కూడిన బెయిల్ ఇచ్చిన విషయాన్ని గమనించకుండా నిర్దోషిగా విడుదలైనట్లుగా పండుగ చేసుకుంటున్నారు. జగన్ వింత పోకడలు మానుకోవాలి. జగన్ ను నమ్ముకున్న ఆయన అనుచరులు, వ్యాపారస్థులు జైలుకెళ్లి ఊచలు లెక్కపెట్టాల్సి వస్తోంది. జగన్.. తన పాలనలో అన్ని రంగాలను సర్వనాశనం చేశారు. కొమ్మినేని రాష్ట్రంలోని మహిళలు మొత్తాన్ని అవమానించారు. కృష్ణంరాజు అమరావతి మహిళా రైతుల్ని వేశ్యలతో పోల్చారు. రాష్ట్ర పరువు తీశారు. రాష్ట్ర మహిళల మాన, ప్రాణాలంటే వైసీపీ నాయకులకు తృణప్రాయమైంది. వారిని అవహేళన చేశారు. కొమ్మినేని, కృష్ణంరాజులు జనాన్ని అవమానపరచారు. కొమ్మినేనికి సుప్రీం కోర్టులో బెయిల్ ఇస్తే స్వాతంత్ర్య పోరాటంలో వీరోచిత పోరాటం చేసి జైలు గోడలు బద్దలు కొట్టి వచ్చినట్లుగా ఉంది వైసీపీ నాయకులకు. ఘనవిజయం సాధించినట్లు ఎల్లో మీడియా వ్యవహరించింది. కొమ్మినేనికి బెయిల్ రావడంతో వైసీపీ కార్యకర్తలు ప్రెస్ మీట్ లు పెట్టి ప్రభుత్వానికి చెంపదెబ్బ అని మాట్లాడడం వారి దౌర్భాగ్యం. వారి దిగజారుడుతనం. జగన్ నేరప్రవృత్తిని ప్రదర్శిస్తున్నాడు. కొమ్మినేని శ్రీనివాసరావు ఎందుకు జైలుకు వెళ్లాడో ప్రజలందరికీ తెలుసు. బాగా డబ్బులు ఖర్చుపెట్టి, మంచి లాయర్ ల చేత వాదించి బయటికి వచ్చి ఉండొచ్చు. తప్పు చేసే బ్యాచ్ ని జగన్ వెనకేసుకొస్తున్నాడు. కొమ్మినేని, కృష్ణంరాజుల వ్యవహారశైలిపై ప్రజలు ధర్నాలు, నిరసనలు తెలువుతున్నా వైసీపీ నాయకుల్లో చలనం లేదు. ప్రజలు జగన్ నుంచి క్షమాపణ కోరుతున్నారు. అయితే జగన్ క్షమాపణ చెప్పడంలేదు. .

# అవినీతిని సహించేది లేదు

**● రుజువైతే చర్యలు తప్పవు ● ఆరోపణలు వస్తే తక్షణ విచారణ... జీరో కరెప్షన్ ఏపీ లక్ష్యం ● 10 ముఖ్యమైన ప్రజా సమస్యలపై దృష్టిపెట్టి పరిష్కరించండి ● ఐవీఆర్ఎస్ ప్రజాభిప్రాయ సేకరణపై సమీక్షలో సీఎం చంద్రబాబు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏ శాఖలో, ఎక్కడ, ఎవరు అవినీతికి పాల్పడినా సహించేది లేదని... జీరో కరెప్షన్ దిశగా రాష్ట్రంలో పాలనా వ్యవస్థను నిర్మించాలని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఎక్కడ అవినీతి జరుగుతుందో అక్కడ ప్రధానంగా దృష్టి పెట్టి విచారణ జరపాలని... అవినీతి రుజువైతే తక్షణం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏడాది పాలనపై ప్రజల నుంచి... వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై వ్యక్తమైన అభిప్రాయాలపై శనివారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంపై అత్యధిక స్థాయిలో సంతృప్తి వ్యక్తమైనట్టు ఐవీఆర్ఎస్, సీఎస్‌డీఎస్ ప్రజాభిప్రాయ సేకరణలో వెల్లడైందని... అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజాభిప్రాయ సేకరణపై టెక్నికల్ ఆడిటింగ్ జరపాలని... సమస్యలు ఉన్న చోట సంతృప్తి పెంచేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. సంక్షేమం, ఉద్యోగాలకల్పన, రహదారులు వంటి 10 ముఖ్యమైన ప్రజా సమస్యలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి...వాటి పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు. వర్క్ ఫ్రమ్ హోమ్, పెట్టుబడుల రాక, నైపుణ్య శిక్షణతో ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయో తెలియజేయాలన్నారు. 175 నియోజక వర్గాల్లో జాబ్ మేళాలు నిర్వహించడంతో పాటు, ఆగస్ట్ 15 కల్లా అన్ని సేవలను వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర కింద అందించాలని స్పష్టం చేశారు. మరోవైపు... వికలాంగులు, వృద్ధులకు రేషన్ సరుకులు ఇంటికి తీసుకువెళ్లి అందించడం మరింత మెరుగ్గా జరిగేలా ఆలోచన చేయాలన్నారు. చౌకధరల దుకాణాలను పెంచడం, నగదు... లేదంటే కూపన్లు ఇవ్వడం వంటి ప్రత్యామ్నాయాలపై లబ్దిదారుల అభిప్రాయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. అలాగే ఉచిత ఇసుక విధానం అమలులో...ఇసుక లేని చోట్ల సంతృప్తి, ఇసుక ఉన్న చోట అసంతృప్తి ఉండటంపై ప్రాంతాల వారీగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

**ప్రజాభిప్రాయం ఇలా :**

పింఛన్ల పింపిణీ : అవినీతి లేదని 85 శాతం మంది, ఇంటిదగ్గరే ఇస్తున్నారని 87.8 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందని 83.9 శాతం మంది ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయం వ్యక్తం చేశారు. సీఎస్‌డీఎస్ ఫీల్డ్ సర్వేలో లబ్దిదారులను నేరుగా కలిసి ప్రశ్నించగా...° ఎంఛన్ల పింపిణీలో అవినీతి లేదని 93.9 శాతం మంది, ఇంటిదగ్గరే ఇస్తున్నారని 93.3 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందని 73.3 శాతం మంది-పర్వాలేదు అని 23.1 శాతం మంది చెప్పారు.

అన్న క్యాంటీన్లు : పరిశుభ్రంగా ఉన్నాయని 80.5 శాతం, ఆహారం నాణ్యత బావుందని 79.3 శాతం, సమయపాలన పాటిస్తున్నారని 80.8 శాతం మంది ఐవీఆర్ఎస్ ద్వారా చెప్పారు.

ఆస్పత్రి సేవలు : క్వాలిటీ చెకప్‌పై 68.4 శాతం, రక్త పరీక్షలపై 55 శాతం, ఉచిత మందుల పంపిణీపై 65.5 శాతం, సిబ్బంది ప్రవర్తనపై 71.3 శాతం సంతృప్తి వ్యక్తం చేశారు.

మున్సిపల్ సేవలు : రోజూ చెత్త సేకరణపై 68.1 శాతం, 24 గంటల్లో చెత్త డంప్ తరలింపుపై 57 శాతం సంతృప్తి చెందారు. సౌకర్యాలకు సంబంధించి 68 శాతం దర్శనం బావుందని, 63.6 శాతం సౌకర్యాలు బావున్నాయని భక్తులు చెప్పారు.

## రక్తదానం చేయండి, ప్రాణదాతలు కండి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదాతలకు వైద్యరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ అభినందనలు తెలిపారు. ఎక్స్ ని వేదికగా చేసుకుని రక్తదానం చేయండి, ప్రాణదాతలవ్వండి అని పిలువునిచ్చారు. సామాజిక హితం కోసం రక్తదానానికి యువత ముందుకు రావాలని కోరారు. మీరిచ్చే రక్తం వేరొకరికి జీవితాన్నిస్తుందని, సమాజంపై ప్రేమతో, సాటి మనుషులపై దయతో రక్తదానం చేస్తున్న వారికి అభినందనలు, వ్యక్తుల ప్రాణాలు, కుటుంబాల జీవితాలు నిలబెడుతున్న రక్తదాతలందరికీ హృదయపూర్వక వందనాలు తెలిపారు.

## అమ్మఒడికి కోతలు పెట్టి తల్లుల్ని మోసం చేసిన జగన్‌కి తల్లికి వందనంపై మాట్లాడే అర్హత ఉందా?



ప్రకాశం /తూర్పు నాయుడుపాలెం,జూన్ 14 : అమ్మఒడికి కోతలు పెట్టి తల్లుల్ని మోసం చేసిన జగన్ కి తల్లికి వందనంపై మాట్లాడే అర్హత ఉందా? అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి జగన్ ని నిలదీశారు. శనివారం నాడు ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలోని క్యాంప్ కార్యాలయంలో 32 మంది లబ్ధిదారులకు రూ. 18 లక్షల విలువైన సీఎం.ఆర్. ఎఫ్ చెక్కులు మంత్రి అందజేశారు. ఇప్పటి వరకు కొండపి నియోజకవర్గంలో రూ.12 కోట్ల విలువైన సీఎం.ఆర్. ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ......సంక్షేమానికి సరికొత్త నిర్వచనం తల్లికి వందనం. నాడు..నాన్నకు ఇంధనం పేరుతో నాసిరకం మద్యంతో జగన్ పేదల నుంచి వేల కోట్లు దోచుకున్నారు. నేడు తల్లికి వందనం పేరుతో చంద్రబాబు నాయుడు నేడు 67.27 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.10వేల కోట్లు జమ చేశారు.గతంలో కంటే 24.5లక్షల మంది తల్లులకు అదనంగా తల్లికి వందనం. వైసీపీకి మహిళలు ఓటెయ్యలేదని జగన్ వారిపై కక్ష పెంచుకున్నారు.అందుకే మా పాలనలో మహిళలు సంతోషంగా ఉంటే జగన్ ఓర్వలేక పోతున్నారు. పాలన అంటే బటన్ కాదు... భవిష్యత్తు నిర్మాణం అనే విధంగా కూటమి పాలన సాగుతోందని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అన్నారు.

## అమరావతిలో అందోళనలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజధాని అమరావతి ప్రాంత మహిళలపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన జర్నలిస్ట్ కృష్ణంరాజు, వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని అమరావతి ప్రాంత రైతులు డిమాండ్ చేశారు. అందుకోసం శనివారం రాజధాని అమరావతి ప్రాంతంలో రైతులు మరోసారి ఆందోళన బాట పట్టారు. ఆ క్రమంలో తుళ్లూరులో సాక్షి చానెల్ యాజమాని వైఎస్ జగన్, వైఎస్ భారతీలకు వ్యతిరేకంగా వారు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. వీరిద్దరు వెంటనే క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. సాక్షి చానెల్‌ను వెంటనే మూసివేయాలంటూ ఈ సందర్భంగా వారు ప్లకార్డులు ప్రదర్శించారు. మరోవైపు మందడం గ్రామంలోని రైతులు, మహిళలు రహదారిపై బైఠాయించారు. దీంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. రాజధాని ప్రాంత మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కృష్ణం రాజు, సజ్జల రామకృష్ణారెడ్డి క్షమాపణలు చెప్పే వరకూ ఈ ఆందోళనలు కొనసాగుతాయని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వం ఈ ఇష్యూను సీరియస్‌గా తీసుకుని బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఒక కేసులో బెయిల్‌పై ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు ఎలా చేస్తారని వారు ప్రశ్నించారు. న్యాయస్థానం ఆయన బెయిల్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ తరహా వ్యాఖ్యలు చేసిన వారిపై కఠినంగా వ్యవహరించాలని కూటమి సర్కార్‌కు ఆందోళనకారులు సూచించారు. లేకుంటే వీరు మరింత రెచ్చిపోతారని.. శాంతి భద్రతల సమస్యలను సృష్టిస్తారని పేర్కొన్నారు. ఇంకోవైపు ఈ రోజు శనివారం కావడంతో.. సచివాలయం, హైకోర్టులకు సెలవు కావడంతో ఈ ప్రాంతంలో కొంత మేర ట్రాఫిక్ తక్కువగా ఉండడంలో పోలీసులు కాస్తా ఊపిరి పీల్చుకున్నారు. గత వారం సాక్షి టీవీలో చర్చ కార్యక్రమంలో జర్నలిస్ట్ కృష్ణంరాజు పాల్గొని.. రాజధాని అమరావతి వేశ్యల రాజధాని అంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ చర్చ కార్యక్రమానికి కొమ్మినేని శ్రీనివాసరావు యాంకర్‌గా వ్యవహరించారు. ఆయన సైతం కృష్ణంరాజు వ్యాఖ్యలను ఖండించే ప్రయత్నం చేయలేదు. అయితే కృష్ణంరాజు వ్యాఖ్యలపై రాజధాని అమరావతి ప్రాంత మహిళలు, రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ క్రమంలో వారు ఆందోళన చేపట్టి.. వీరిపై చర్యలు తీసుకోవాలంటూ తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా వీరిపై వివిధ పోలీస్ స్టేషన్లలో పలు ఫిర్యాదులు నమోదయ్యాయి.

# ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు 85 శాతం అమలు చేసాం

**● ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ అందిస్తున్నాం ● ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం అందిస్తున్నాం ● అన్ని పథకాల కింద యావరేజ్‌గా ప్రతి కుటుంబానికి రూ. 1,04,000 అందించాం ● కొలుసు పార్థసారథి, గృహ నిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏడాది కాలంలో సూపర్ సిక్స్ లో హామీలను 85 శాతం వరకు అమలు పూర్తి చేశామని గృహ నిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. బందరు రోడ్డులో మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో గృహ నిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ కూటమి సర్కార్ ఏడాది పాలనలో మాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా ముందుకు తీసుకెళ్లుతున్నామన్నారు. గత ప్రభుత్వం వారసత్వంగా 10 లక్షల కోట్ల అప్పుల గంప మాకు అందించిందని, అయినా వెనక్కి తగ్గకుండా అభివృద్ధి, సంక్షేమ పథకాలను మా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లు హామీ ఇచ్చిన ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు ఏడాది పాలనలో 85 శాతం అమలు చేసారన్నారు. ఇది మా ముఖ్యమంత్రి చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. విజన్ 2047 లక్ష్యానికి అనుగుణంగా మా ప్రభుత్వం 15 శాతం అభివృద్ధి లక్ష్యంతో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో అమ్మ ఒడి ఇస్తామని చెప్పి ఒక్కరికి మాత్రమే అందించగా మా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం ద్వారా డబ్బులు తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. రేపు, ఎల్లుండి కూడా తల్లుల ఖాతాల్లో డబ్బులు పడతాయన్నారు. తల్లికి వందనం పథకం ఇంత పెద్ద ఎత్తున ఎవరూ అమలు చేయలేదన్నారు. అసెంబ్లీకి రాని వారు దేశం లో కేవలం ఆ పార్టీ లో మాత్రమే ఉన్నారన్నా రు. ఒక వేళ వచ్చినా వాళ్ల సొంత పనుల కోసం వస్తున్నారు తప్ప ప్రజల సమస్యలు పట్టవన్నారు. తల్లికి వందనం డబ్బులు రెండు వేలు మంత్రి నారా లోకేష్ జేబులో వేసుకుంటున్నారని అన్నారని దానికి లోకేష్ సవాల్ విసిరారని అందుకు సిద్ధమా అని అడిగారు. ఏడాదిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కింద రూ. 34 వేల కోట్లు అందించామన్నారు. ఆరోపించిన వారు పథకాల ఏమి ఇచ్చారో తెలుసుకోవాల న్నారు. గతంలో కంటే సంక్షేమ రంగానికి ఎక్కువగా నిధులు కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. అన్నదాత సుఖీభవ క్రింద రైతన్నకు ఈ నెలలోనే సాయం అందిస్తామన్నారు. గత ప్రభుత్వంలో యావరేజ్ గా ప్రతి కుటుంబానికి రూ. 30,000 అందించగా, మేము ప్రతి కుటుంబానికి సూపర్ సిక్స్ ద్వారా రూ. 1.04 లక్షల రూపాయలు అందించామన్నారు. గత ప్రభుత్వంలో పిల్లల భవిష్యత్ గురించి కనీసం ఆలోచించలేదన్నారు. మేము వారి భవిష్యత్ గురించి ఆలోచించి రాష్ట్రంలో పెట్టుబడులు తీసుకువచ్చి ఉద్యోగాలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని దాని ద్వారా దాదావు 8 లక్షల పైచిలుకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. గత ప్రభుత్వ పాలనలో మేనిఫెస్టో బైబిల్, ఖురాన్ అని, ప్రజలను గాలికి వదిలేచారని, వారి భవిష్యత్ గురించి ఆలోచించలేదన్నారు. తల్లికి వందనం, ఫీజ్ రియంబర్స్ మెంటు ఇస్తున్నామన్నారు. మేము పిల్లలును చదివించి వాళ్ళకు మంచి ఉద్యోగాలు ఇచ్చే లా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మంత్రి నారా లోకేష్ చెప్పిన సూపర్ సిక్స్ పథకాలు అమలు అన్నీ అమలు చేస్తున్నామన్నారు. మేము సామాన్యులను ఎక్కడా కేసులు పెట్టి



వేదించడం లేదన్నారు. గత ప్రభుత్వం అవగాహన రాహిత్యం తో ఈ పని చేసిందన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. పిల్లలకు మంచి భవిష్యత్ ఇవ్వాలని దేవుడి నీ కోరుకుంటున్నామన్నారు.. ప్రభుత్వ సహకారంతో వారు చదువుకుని భయటకు వచ్చిన తరువాత వారికి ఉద్యోగాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు, అందుకు పెట్టుబడులు తెస్తున్నామన్నారు. అంతేకాకుండా వారికి నైపుణ్యాభివృద్ధి లో శిక్షణ అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం పెట్టిన ఇబ్బందులు వల్ల రాష్ట్రం నుండి పెట్టుబడిదారులు పొరుగు రాష్ట్రాలకు పారిపోయారన్నారు.. అందులో అశోక్ లైలాండ్, అమర్ రాజా లాంటి తదితర సంస్థలు ఉన్నాయన్నారు. పోలవరం ప్రాజెక్టును గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. స్త్రీ శక్తి ద్వారా మహిళలకు అన్ని రంగాల్లో సమాన సదుపాయాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో తల్లికి వందనం లబ్ధిదారులైన తల్లులు, పిల్లలతో కలసి మంత్రి కేకు కట్టు చేశారు.

# మామిడి రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది

**● నాణ్యమైన మామిడికాయలను వివిధ ప్రవేట్ కంపెనీలకు రైతులు సరఫరా చేయాలి ● మామిడి రైతులకు 168 కోట్ల రూపాయల సబ్సిడీ ● రాష్ట్ర వ్యవసాయ, సహకార అనుబంధ రంగాల శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకోవడానికి సబ్సిడీ రూపంలో 168 కోట్ల రూపాయలు చెల్లిస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ అనుబంధ రంగాల శాఖ మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు తెలిపారు. జిల్లాలో ఒక్కరోజు పర్యటనలో భాగంగా చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని గుడిపాల మండలంలో గొల్లమడుగు నందు మామిడికాయల నిల్వ ఉంచిన పండ్ల యూనిట్ ను, కంపెనీ నందు మామిడికాయ ప్రాసెస్ యూనిట్లను, మామిడికాయ జ్యూస్ ఎలా తయారవుతుందో పరిశీలించారు. అనంతరం పల్లూరు నందు మామిడి రైతులతో ముచ్చటించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రివర్యులు మాట్లాడుతూ రైతులను అన్ని విధాల ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక ఆలోచనతో మామిడి రైతులను ఆదుకోవడానికి ఈరోజు కంపెనీలతో చర్చించి ఒక ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. వివిధ కంపెనీలు 8 రూపాయలకే కేజీ మామిడి పండ్లు ధర నిర్ణయించడం జరిగిందని 4 రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ రూపంలో రైతులకు వారి వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల స్వేచ్ఛగా వారు పండించిన మామిడి పంటను, మండిళ్లలో గాని, మార్కెట్లో గాని అమ్ముకోవచ్చునని తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చివరి కాయ వరకు విక్రయించుకోవచ్చునని , 2019వ సంవత్సరంలో జిల్లాలో మామిడి ధరను ఆనాటి ప్రభుత్వం తెలుగుదేశం హయాంలో 7.50 పైసలకు ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. రైతులు నాణ్యమైన మామిడికాయలను కంపెనీలకు సరఫరా చేయాలని ఆదేశించారు. మామిడి రైతులకు 168 కోట్ల రూపాయల సబ్సిడీ రూపంలో అందజేస్తున్నామని మంత్రివర్యులు తెలిపారు. రైతుల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా



చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. రైతులు మార్కెట్ రిజిస్ట్రేషన్ కౌంటర్ల వద్ద మామిడికాయలను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ప్రస్తుతం 22 మెట్రిక్ టన్నులు మామిడికాయలను కొనడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, ఎంపీ డి. ప్రసాద్ రావు, హార్టి కల్చర్ సెక్రెటరీ రాజశేఖర్ బాబు, ఆర్టికల్చర్ కమిషనర్ శ్రీనివాసులు రెడ్డి, జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఏపీ ప్రభుత్వంతో టాలివుడ్ ప్రముఖుల భేటీ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో తెలుగు సినీ పరిశ్రమ ప్రముఖులు ఆదివారం సాయంత్రం 4 గంటలకు భేటీ కానున్నారు. ఈ సమావేశానికి సినీ పరిశ్రమకు చెందిన 35 నుంచి 40 మంది ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉంది. సమావేశానికి ముందు వారు మొదట రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని కలవనున్నారు. అనంతరం ఆయనతో కలిసి సీఎం చంద్రబాబు నివాసానికి వెళ్లి చర్చల్లో పాల్గొననున్నారు. ఈ భేటీలో ఏపీ చిత్ర పరిశ్రమకు సంబంధించిన పలు కీలక అంశాలు చర్చకు రానున్నట్టు తెలిస్తోంది.

గత కొంతకాలంగా సినీ ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లకు మధ్య పర్సంటేజీ వ్యవహారంపై చర్చలు నడుస్తున్నాయి. అద్దెల రూపంలో మూవీలను ప్రదర్శించడం సాధ్యం కావడం లేదని ఎగ్జిబిటర్లు అంటుంటే.. పర్సంటేజీలు ఇవ్వలేమని డిస్ట్రిబ్యూటర్లు చెబుతున్నారు. ఈ క్రమంలోనే సినిమా థియేటర్ల బంద్ కు పిలుపునివ్వడం.. ఆ తర్వాత బంద్ నిర్ణయాన్ని వాయిదా వేయడం జరిగాయి. థియేటర్‌ల బంద్ అంశంపై పవన్ కళ్యాణ్ ఇప్పటికే తీవ్రంగా స్పందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కసారైనా సీఎం చంద్రబాబుని కలిశారా? అని సినీ ప్రముఖులను ప్రశ్నించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే పవన్ సినిమాకి కావాలనే అడ్డంకులు సృష్టించడం కోసం ఆ నలుగురు అలా ప్లాన్ చేశారని కూడా టాలీవుడ్ లో గుసగుసలు వినిపించాయి. పలువురు నిర్మాతలు సైతం ఆ నలుగురం మేము కాదంటూ ఓపెన్ గానే స్టేట్ మెంట్స్ ఇచ్చారు. తర్వాత ముఖ్యంగా థియేటర్‌ల పరిస్థితి, మౌలిక సదుపాయాలపై ఇటీవల సినిమాటోగ్రఫీ శాఖ ఆదేశాల మేరకు అధికారులు పలు థియేటర్లలో తనిఖీలు చేపట్టారు. ఈ పరిస్థితుల్లోనే ఏపీలో చిత్ర పరిశ్రమకు, ప్రభుత్వానికి మధ్య సహకారం పెంపొందించేందుకు ఈ సమావేశం కీలకం కానుంది. సీఎం సూచన మేరకు మంత్రి కందుల దుర్గేష్ సినీ ప్రముఖులకు ఆహ్వానం పంపారు. సమావేశం అనంతరం ఆయన ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లతో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. ఇక ఈ సమావేశానికి హాజరయ్యే వారిలో దర్శకులు బోయపాటి శ్రీనివాస్, త్రివిక్రమ్ శ్రీనివాస్, ఎస్.ఎస్. రాజమౌళి, నాగ అశ్విన్‌లు ఉంటారని సమాచారం. అలానే నిర్మాతల్లో అశ్వినీదత్, దిల్‌రాజు, అల్లు అరవింద్, డివివి దానయ్య, కేవీ రామారావు హాజరు కానున్నారు.

# వైసీపీ ఆరోపణలు నిరూపిస్తే ఎమ్మెల్యే, మంత్రి పదవికి రాజీనామా చేస్తా

### బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ ఆరోపిస్తున్నట్లు తల్లికి వందనం నిధులు మంత్రి లోకేష్ జేబులోకి వెళ్లినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తానని మంత్రి సవిత అన్నారు. నిరూపించలేకపోతే పులివెందుల ఎమ్మెల్యే పదవికి జగన్ రాజీనామా చేయగలరా? అని సవాల్ విసిరారు. విద్య విలువ తెలిసిన నాయకుడు నారా లోకేష్ అయితే.. విద్యకు ప్రాధాన్యతనిచ్చిన ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వం అన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ఇంటిలో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి అమ్మఒడి ఇచ్చి మాట నిలబెట్టుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందంగా ఉన్నారు. 67లక్షల 27వేల 164 మందికి తల్లికి వందనం అందజేశాం. దాదావు 8,745 కోట్లు తల్లికి వందనం కింద డైరెక్టుగా తల్లుల అకౌంట్లలోకి నిధులు జమ అయ్యాయి. తల్లిదండ్రులు, పిల్లలు చాలా ఆనందంగా ఉన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు కట్టుకుంటూ తల్లికి వందనం ఇవ్వడం గొప్ప విషయం. ఇందులో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ బాబు ల కృషి ఎనలేనిది. తల్లికి వందనం పథకానికి 10వేల 091 కోట్లు వ్యయం చేయనున్నాం. పాఠశాలల అభివృద్ధి కోసం 13వేల 046 కోట్లు వెచ్చించాం. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం అందజేస్తున్నాం. ఒక్కరుంటే 13వేలు, ఇద్దరుంటే 26వేలు, ముగ్గురుంటే 36వేలు, నలుగురుంటే 52వేలు, ఐదుగురుంటే 65వేలు అందజేశాం. ఒక కుటుంబంలో ముగ్గురు ఆడబిడ్డలున్నారు, వారికి తల్లికి వందనం అందడంతో పత్రికా ముఖంగా వారు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. 5మంది కి 65వేలు తల్లికి వందనం అందడంతో వారు చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్ లకు ఫోన్లు చేసి మా బిడ్డలకు సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలువుతున్నారు. గత ప్రభుత్వం ఎన్నికల సమయంలో జగన్ నాచెల్లెమ్మలు, నా ఆడపడుచులు, వారి బిడ్డలకు నేను మేనమామఅని చెప్పుకున్నారు. అధికారంలోకి వచ్చాక కంసమామగా మారారు. ఎన్నికలకు ముందు జగన్ ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి అమ్మఒడి ఇస్తామని చెప్పి అధికారంలోకి రాగానే మోసం చేశారు. ఒకరికే ఇచ్చి పరిమితులు పెట్టారు. ఎన్డీయే ప్రభుత్వం పరిమితులు పెట్టలేదు, ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు అమ్మఒడి అందజేసింది. 2022-23లో జగన్ రూ.42లక్షల 61వేల మందికే అమ్మఒడి ఇచ్చారు. మొత్తం రూ.5వేల 500 కోట్లే ఇచ్చారు. వారు 42లక్షల 61 వేల మందికి మాత్రమే ఇచ్చారు. మేం 67లక్షల 27 వేల మందికి ఇచ్చాం. అదనంగా దాదావు 25 లక్షల మందికి అదనంగా తల్లికి వందనం అందజేశాం. సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరున విద్యార్థులకు కిట్లు కూడా అందజేశాం.ఆ కిట్లల్లో పిల్లలకు కావాల్సిన వుస్తకాలు, బ్యాగులు, టై, డిక్షనరీ అన్నీ కలిపి 2,220 రూపాయలు విలువ చేసే కిట్ అందజేశాం. విద్యార్థులు పడుతున్న కష్టాలు తెలుసుకున్న యువగళం నాయకుడు నారా లోకేష్. మధ్యాహ్న భోజనం, సంక్షేమ హాస్టల్స్ లలో మౌలిక సదుపాయాలు కల్పించాం. అన్ని సంక్షేమ హాస్టల్స్ లకు సన్నబియ్యం సరఫరా చేస్తున్నాం. 2014-2019లో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టేవారం 2019-24లో అధికారం వెలగబెట్టిన రంగుల రెడ్డి మధ్యాహ్న భోజన పథకాన్ని తీసేశారు. డొక్కా సీతమ్మ పేరున మళ్లీ మధ్యాహ్న భోనం అందజేస్తున్నాం. మెగా డీఎస్సీపై తొలి సంతకం అన్నాం చేసి చూపించాం. 16,347 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చాం. ఇది గిట్టని వైసీపీ నాయకులు 24 కేసులు పెట్టించారు. ఈ విషయంలో సుప్రీంకోర్టుకు వెళ్లగా సుప్రీం కోర్టు కూడా వైసీపీకి మొట్టికాయలు వేసింది. ఎన్నికల్లో కూటమికి ప్రజలు సంపూర్ణ మెజార్టీ ఇచ్చారు. ప్రజలు ఏ నమ్మకంతో మాకు ఓట్లేశారో ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం. రాష్ట్రంలోని అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతోంది. వైసీపీ పాలనలో అనేకమంది సలహాదారులు ఉన్నప్పటికి రాష్ట్రాభివృద్ధికి ఏమీ చేయలేదు. జగన్ శవ రాజకీయాలు చేస్తూ శవాలవద్దకూడా నవ్వే శాడిస్టు జగన్. శవ రాజకీయాలు చేయడం, మహిళలను అవమానించడం జగన్ పేటెంట్. తల్లి, చెల్లిని రోడ్డుపాలు చేశారు. జగన్ కు ప్రజలు బుద్ధి చెప్పినా ఇంకా మారలేదు. మళ్లీ బుద్ధి చెప్పడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఒక్కో విద్యార్థికి ఇచ్చే తల్లికి వందనం రూ.15 వేలల్లో పాఠశాల అభివృద్ధికి 2 వేలు, విద్యార్థుల తల్లులు ఖాతాల్లో 13 వేలు వేయడం జరిగింది. లోకేష్ జేబుల్లోకి తల్లికి వందనం డబ్బులు 2వేలు వెళ్లాయని చెబుతున్నారు. 2 వేలు లోకేష్ జేబులోకి వెళ్లినట్లు నిరూపిస్తే మంత్రి, ఎమ్మెల్యే పదవికి తాను రాజీనామా చేయడానికి సిద్ధమని సవాల్ విసురుతున్నా. నిరూపించలేకపోతే జగన్ పులివెందుల ఎమ్మెల్యే పదవికి



రాజీనామా చేయడానికి సిద్ధమా? ప్రజల్ని డైవర్ట్ చేయాలనుకుంటున్నారు. ప్రజలే మిమ్మల్ని డైవర్ట్ చేశారు. జగన్ కు ప్రతిపక్ష హోదా కూడ ఇవ్వలేదంటే ప్రజలకు జగన్ పై ఎంతటి వ్యతిరేకత ఉందో అర్థమౌతోంది. అందరికి ఇబ్బంది పెట్టారు. అనవసరం గా నిందలు వేస్తే సహించేది లేదు. ముక్కు నేలకేసి క్షమాపణ కోరాలి, డైవర్షన్ పాలిటిక్స్ మానాలి. ప్రజలు గట్టిగా గుణపాఠం చెప్పినా బుద్ధి రాలేదు. చెప్పిన విధంగా మాట నిలబెట్టుకున్నాం. కష్టకాలంలోనూ తల్లికి వందనం ఇవ్వడం గొప్ప విషయం. ప్రస్తుతం ఇస్తున్న తల్లికి వందనం భావితరాల విద్యార్థుల మంచి భవిష్యత్తుకు తోడ్పడుతుందని మంత్రి సవితమ్మ ఆశాభావం వ్యక్తం చేశారు.

## మంత్రి సీతక్కతో వాకిటి శ్రీహరి భేటీ



నూతన మంత్రిగా నియమితులైన వాకిటి శ్రీహరి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృఎద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో ప్రజాభవన్ లో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఇటీవల మంత్రిగా నియమితులైన వాకిటి శ్రీహరి కి శాలువా కప్పి మంత్రి సీతక్క శుభాకాంక్షలు తెలిపారు.

## 20, 21 తేదీల్లో జరగాల్సిన డీఎస్సీ పరీక్షల తేదీలు మార్పు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించినది. ఈ నేపథ్యంలో జూన్ 20, 21 తేదీల్లో జరగాల్సిన డీఎస్సీ పరీక్షల తేదీలను మార్పు చేస్తున్నట్లు మెగా డీఎస్సీ కన్వీనర్ ఎం.వి.కృఎష్ణా రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యోగా డే సందర్భంగా పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులను దృఎష్టిలో ఉంచుకుని వారి రాకపోకలకు అంతరాయం కలగకూడదనే ఉద్దేశంతో ఈ పరీక్షల తేదీలు మార్చినట్లు తెలిపారు. ఈ అభ్యర్థులకు జూలై 1, 2 తేదీల్లో పరీక్ష నిర్వహిస్తామని, దీనికి సంబంధించి పరీక్షా కేంద్రాలు, పరీక్ష తేదీలను మార్చిన హాల్ టిక్కెట్ లు వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి మార్చిన హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోని వాటి ప్రకారం పరీక్షలకు హాజరు కావాల ఎం.విక్రృఎష్ణారెడ్డి కోరారు.

## అంగరంగ వైభవంగా
# గద్దర్ సినీ అవార్డులు

**● సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా బన్నీ, బాలకృష్ణ ● విన్నర్‌కు సిల్వర్ మెమొంటో, రూ.5 లక్షల ప్రైజ్ మనీ**



ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సినీ సెలబ్రిటీలను ప్రోత్సహిస్తూ వారిని గౌరవిస్తూ ఏ విధమైనటువంటి అవార్డులను ప్రకటించలేదు. గతంలో నంది అవార్డులను ప్రకటించేవారు. ప్రస్తుతం నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించారు. తాజాగా ఈ అవార్డు వేడుకలో హైదరాబాద్లోనే హైటెక్ సిటీలో ఎంతో అంగరంగ వైభవంగా జరగాయి. ఈ వేడకకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజు, ఎఫ్డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజలన చేసి వేడుకను ప్రారంభించారు. ఇక ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంట్రీ ఇవ్వడంతో బాలకృఎష్ణ, అల్లు అర్జున్ ఇద్దరూ కూడా ముఖ్యమంత్రికి సాదర స్వాగతం పలికారు. అలాగే ఈ వేడుకకు సినీప్రముఖులు బాలకృఎష్ణ, సుకుమార్, డైరెక్టర్ మణిరత్నం, అల్లు అర్జున్, సుహాసిని, విజయ్ దేవరకొండ తదితరులు హాజరయ్యారు. పలువురు విజేతలకు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి అవార్డులు అందించారు. మెమొంటోతోపాటు రూ.5 లక్షలు, ప్రశంసా పత్రం అందచేశారు. తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం మాదాపూర్‌లోని హైటెక్స్‌లో ఘనంగా కొనసాగుతోంది. డిప్యూటీ సీఎం మల్లు భటివిక్రమార్క, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజుతోపాటు పలువురు జ్యోతి ప్రజ్వలన చేసిన అవార్డుల వేడుకను ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ వేడుక ఘనంగా ప్రారంభమైంది. హైదరాబాద్ హైటెక్స్ వేదికగా జరుగుతున్న ఈవెంట్‌కు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు సహా ఇతర రాజకీయ, సినీ ప్రముఖులు హాజరయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దిల్ రాజు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అవార్డు గ్రహీతలకు సిల్వర్ మెమొంటో, రూ.5 లక్షల ప్రైజ్ మనీతో పాటు ప్రశంసా పత్రం అందించారు.





**అవార్డులు అందుకుంది వీరే..**

'గామి' చిత్రానికి ఉత్తమ సినిమాటోగ్రాఫర్‌గా విశ్వనాథ్ రెడ్డి, ఉత్తమ్ ఆర్ట్ డైరెక్టర్‌గా అద్నితిన్ జిహానీ చౌదరి.. 'కల్కి 2898ఏడీ' సినిమాకు అవార్డులు అందుకున్నారు. అలాగే, ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్ నల్ల శ్రీను (రజాకార్), ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్ అర్చనా రావు అజయ్ కుమార్ (కల్కి), ఉత్తమ ఆడియోగ్రాఫర్ అరవింద్ మీనన్ (గామి), ఉత్తమ ఎడిటర్ నవీన్ నూలి (లక్కీ భాస్కర్), ఉత్తమ స్క్రీన్ ప్లే రైటర్ వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్), ఉత్తమ గేయ రచయిత చంద్రబోస్, ఉత్తమ స్టోరీ రైటర్ శివ పాలడుగు (మ్యూజిక్ షాప్ మూర్తి) అవార్డులు అందుకున్నారు. అవార్డుల కార్యక్రమంలో ఎఫ్డీసీ ఛైర్మన్ దిల్ రాజు మాట్లాడుతూ.. "ఇవాళ హైదరాబాద్ లో తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డ్స్ అంగరంగ వైభవంగా జరుపుకోడానికి కారణమైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ధన్యవాదాలు.

## నీట్ (యూజీ) ఫలితాలు విడుదల



తెలంగాణ బ్యూరోప్రతినిధిః : లక్షలాది మంది విద్యార్థులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్న నీట్ (యూజీ) ఫలితాలు వచ్చేశాయ్.. దేశవ్యాప్తంగా వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యూజీ ఫలితాలను ఎన్‌టీఏ అధికారులు శనివారం విడుదల చేశారు. మే 4న జరిగిన నీట్ (యూజీ) పరీక్ష ప్రాథమిక కీని ఇటీవల విడుదల చేసి అభ్యంతరాలు స్వీకరించిన అధికారులు.. తాజాగా ఫలితాలను ప్రకటించారు. స్కోర్ కార్డు కోసం అభ్యర్థులు తమ ఈమెయిళ్లను చెక్ చేసుకోవాలని ఎన్‌టీఏ వెల్లడించింది. లేదంటే.. అభ్యర్థులు తమ వ్యక్తిగత లాగిన్ ద్వారా అప్లికేషన్ నంబర్ ఎంటర్ చేసి ఫలితాలను తెలుసుకోవచ్చు. ఈ ఫలితాల్లో తెలుగు విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరిచారు. తెలంగాణ నుంచి 41,584 మంది, ఆంధ్రప్రదేశ్ నుంచి 36,776 మంది నీట్‌లో అర్హత సాధించారు. తెలంగాణ నుంచి కాకర్ల జీవన్ సాయికుమార్ 18వ ర్యాంక్, షణ్ముఖ నిషాంత్ 37వ ర్యాంక్, మంగరి వరుణ్ 46వ ర్యాంక్, యంద్రపాటి షణ్ముఖ్ 48వ ర్యాంక్ సాధించారు. ఏపీ నుంచి దర్బా కార్తీక్‌రామ్‌కు 19వ ర్యాంక్, కొడవటి మోహిత్ శ్రీరామ్ 56వ ర్యాంక్ దక్కించుకున్నారు. దేశంలోని వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్, బీఎస్ఎంఎస్, బీయూఎంఎస్, బీహెచ్ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 4న ఈ పరీక్ష నిర్వహించారు. దేశవ్యాప్తంగా దాదావు 22లక్షల మందికి పైగా హాజరైన విషయం తెలిసిందే.

## గద్దర్ ఫౌండేషన్‌కు రూ.3 కోట్లు




తెలంగాణ బ్యూరోప్రతినిధి: ప్రజా యుద్ధ నౌక గద్దర్ ఆలోచ్నను, ఆయ్న ఆశ్యాల్ను ముందుకు తీసుకెళ్లేందుకు గానూ గద్దర్ ఫౌండేష్న్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.3 కోట్లు మంజూరు చేసింది. ఫౌండేష్న్‌కు అవ్సైమ్న నిధులు కేటాయిస్తామ్ని గ్తంలో జ్రిగిన గద్దర్ జ్యంతి వేడుక్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ మేర్కు నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర భాషా, సాంస్కృఎతిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ఉద్యమం, సాంస్కృఎతిక రంగంపై త్నదైన ముద్ర వేసిన గద్దర్ సేవ్లకు గుర్తింపుగా ఆయ్న జ్యంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరువుతుంది. అయితే, ముందు గద్దర్ జ్యంతి వేడుక్ల కార్యక్రమాల నిర్వహణలోనూ గద్దర్ ఫౌండేష్న్‌కు భాగ్స్వామ్యం క్ల్పిస్తూ మ్రో ఉత్తర్వును కాంగ్రెస్ సర్కార్ జారీ చేసింది. అలాగూ గద్దర్ పేరుతో సినీ అవార్డులను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. శనివారం హైటెక్స్ వేదికగా జరిగే వేడుకల్లో విజేతలకు అవార్డులను అందించి సత్కరించనున్నారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ అవార్డుల ప్రదానోత్సవానికి ఘనంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. అయితే, ఈ అవార్డుల ప్రదానోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. అలాగే, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మేయర్ విజయలక్ష్మితో పాటు పలువురు పాల్గొననున్నారు

## గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రికి కేసీఆర్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రికి వెళ్లారు. గత కొంత కాలంగా జలుబుతో బాధపడుతున్నారు మాజీ సీఎం. ఈ క్రమంలో ఆరోగ్య పరీక్షల కోసం శనివారం ఉదయం ఏఐజీ ఆస్పత్రికి వెళ్లారు. ఆయన వెంట కుటుంబసభ్యులు, మాజీ మంత్రి హరీష్ రావు, తదితరులు ఉన్నారు. నిన్ననే ఆస్పత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకున్న గులాబీ బాస్ ఈరోజు మరోసారి ఆస్పత్రికి వెళ్లారు. వైద్య పరీక్షలు పూర్తి అయిన తర్వాత నందీనగర్‌లోని నివాసానికి వెళ్లనున్నారు. ఐదు రోజుల పాటు నందీనగర్ నివాసంలో కేసీఆర్ ఉండనున్నారు. ప్రతీ రెండు నెలలకు ఒకసారి కేసీఆర్ ఆస్పత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకుంటారు. గతంలో యశోదా ఆస్పత్రికి కేసీఆర్ తరచుగా వెళ్తుండేవారు. అయితే ఈసారి గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి వెళ్లారు. నిన్న సాయంత్రం ఎర్రవల్లి ఫాంహౌస్‌లోని ఆయన నివాసం నుంచి హైదరాబాద్ వచ్చిన కేసీఆర్.. ఏఐజీ ఆస్పత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించారు. మళ్లీ ఈరోజు కూడా రావాల్సిందిగా వైద్యులు సూచించారు. వైద్యుల సూచనల మేరకు నేడు ఆస్పత్రికి వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. గడిచిన ఏడాదిన్నర కాలంగా కేసీఆర్ ఎర్రవల్లి ఫాంహౌస్‌లోని ఆయన నివాసంలోనే ఉంటున్నారు. అందుబాటులో ఉండాలని వైద్యులు చెప్పిన నేపథ్యంలో బంజారాహిల్స్‌లోని నందినగర్‌లోనే ఉండనున్నారు. ఇక కాళేశ్వరం కమిషన్ విచారణకు ఈనెల 11న మాజీ సీఎం హాజరైన విషయం తెలిసిందే.

## కేటీఆర్‌పై మరో కేసు నమోదు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై సైబర్ క్రైం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలపై శనివారం కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఫిర్యాదు చేశారు. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు, అలాగే సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వీడియోలను సైబర్ క్రైమ్ పోలీసులకు అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్ల కేటీఆర్ మాట్లాడిన మాటలు అవమానకరంగా ఉన్నాయని ఫిర్యాదు చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలు సీఎం ప్రతిష్టను దెబ్బతీసే విధంగా ఉన్నాయని, సామాజిక శాంతిని భంగపరిచే విధంగా ఉన్నాయని బల్మూరి వెంకట్ ఫిర్యాదులో తెలిపారు. ఈ కేసుతో తెలంగాణ రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీశాయి. రాజకీయ కక్ష్యలో భాగంగానే తమ నేతపై కేసులు పెడుతున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపణలు చేస్తున్నారు. కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు. కాగా, కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ అధికారులు నోటీసులు అందజేశారు. సోమవారం ఉదయం 10గంటలకు విచారణకు రావాలని ఏసీబీ కోరింది. ఫార్ములా ఈ రేస్‌లో డిసెంబర్ 29, 2024న ఎఫ్ఐఆర్‌ని ఏసీబీ నమోదు చేసింది. జనవరి 6వ తేదీన తన లాయర్లతో ఏసీబీ విచారణకు కేటీఆర్ వెళ్లారు. అయితే కేటీఆర్‌ని విచారించడానికి ఏసీబీ అధికారులు అనుమతించలేదు. జనవరి 8వ తేదీన ఏసీబీ విచారణకు కేటీఆర్ హాజరయ్యారు. 7గంటల పాటు ఏసీబీ ఆయనను విచారించింది. జనవరి 9వ తేదీన మరోసారి విచారణకు ఏసీబీ పిలిచింది. విచారణకు కొంత సమయం కావాలని కేటీఆర్ కోరారు. మే 28వ తేదీన విచారణకు హాజరుకావాలని కేటీఆర్‌కి ఏసీబీ నోటీసులు ఇచ్చింది. విదేశీ పర్యటన కారణంగా పర్యటన ముగిసిన తర్వాత వస్తానని కేటీఆర్ తెలిపారు.

# బీసీలందరూ ఏకమయ్యే సమయం ఆసన్నమైంది

**● ఎమ్మెల్సీ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ● బీసీ జాతుల కోసం కలిసి పని చేద్దాం; ఎంపీ ఈటెల రాజేందర్ ● సామాజిక విప్లవంతోనే రాజ్యాధికారం సాధ్యం ● బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఛైర్మన్ టీ చిరంజీవులు ● ఓబీసీల పోరుబాట పుస్తకం : బీసీల పాశుపతాస్త్రం : వి ప్రకాష్ ● ఓబిసిల పోరుబాట విస్ఫోటనం అవుతుంది ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ● బీసీల చైతన్యం సర్వతోముఖాభివృద్ధికి నిదర్శనం ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ● బీసీలు పెరియార్‌ను ఆదర్శంగా తీసుకోవాలి : రిటైర్డ్ ఐపీఎస్ ఆఫీసర్ పూర్ణచందర్ రావు ● బీసీలందరినీ ఏకం చేసి రాజ్యాధికారం సాధిస్తాం : జాజుల శ్రీనివాస్ గౌడ్ ● ఓబీసీలకు సేవ చేయాలన్న ఉద్దేశంతోనే పుస్తకం రాశా : రచయిత మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ పరికిపండ్ల నరహరి**




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీల రాజ్యాధికారం కోసం పార్టీలకతీతంగా పోరాటం చేస్తేనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యమని ఎమ్మెల్సీ టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ కూడా అన్నారు. స్వాగత ఉపన్యాసం చేసిన జన అధికార సమితి ప్రధాన కార్యదర్శి కృఎష్ణమూర్తి మాట్లాడుతూ పరికిపండ్ల నరహరి కేవలం వుస్తక రచనే కాదు సమాజంలో నెలకొన్న అసమానతలను రూవుమాపడానికి అటుకు స్థాయిలో ఉన్న ప్రజలకు విశేష సేవలు అందిస్తున్నారనీ అన్నారు. కరోనా కష్టకాలంలో ఆకలితో అలమటిస్తున్న పేదలకు సహకారం అందించారని, కరోనా బారిన పడిన నిరుపేదలకు సేవలందించారన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు భవిష్యత్తులో జన అధికార సమితి ప్రజలను ప్రభావితం చేసే కార్యక్రమాల్లో సైతం ఉంటుందన్నారు. వుమాపడాని బీసీల పోరుబాట బీసీ ఉద్యమానికి దిక్సూచి మారుతుందన్నారు. మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ పరికిపండ్ల నరహరి రచించిన ఓబీసీల పోరుబాటవుస్తకాన్ని తెలుగు యూనివర్సిటీలో శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వక్తలు మాట్లాడుతూ పార్టీలకతీతంగా బీసీ లందరూ ఏకమయ్యే సమయం ఆసన్నమైందన్నారు. బీసీ జాతుల కోసం కలిసి పని చేద్దాం; ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ బీసీ జాతుల కోసం అందరం కలిసి పని చేద్దాం అన్నారు. సామాజిక విప్లవంతోనే రాజ్యాధికారం సాధ్యమని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఛైర్మన్ మాజీ ఐఎఎస్ అధికారి టి చిరంజీవులు అన్నారు. తెలంగాణ వాటర్ రిసోర్సెస్ మాజీ ఛైర్మన్ వి. ప్రకాష్ మాట్లాడుతూ సీనియర్ ఐఎఎస్ పరివూర్ణ నరహరి రచించిన ఓబీసీల పోరుబాట విస్ఫోటనం అవుతుందన్నారు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ బీసీల చైతన్యం సర్వతోముఖాభివృఎద్ధికి నిదర్శనం అని అన్నారు. మాజీ ఐపీఎస్ అధికారి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ బీసీలు పెరియార్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ఇరావత్ ఇరావత్ అనిల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకువచ్చి రాష్ట్రాలలో బీసీలకు తీరని అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల ప్రశ్నించే గొంతుకున ఓబీసీల పోరుబాట వుస్తకం పనిచేస్తుందన్నారు. సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీలందరినీ ఏకం చేసి రాజ్యాధికారాన్ని సాధిస్తామన్నారు బీసీల ఉద్యమానికి సీనియర్ ఐఎఎస్ అధికారి పరికిపండ్ల నరహరి రచించిన ఓబీసీల పోరుబాట దోహదపడుతుందన్నారు. తెలంగాణ ఓబీసీ ఛైర్మన్ ఒకలాభరణం కృఎష్ణమోహన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు ఏం జరిగేందుకు ఇప్పటికైనా న్యాయబద్ధమైన చర్యలు తీసుకోవాలన్నారు. సీనియర్ ఐఎఎస్ అధికారి ఓబీసీల పోరుబాట రచయిత పరికిపండ్ల నరహరి మాట్లాడుతూ సమాజానికి సేవ చేయాలన్న సదుద్దేశంతోనే తాను ఓబీసీల పోరుబాట వుస్తకాన్ని రచించానన్నారు. బీసీ కులంలో వుట్టినందుకు తన వంతు సేవ చేయడంలో భాగంగా భవిష్యత్తులో సైతం మరిన్ని వుస్తకాలు రాస్తానని సమాజానికి నిస్పర్ధంగా సేవలు అందిస్తానని ప్రకటించారు. వుస్తక రచనకు సహకారం అందించిన మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయవాది పృఎథ్వీరాజ్ సింగ్ మాట్లాడుతూ సమాజానికి సేవలందిస్తున్న సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి చేపట్టిన కలం ఉద్యమానికి తాను సహకారం అందించినందుకు గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో జన అధికార సమితి అధ్యక్షులు చేరాల నారాయణ ప్రధాన కార్యదర్శి కృఎష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శి పరికిపండ్ల సుమంత్, కోశాధికారి కీర్తి నాగార్జున, కోర్ కమిటీ సభ్యులు పి. రామ్, భవన ఋషి, సోమ్ శ్రీనివాస్, టి. రమేష్ బాబు, ఎం. రాజేందర్, మహేష్ పటేల్, జాగిరి శ్రీకాంత్, పి. వినయ్, ఎం. మహేష్, టి. శ్రీకాంత్, ఏ. కృఎష్ణమూర్తి, ఏ. నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

### బీసీలను జాగృతం చేసేందుకే 'ఓబిసిల పోరుబాట'




బీసీలను జాగృఎతం చేసేందుకే ఓబిసి పోరుబాట వుస్తకం రాయడం జరిగిందని సీనియర్ ఐఎఎస్ అధికారి పరికిపండ్ల నరహరి స్పష్టం చేశారు. వుస్తకావిష్కరణ సందర్భంగా సీనియర్ వ్యాఖ్యాత రావుల హరిత అడిగిన ప్రశ్నలకు కూలంకుషంగా పరికిపండ్ల నరహరి సమాధానాలు ఇచ్చారు. ఇలాంటి వుస్తకాలు రాయడం ముఖ్యంగా సర్వీస్ లో ఉండి రాయడం అనేది కొంచెం అరుదు కానీ రాయాలి, ఎందుకు రాయాలి అంటే మనం సమాజాన్ని నేను కూడా సమాజంలో భాగము అనుకున్నప్పుడు మరి మాకు కూడా కొంత ఆలోచనతో చర్చించినప్పుడు సమాజాన్ని సరైన దిశలో తీసుకున్నప్పుడు ఇలాంటి రచనల ద్వారా మనం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలిసేందుకు రాయడం జరిగింది. బీసీ సమస్యలపై సీఎం సమక్షంలోనే వారి దృఎష్టికి తీసుకెళ్లడం జరిగింది. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న గొప్ప నిర్ణయం జనగణలో కుల గణన అనేది బీసీల మెదడులో మరి మనుషుల్లో మేము ఆర్థికంగా సామాజికంగా ముఖ్యంగా రాజకీయంగా వెనకబడి ఉన్నటువంటి తరుణంలో ఎస్సీ సబ్ ప్లాన్ ఉన్నప్పుడు బీసీ సబ్ ప్లాన్ ఎందుకు ఉండదు. తెలంగాణ ఎమోషనల్ సమాజం ప్రభుత్వాలు పోతూ మంత్రంగా బడ్జెట్ కేటాయించడం తప్పితే వారికి ఉపయోగమే జరగదు. సమాజంలో బీసీలు ఓబీసీలు లోలోపల రగిలిపోతుందా ఆ బాధను ఎక్కడో దగ్గర వ్యక్తపరచాల్సిన అవసరం అందరికీ ఉంది. అందుకే అన్ని రాజకీయ పార్టీలను ఆలోచనపరులను ఈ సమావేశానికి ఆహ్వానించాం. చర్చించాల్సిన అవసరం ఉంది బీసీలలో బీసీలలో ఓ బీసీలలో బీసీ యువతులు ముఖ్యంగా ఆత్మ నిణ్యత భాగం అత్యధికంగా పెరుగుతుంది. కులవృఎత్తులు, చేతివృఎత్తుల పని చేసుకుని ఉంటారు. ఆవేదన పెరిగి పెరిగి ఆత్మహత్యకు దారితీస్తుంది. కుల గణన జరుగుతుంటే స్వాగతించాలి. చర్చలు జరగాల్సిన అవసరం ఉంది ఆ దిశలో ఈ వుస్తకాలు రావడం జరిగింది. ప్రభుత్వంలో ఉన్న నాయకులు అందరిని అధికారపక్షం దృఎష్టికి తీసుకెళ్తారని పిలవడం జరిగింది. ఇది అన్ని రాజకీయ పార్టీల నాయకులు పిలిచాం అని స్పష్టం చేశారు.

# ఏ విద్యార్థికి ఇబ్బంది వచ్చినా నేనున్నా

**● సమాజంలో గొప్ప స్థాయిలో నిలబెట్టేది చదువే ● చదువు లేకపోతే మనిషి ఏమీ సాధించలేడు ● ఏదైనా సాధించాలంటే కష్టపడి చదవాలి ● పేదరికం చదువుకి అడ్డంకి కారాదు ● బిసిటిఏ ఆధ్వర్యంలో పూలే ప్రతిభా పురస్కారాల సందర్భంగా బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః సమాజంలో గొప్ప స్థాయిలో నిలబెట్టేది చదువేనని, ఏదైనా సాధించాలంటే కష్టపడి చదువుకోవాలని, ఏ విద్యార్థికి కష్టం వచ్చినా నేను ఉన్నానని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృఎష్ణయ్య విద్యార్థులకు భరోసా ఇచ్చారు. బి సి టి ఏ ఆధ్వర్యంలో శుక్రవారం స్టాన్లీ ఆడిటోరియం నందు మహాత్మ జ్యోతిరావు పూలే ప్రతిభా వురస్కారాలు హైదరాబాదు జిల్లా అన్ని ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన 180 మంది విద్యార్థులకు ప్రతిభా వురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృఎష్ణయ్య, ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య విద్యార్థులకు మెడల్స్ ప్రశంసా పత్రాలు అందించారు. అలాగే ప్రధానోపాధ్యాయులకు లేదా సీనియర్ ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ కృఎష్ణయ్య మాట్లాడుతూ పేద పిల్లలకు సన్మానం చేయడం బి సి టి ఏ సంఘాన్ని ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కష్టపడి చదివి సమాజంలో ఒక గొప్ప స్థాయిలో ఉండాలన్నారు. మీకు చదువు మాత్రమే అన్ని ఇస్తుంది చదువు లేకపోతే మనిషి ఏమి సాధించలేడు ఏదైనా సాధించాలంటే కష్టపడి చదవాలన్నారు. పేదరికం చదువుకి అడ్డంకి కాదని ఏ విద్యార్థి అయినా ఏ ఇబ్బంది వచ్చినా నేనున్నానని విద్యార్థుల్లోకానికి భరోసా ఇచ్చాడు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చాలా ధైర్యవంతులు ఏ సమస్య వచ్చినా ఎదుర్కొనే సత్తా ఈ విద్యార్థులకు కలదని ఇక్కడ వేదిక మీద ఉన్న అందరు కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని పైకి వచ్చినవారే కాబట్టి మీరు ఏది కావాలనుకున్న చదువు ద్వారా మాత్రమే నెరవేర్చుకోగలుగుతారు అని చెప్పారు. ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల, విద్యార్థుల సంక్షేమం కోసం పాటుపడతానని ఉపాధ్యాయులందరూ కూడా విద్యార్థులని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయ లోకాన్ని కోరారు. సమస్యల మీద నిరంతరం ప్రభుత్వంతో చర్చించి పరిష్కార మార్గాలు చూపిస్తానని, ఈ కార్యక్రమం నిర్వహించడం నిజంగా అభినందనీయం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సన్మానం చేయడం అభినందనీయమని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న బి సి టి ఏ అభినందిస్తున్నాను అని తెలిపారు. బి సి డి ఏ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ 33 జిల్లాలో మహాత్మ జ్యోతిరావు పూలే అవార్డ్ లని అన్ని జిల్లాల్లో నిర్వహించాలని అనుకున్నాము ఇప్పటికే చాలా జిల్లాలో నిర్వహించడం జరిగింది భవిష్యత్తులో అన్ని జిల్లాలో నిర్వహిస్తామని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అందరు కూడా పేద విద్యార్థులు వీరిని ఎంకరేజ్ చేయడం వల్ల రాబోయే రోజుల్లో మళ్లీ మేమే మొదట రావాలని ఆలోచన అన్నారు. ఎస్ఎస్సి పరీక్షల డైరెక్టర్ జనరల్ కృఎష్ణారావు మాట్లాడుతూ ఈ సంవత్సరం పకడ్బందీగా పరీక్షలు నిర్వహించి ఫలితాలు ప్రకటించడం జరిగింది అన్నారు. బిసిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ గౌడ్, ఎస్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాక్టో ఛైర్మన్ సదానందంగౌడ్ ,హెడ్మాస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జాక్టో ట్రెజర్ హేమచంద్రుడు, బి సి టి ఏ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు బి.సంతోష్ కుమార్ ఆర్. లక్ష్మి కాంతారావు, రాఘవేందర్ ఇఫ్తాకర్, రామ సుబ్బారావు, సుభాష్, యాదగిరి, బడే షాప్, జిల్లా రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## సీఎంపై కేసు పెట్టకూడదని
## చట్టంలో ఎక్కడైనా ఉందా..?



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వంతో పాటు రాష్ట్ర పోలీసుల తీరుపై బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 2025 జనవరి 28న ఫార్ములా ఈ కేసులో సీఎం రేవంత్ రెడ్డి వల్ల రాష్ట్రానికి రావాల్సిన వేలాది కోట్ల రూపాయాల ఆదాయానికి గండి పడిందని నార్సింగి పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశాను. కానీ ఇంత వరకు సీఎంపై ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు. కనీసం పోలీసులు ఫిర్యాదుదారునైన తనను విచారించకుండానే కేసు క్లోజ్ చేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు. సీఎం లేదా హోంమంత్రి మీద కేసు పెట్టకూడదని బీఎన్ఎస్ఎస్ చట్టంలో ఎక్కడైనా ఉందా? అని ఆర్ఎస్పీ ప్రశ్నించారు. ఉల్టా.. చేయని నేరానికి, ఫార్ములా వ్యవహారంలో ఒక తుఫైల్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేటీఆర్కు నోటీసుల మీద నోటీసులు పంవుతున్నారు. ఎక్కడ పడితే అక్కడ ఎఫ్ఐఆర్లు నమోదు చేస్తున్నారు. ఇదెక్కడి న్యాయం? సీఎంకు ఒక రూల్.. సామాన్యులకు మరో రూలా..? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిలదీశారు.




## ఎమర్జెన్సీ@ 50 సంవత్సరాలు

భారత ప్రజాస్వామ్య చరిత్రలో 1975 జూన్ 25 ఒక మైలురాయి. అదే రోజు దేశ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ, భారత రాజ్యాంగంలోని 352వ అధికరణం ప్రకారం దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితిని అంటే ఎమర్జెన్సీని ప్రకటించారు. ఇది 21 నెలలు కొనసాగింది అంటే 1977 మార్చి వరకు. ప్రజాస్వామ్య వ్యవస్థపై ఇది ఒక పెద్ద పాతకం, బలవంతపు నియంత్రణల కాలం, వ్యక్తిగత హక్కులపై దాడి, విలువలపై అవమానమయ్యే యుగంగా చరిత్రలో నిలిచిపోయింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని 50 సంవత్సరాల అనంతరం, దేశం ఆ అనుభవాన్ని తిరిగి విశ్లేషించుకోవాల్సిన సమయం వచ్చింది.

అత్యవసర పరిస్థితికి దారితీసిన కారణాలు అనేకమున్నా, ఆ కాలంలో ఆర్థిక సమస్యలు, రాజకీయ అస్థిరత, ప్రజల అసంతృప్తి, మరియు న్యాయ వ్యవస్థలో ఉత్పన్నమైన పరిణామాలు ముఖ్యంగా నిలిచాయి. ముఖ్యంగా 1971లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఇందిరాగాంధీ ఘనవిజయం సాధించిన తరువాత, ఆమెకు ప్రతిపక్షాలు తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నాయి. అప్పటికి అలహాబాద్ హైకోర్టు 1975 జూన్ 12న ఆమెను ఎన్నికల్లో అవినీతిని ఉపయోగించిందని నిర్ధారించి, ఆమె ఎంపీగా అనర్హురాలని తీర్పు చెప్పింది. ఇదే ఆమెను అత్యవసర పరిస్థితి ప్రకటించేందుకు ప్రేరేపించిన కీలక ఘటనలలో ఒకటి.

దీని వల్ల ప్రెస్, మీడియా, టెలిఫోన్, పోస్ట్ వంటి సమాచార వ్యవస్థలపై నియంత్రణలు విధించబడ్డాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు ప్రచురించిన వార్తాపత్రికలు నిషేధించబడ్డాయి. అత్యవసర పరిస్థితి పేరు మీద అరెస్టులు, నిర్బంధాలు పెరిగాయి. 1 లక్ష 40 వేల మందికిపైగా నిర్బంధించబడ్డారు. ప్రముఖ నాయకులు అటల్ బిహారీ వాజ్‌పేయి, లాల్‌కృష్ణ అద్వానీ, జార్జ్ ఫెర్నాండిస్ తదితరులు జైలుకు పంపబడ్డారు. ఈ సమయంలో ప్రజల ప్రాథమిక హక్కులు స్తంభించిపోయాయి. వ్యక్తిగత స్వేచ్ఛ, ప్రకటన స్వేచ్ఛ, సమావేశ స్వేచ్ఛ వంటి హక్కులు పూర్తిగా సస్పెండ్ అయ్యాయి. న్యాయవ్యవస్థ కూడా ప్రభుత్వం ప్రభావానికి లోనయ్యింది. అనేక మంది న్యాయమూర్తులు రాజీనామా చేయాల్సి వచ్చింది. ప్రెస్ మీదనూ, బుద్ధిజీవుల మీదనూ భయపెట్టి మౌనం కలిగించారు. ప్రజాస్వామ్యాన్ని హింసాత్మకంగా అణచివేసిన ఈ కాలం భారత చరిత్రలో నలుపు పుటగా నిలిచిపోయింది. ఇందిరాగాంధీ ఆమె కుమారుడు సంజయ్ గాంధీ నేతృత్వంలో కొన్ని తాత్కాలిక అభివృద్ధి చర్యలు ప్రారంభించారు. వృర్థ నివాసాల తొలగింపు, కుటుంబ నియంత్రణ ప్రచారాలు మొదలవాయి. అయితే, వీటన్నింటిని బలవంతంగా, అనేక చోట్ల మానవ హక్కులను తుంగలో తొక్కుతూ అమలు చేయడం తీవ్ర విమర్శలకు గురయ్యాయి. ప్రజల దృష్టిలో ప్రభుత్వం దుర్వినియోగంగా మారింది. ఈ కాలం ప్రభావం భారత రాజకీయాలపై, ప్రజాస్వామ్య వ్యవస్థపై దీర్ఘకాలికంగా కనిపించింది. అత్యవసర పరిస్థితి ముగిసిన వెంటనే 1977లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమిపాలై, జనతా పార్టీ అధికారంలోకి వచ్చింది. ఇది ప్రజల నిరసనకు, ప్రజాస్వామ్య విలువలకు గెలుపు సంకేతంగా నిలిచింది. ఈ అత్యవసర పరిస్థితి కాలంలో మీడియా అణచివేత అతి తీవ్రంగా జరిగిన అంశం. దేశంలోని ప్రధాన పత్రికలు నిఘా కింద నడిపించబడ్డాయి. ఎడిటర్‌లు ప్రభుత్వ ఆదేశాల మేరకు వార్తల్ని ప్రచురించాల్సి వచ్చింది. కొన్ని సందర్భాల్లో అక్షరాలా ఖాళీ పేజీలను ప్రచురించడం ద్వారా తమ నిరసనను చూపించారు. ముఖ్యంగా 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' వంటి పత్రికలు ప్రభుత్వ ఒత్తిడికి లోనవుతూ కూడా తమ స్వేచ్ఛను నిరూపించేందుకు ప్రయత్నించాయి. జర్నలిస్టులు అరెస్టు చేయబడ్డారు, వాటి ఆధారంగా ప్రజల ఆత్మవిశ్వాసం దెబ్బతింది. పత్రికల కార్యాలయాలపై దాడులు, సెన్సార్ అధికారుల నియామకం జరగడం ప్రెస్ స్వాతంత్ర్యాన్ని పూర్తిగా నాశనం చేసింది. ప్రజలు తమ మాట చెప్పే అవకాశం లేకుండా పోయింది. నిరసనలకు అనుమతి ఇవ్వలేదు. సంఘాలు, సంఘటనలు, సమావేశాలు అన్నింటిపై నిషేధం విధించబడింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం వినిపించిన వారు అకారణంగా అరెస్టు అయ్యారు. అరెస్ట్ చేసిన వారిని న్యాయసేవలు లేకుండా సంవత్సరాల తరబడి నిర్బంధించారు. ఇది వ్యక్తిగత స్వేచ్ఛకు నేరుగా సవాల్ గా నిలిచింది. రాజ్యాంగబద్ధ హక్కులు లేకుండా ప్రజలు జీవించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది ప్రజాస్వామ్య ప్రాతిపదికలను తీవ్రంగా దెబ్బతీసింది. ఇలా పత్రికలపై నియంత్రణ, వ్యక్తిగత హక్కుల మీద నిర్బంధం, న్యాయవ్యవస్థపై ఒత్తిడి వంటి చర్యలతో భారత దేశ ప్రజాస్వామ్య మాతృక ఏకంగా నిర్వీర్యమైపోయింది. దీనివల్ల ప్రజల్లో భయభ్రాంతులు నెలకొన్నాయి. ఎంతోమంది స్వేచ్ఛా పోరాట యోధులు అప్పటి అరాచకాన్ని ఎదిరించారు. వారి ధైర్యమే తరువాతి ప్రజాస్వామ్య పునరుద్ధరణకు బీజం వేసింది. భారతదేశంలో అత్యవసర పరిస్థితి కాలంలో సంజయ్ గాంధీ నేతృత్వంలో ముఖ్యంగా కుటుంబ నియంత్రణ పథకాలు బలవంతంగా అమలు చేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో అనేక స్థానాల్లో ప్రజల వ్యక్తిగత హక్కులను ఉల్లంఘిస్తూ వ్యతిరేకత కలిగించిన చర్యలు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా నిర్లక్ష్యంగా, అనేక కుటుంబాలలో తల్లితండ్రులు తమకు కంటే ఎక్కువ పిల్లలు ఉత్పత్తి చేస్తుంటే, ఆ కుటుంబాలపై దాడులు, జోక్యాలు, దౌర్జన్యాలు జరిగాయి. ఈ నియంత్రణ పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వం తీవ్రంగా ఒత్తిడి పెట్టింది. కొన్ని ప్రాంతాల్లో గృహాలపై దాడులు జరిగాయి, పిల్లల వయస్సు, సంఖ్యకు సంబంధించి రికార్డులు సేకరించబడ్డాయి. ఈ చర్యలు ప్రజల మన్ననకు దూరంగా, అధికార దుర్వినియోగంగా మారాయి. ప్రజలు తమ స్వేచ్ఛలపై భయం, అసమ్మతి వ్యక్తం చేశారు. పోలీసులు, అధికారులు అనవసరంగా వ్యక్తులపై దాడులు చేయడం, నిర్బంధాలు విధించడం, ప్రజల జీవితాల్లో భారీ అవరోధాలు సృష్టించడం గమనించబడింది. సమాజంలోని పేదవారు, వర్గాలు ఇబ్బందులు మరింత పెరిగాయి. న్యాయసేవలకు, హక్కుల పరిరక్షణకు అవకాశాలు చాలా సరిగా ఉండలేదు. బలవంతపు చర్యల కారణంగా, ప్రభుత్వంపై ప్రజల నిరసనలు, అసంతృప్తి తీవ్రంగా పెరిగాయి. అనేక మంది సామాజిక కార్యకర్తలు, బుద్ధిజీవులు ఈ చర్యలను తీవ్రంగా విమర్శించారు. ఈ చర్యలు భారత రాజ్యాంగ సూత్రాలకు, మానవ హక్కులకు వ్యతిరేకంగా వన్నీ అన్నట్లు భావించబడ్డాయి. ప్రజాస్వామ్య విలువలు, స్వేచ్ఛల పరిరక్షణకు తగిన స్థాయిలో గౌరవం ఇవ్వబడలేదు. ఇది భారతదేశంలో ప్రజల విశ్వాసం కోల్పోవడానికి, ప్రభుత్వంపై తీవ్ర సందేహాలు కలగడానికి కారణమైంది. అత్యవసర పరిస్థితి కాలం చివర్లో, 1977లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు తమ ఆగ్రహాన్ని ఓటు రూపంలో వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలహీనపడి, జనతా పార్టీ ప్రభుత్వంలోకి వచ్చింది. ఈ ఎన్నికలు భారత ప్రజాస్వామ్యంలో ఒక గొప్ప విజయం, ప్రజల హక్కుల పునరుద్ధరణ సూచికగా నిలిచాయి. ఈ అత్యవసర పరిస్థితి అనుభవం మనకు మునుపటి రోజుల్లో మన ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్న బలహీనతలను గుర్తించి, వాటిని అధిగమించడానికి మార్గదర్శకంగా నిలిచింది. మనం ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసుకోవాలి, వ్యక్తిగత స్వేచ్ఛలను, మీడియా స్వేచ్ఛలను పరిరక్షించుకోవాలి. న్యాయవ్యవస్థకు పూర్తిస్థాయిలో స్వతంత్రత్వం ఇవ్వాలి. భారత ప్రజల శక్తి, వివేకం, పోరాట ధైర్యం వల్లనే మన దేశం ఈ కష్టకాలాన్ని అధిగమించి మరింత బలంగా నిలబడింది. ఇది భారతదేశ ప్రజాస్వామ్యం సుస్థిరతకు చక్కటి గాథ. ఈ 50 ఏళ్ల గడిచిన తర్వాత కూడా మనం ఈ చరిత్రను గుర్తు చేసుకుని, ప్రజాస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలి. వ్యక్తిగత స్వేచ్ఛలు, హక్కులు ప్రతి ఒక్కరికి తగిన గౌరవంతో అందించాలి. మీడియా స్వేచ్ఛకు అంతరాయం కలగకుండా జాగ్రత్తపడాలి. అటువంటి కాలాలు మరల జరగకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవటం మనందరికి ప్రధాన బాధ్యత. ఈ ఎమర్జెన్సీ సందర్భం మనందరికి ఒక విద్య, ఒక హెచ్చరికగా నిలవాలి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడం మన సమాజ అభివృద్ధికి మూలస్తంభమని గుర్తు చేసుకోవాలి. భారతదేశం స్వతంత్ర దేశంగా మెరుగైన భవిష్యత్తును నిర్మించాలంటే ప్రజల హక్కులను గౌరవించడమే మొదటి ప్రాధాన్యత. 1975–77 అత్యవసర పరిస్థితి సమాజంలోని వివిధ వర్గాల మధ్య విభేదాలను పెంచింది. ముఖ్యంగా ప్రభుత్వంపై ప్రజల అవిశ్వాసం నెలకొంది. ఇది రాజకీయ పార్టీల భవిష్యత్ వ్యూహాలను మార్చుడానికి దారితీసింది. ప్రజాస్వామ్య విలువలకు ఇబ్బందులు వచ్చినప్పటికీ, దీని ఫలితంగా ప్రజలు తమ హక్కులపై మరింత అవగాహన పొందారు. ప్రెస్ స్వేచ్ఛ, న్యాయ స్వాతంత్ర్యం, వ్యక్తిగత హక్కుల పరిరక్షణకు సంబంధించిన చట్టాలు మరింత కఠినతరం చేయబడ్డాయి. అత్యవసర పరిస్థితి కాలంలో ప్రభుత్వ నిర్బంధాలు, రాజకీయ శిక్షణలు, మీడియా అణచివేత వలన ప్రజల ఆత్మవిశ్వాసం కొద్దిగా కోల్పోయింది. అయితే, దీనివల్ల విభిన్న సామాజిక ఉద్యమాలు, హక్కుల కోసం పోరాటాలు మరింత బలపడ్డాయి. విద్యార్థులు, కార్మికులు, మహిళలు, వివిధ వర్గాల ప్రజలు తమ హక్కుల కోసం గట్టిగానే ఉద్యమాలు చేపట్టారు. ఇది భారత ప్రజాస్వామ్యానికి ఓ సరికొత్త శక్తిని అందించింది. భారతదేశంలో 1975–77 మధ్య జారీ చేసిన అత్యవసర పరిస్థితి ప్రజాస్వామ్యానికి ఒక తీవ్ర పరీక్షగా నిలిచింది. ఈ కాలం ద్వారా మనం వ్యక్తిగత హక్కులు, స్వేచ్ఛలు ఎన్ని ముఖ్యమో, అవి కఠిన పరిస్థితులలో కూడా తప్పకుండా రక్షించుకోవాల్సినవో బాగా గ్రహించుకున్నాం. మీడియా స్వేచ్ఛ, న్యాయ స్వాతంత్ర్యం వంటి ప్రజాస్వామ్య మూలస్తంభాలు బలంగా ఉండకపోతే, ప్రజల హక్కులు దెబ్బతినే ప్రమాదం ఎప్పుడైనా ఉంటుంది. 50 ఏళ్ల క్రితం జరిగిన ఈ చరిత్ర గతాన్ని మర్చిపోవకుండా, భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు మళ్లీ జరగకుండా జాగ్రత్త పడాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తుంది. మన దేశ ప్రజలు, నాయకులు, మరియు అన్ని వర్గాల ప్రజాస్వామ్యాన్ని, స్వేచ్ఛలను కాపాడేందుకు కలసి పని చేయాలి. ఈ పాఠం మన దేశ ప్రజాస్వామ్యాన్ని మరింత బలపరిచేందుకు, సరికొత్త ఆశయాలతో ముందుకు సాగేందుకు ఒక దిక్సూచి అవుతుంది. ప్రజల స్వేచ్ఛ, హక్కులు సురక్షితం కాబోతేనే భారతదేశం నిజంగా ఒక సుస్థిర, శక్తివంతమైన ప్రజాస్వామ్య దేశంగా నిలుస్తుంది.

# భారతదేశం లో పేదరికానికి స్వస్తి


తేజస్వి
హైదరాబాద్


- తాజా నివేదిక లో గణనీయంగా తగ్గిన పేదరికం
- ఇదే అంశం ధృవీకరించిన అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ
- పేదరికాన్ని నిర్మూలించేందుకు సహకరిస్తున్న మోదీ ప్రభుత్వ పథకాలు
- పేదలను ఆర్థికంగా, సామాజికంగా స్థిరంగా నిలబెట్టడానికి కృషి
- ప్రజా అవసరాలనూ, లోపాలనూ గుర్తించి పథకాఈలలో ఎప్పటికప్పుడు మార్పులు చేర్పులు

అంతర్జాతీయ ఆర్థిక సంస్థ ప్రపంచ బ్యాంక్ ప్రపంచవ్యాప్తంగా దేశాల ఆర్థిక స్థితిగతులపై అధ్యయనం చేస్తూ, వాటి అభివృద్ధి సూచికలను వెలికితీస్తూ పలు నివేదికలను విడుదల చేస్తూ ఉంటుంది. 2025లో విడుదలైన తాజా నివేదిక ప్రకారం భారతదేశంలో పేదరికం గణనీయంగా తగ్గినట్టు స్పష్టం అయింది. ఈ నివేదిక ప్రపంచవ్యాప్తంగా ఉన్న పేదరిక గణాంకాలను విశ్లేషించడంతో పాటు, పేదరిక తగ్గుదలపై ప్రభుత్వాల చర్యలను కూడా ప్రస్తావించింది.

భారత్ లో పేదరికం చెప్పుకోదగ్గ స్థాయిలో తగ్గిందని ప్రపంచ బ్యాంకు పాలసీ రీసెర్చ్ వర్కింగ్ పేపర్ తెలిపింది. దేశంలో అత్యంత పేదరికం 2011 కంటే 2019లో 12.3 శాతం తగ్గింది. 2011లో 22.5 శాతం మంది పేదరికంలో ఉండేవారని, ఆ సంఖ్య 2019 నాటికి 10.2 శాతానికి తగ్గిందని వెల్లడించింది. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం బాగా తగ్గినట్లు పేర్కొంది. ఇటీవల అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ కూడా ఇదే విషయాన్ని ధృవీకరించింది. భారత్ తీవ్రమైన పేదరికాన్ని నిర్మూలించిందని ఐ ఎం ఎఫ్ వర్కింగ్ పేపర్ వెల్లడించింది. ప్రభుత్వం ఉచితంగా నిత్యావసరాలను అందజేస్తుండటంతో వినియోగంలో అసమానతలు 40 ఏళ్ల కాలంలో కనిష్ఠ స్థాయికి తగ్గినట్లు వివరించింది.

భారతదేశంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు మోదీ ప్రభుత్వం చేపట్టిన పథకాలు ఒక్కొక్కటిగా సమాజంలోని అవసరాలనూ, లోపాలనూ గుర్తించి రూపొందించబడ్డవి. ప్రభుత్వ ప్రధాన లక్ష్యం పేదలకు ప్రాథమిక అవసరాలను అందించడమే కాకుండా, వారిని ఆర్థికంగా, సామాజికంగా స్థిరంగా నిలబెట్టడం. పేద మహిళలు, చిన్నవ్యాపారులు, రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువత వంటి విభిన్న వర్గాలకు ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించబడ్డాయి. ఈ పథకాల అమలు సమయంలో పాలనలో పారదర్శకత, లబ్ధిదారుల స్పష్టమైన గుర్తింపు, నేరుగా లబ్ధిని వారి ఖాతాల్లో జమ చేయడం వంటి అంశాలు కీలకంగా నిలిచాయి.

ప్రభుత్వం మొదటగా పట్టించిన విషయం గ్రామీణ కుటుంబాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం. వంటకు అవసరమైన ఎల్పీజీ కనెక్షన్లు ఉచితంగా అందించడం ద్వారా స్మోగ్ కారణంగా జరిగే ఆరోగ్య సమస్యలను తగ్గించేందుకు ఉజ్వలా పథకం ప్రారంభించబడింది. ఇది కుటుంబ ఆరోగ్యాన్ని గణనీయంగా మెరుగుపరిచింది. అలాగే పేదలకు నిరంతర విద్యుత్ సరఫరా, స్వచ్ఛమైన తాగునీరు అందించడానికి జల జీవన్ మిషన్ వంటి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ పథకాలు పల్లెల అభివృద్ధికి ముఖ్యంగా దోహదపడ్డాయి.

నివాస వసతుల విషయంలో మోదీ ప్రభుత్వం ప్రజలకు స్వంత ఇంటి కలను నిజం చేసే దిశగా ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన ద్వారా లక్షలాది ఇండ్ల నిర్మాణానికి నిధులను కేటాయించింది. ఈ పథకం పేదలకు గౌరవప్రదమైన జీవితం అందించడంలో సహాయపడింది. ఇక ఉపాధి కల్పనలోకి వస్తే, ముద్రా యోజన ద్వారా స్వయం ఉపాధికి అవసరమైన రుణాలు ఇచ్చి, చిన్న, మధ్య తరహా వ్యాపారాల ప్రారంభానికి ప్రోత్సహించింది. ఫలితంగా లక్షలాది యువత ఉద్యోగాల కోసం నిరీక్షించకుండా తమ వ్యాపారాలు ప్రారంభించి ఇతరులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు.

పేద కుటుంబాల ఆరోగ్య భద్రత కోసం ఆయుష్మాన్ భారత్ పథకం ప్రవేశపెట్టబడింది. ఇది పేదలకు అత్యంత ఖరీదైన వైద్యం కూడా ఉచితంగా పొందే అవకాశం కల్పించింది. ప్రభుత్వ ఆసుపత్రులన్నింటిలో



ఈ పథకం అమలు కావడం ద్వారా పేదలు తమ ఆరోగ్యంపై ఖర్చు చేసే భారం నుంచి విముక్తి పొందారు. ఆరోగ్య వ్యయాల వల్ల మళ్లీ పేదరికంలోకి జారిపోకుండా సంరక్షణ కలిగించబడింది. అలాగే రైతుల ఆర్థిక స్థితి మెరుగుపరచాలనే ఉద్దేశంతో ప్రారంభించిన పీఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి ఏడాది రూ.6,000 నేరుగా వారి ఖాతాల్లో జమ చేయడం రైతుల భరోసా స్థాయిని పెంచింది.

కరోనా మహమ్మారి సమయంలో పేదలకు నిత్యావసరాలను అందించేందుకు ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా ఉచిత ధాన్యం, నిత్యావసర సరుకులు అందించబడ్డాయి. దీని వల్ల లక్షలాది కుటుంబాలు ఆకలికీ దూరంగా ఉండగలిగాయి. అదే సమయంలో నగదు బదిలీ పథకాలు మునుపెన్నడూ లేనంత వేగంగా మరియు సమర్థంగా అమలు చేయబడ్డాయి. వీటన్నింటికి ఆధార్ ఆధారిత గుర్తింపు, జన ధన్ ఖాతాలు, మొబైల్ నెట్‌వర్క్ ఉపయోగం వంటి డిజిటల్ టెక్నాలజీ మద్దతుగా నిలిచింది.

ఈ పథకాల వల్ల వచ్చిన వాస్తవ మార్పులు అనేక పరిశోధనల్లో స్పష్టంగా వెల్లడయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లో జీవన ప్రమాణాలు మెరుగయ్యాయి. విద్యకు హాజరయ్యే బాలబాలికల సంఖ్య పెరిగింది. మహిళలు ఆరోగ్యంగా ఉండటంతో కుటుంబ ఆరోగ్యం మెరుగైంది. స్వయం ఉపాధి పెరగడం వల్ల గ్రామీణ ప్రజలకు నగరాలకు వలస పోవాల్సిన అవసరం తగ్గింది. పథకాల సక్రమ అమలుతో పాటు అవినీతికి తావు లేకుండా చేయడం ద్వారా ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచగలిగారు. ఈ విధంగా మోదీ ప్రభుత్వం ప్రారంభించిన ప్రతి పథకం పేదల జీవన ప్రమాణాల్లో గణనీయమైన మార్పును తీసుకురావడమే కాకుండా, భారతదేశంలోని పేదరికాన్ని క్రమంగా తగ్గించే దిశగా స్పష్టమైన ప్రగతిని నమోదు చేసింది. ఇది కేవలం సంక్షేమ పథకాల పరిమితిలో కాదుబీ సమాజ నిర్మాణం, ఆర్థిక స్వావలంబన, మరియు వ్యవస్థల పరిపక్వత దిశగా కూడ కీలక అడుగులు వేయడమవుతుంది.

భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాలు దేశ జనాభాలో అత్యధిక భాగాన్ని కలిగి ఉండటమే కాకుండా, పేదరికం తీవ్రంగా కనిపించే ప్రాంతాలు కూడా కావడం ప్రత్యేకంగా గుర్తించాల్సిన విషయం. మోదీ ప్రభుత్వ పాలనలో గ్రామీణ పేదరికం తగ్గించడంపై అధిక శ్రద్ధ పెట్టబడింది. ఈ దిశగా అమలైన పథకాల లక్ష్యం పల్లె ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే. పల్లెలో నివసించే ప్రజలకు మంచి ఆరోగ్యం, ఆహారం, విద్య, ఉపాధి, నీటి వనరులు, గృహవసతి వంటి అవసరాల పట్ల ప్రాధాన్యత చూపడం ద్వారా గ్రామీణ పేదరికాన్ని నెమ్మదిగా తగ్గించగలిగారు.

పల్లె ప్రాంతాల్లో పేదరికం ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడే జీవన విధానాల కారణంగా ఏర్పడుతుంది. మౌలిక వసతుల కొరత, ఉపాధి అవకాశాల లేమి, తక్కువ ఆదాయం, అవినీతి వంటి అంశాలు గ్రామీణ పేదరికానికి ప్రధాన కారణాలు. ఈ సమస్యలపై దృష్టి సారిస్తూ ప్రభుత్వం పలు పథకాలను రూపొందించి అమలు చేసింది. వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతులకు నేరుగా ఆర్థిక సాయం అందించే పీఎం కిసాన్, పంటలపై బీమా పథకాలు, ఎంఎస్పీ విధానం వంటి చర్యలు రైతు ఆదాయాన్ని మెరుగుపరిచాయి.

మరోవైపు ఉపాధి కల్పన విషయంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా లక్షల మందికి పనికి పనిగా నిధులు అందించి వారి ఆదాయాన్ని పెంచారు. పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకు ఈ పథకం ఉపయోగపడడమే కాకుండా, ప్రజలకు ఆర్థిక స్థిరత్వాన్ని ఇచ్చింది. అలాగే గ్రామీణ యువతకు స్వయం ఉపాధిని అందించేందుకు ముద్రా రుణాలు ముఖ్య పాత్ర పోషించాయి. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో చిన్న స్థాయి వ్యాపారాలు, శ్రామిక పరిశ్రమలు ప్రారంభమయ్యాయి.

గ్రామీణ ఆరోగ్య సంరక్షణలో ఆయుష్మాన్ భారత్ ద్వారా పేద కుటుంబాలకు అధునాతన వైద్యం ఉచితంగా అందించబడ్డది. గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు మెరుగుపరిచారు. గ్రామీణ విద్యా వ్యవస్థను అభివృద్ధి చేయడం ద్వారా పేద పిల్లలకు విద్యావకాశాలు కల్పించబడాయి. దీనివల్ల భవిష్యత్‌లో ఉపాధికి దారి పొడవవుతుంది. తాగునీరు, శౌచాలయ నిర్మాణం వంటి అంశాల్లో స్వచ్ఛ భారత్ మరియు జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామీణ జీవన ప్రమాణాలు మెరుగయ్యాయి.

సాంకేతికత వినియోగం కూడా గ్రామీణ పేదరిక నిర్మూలనలో కీలక పాత్ర పోషించింది. ఆధార్ ఆధారిత గుర్తింపు ద్వారా డబ్బు నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు చేరడం వల్ల అవినీతి తగ్గింది. జన ధన్ యోజన ద్వారా బ్యాంకింగ్ సేవలు ప్రతి గ్రామానికి చేరాయి. ఇది ఆర్థిక చేర్పుకు దోహదపడి, గ్రామీణులు నిధులను పొదుపుగా పెట్టుబడి పెట్టడం మొదలుపెట్టారు. ఇలా గ్రామీణ పేదరికాన్ని తగ్గించేందుకు మోదీ ప్రభుత్వం తీసుకున్న చర్యలు పాలనా పరమైన నిబద్ధతను, పారదర్శకతను, ప్రజల భాగస్వామ్యాన్ని కలగజేసిన విధంగా కనిపించాయి. ఈ చర్యల ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక రేటు గణనీయంగా తగ్గడం గణాంకాల ద్వారా స్పష్టమవుతోంది. ఇది కేవలం ప్రభుత్వ పాలన విజయమే కాదు, భారత గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధికి వేసిన బలమైన పునాది. భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో పేదరిక నిర్మూలన ఓ ప్రధాన లక్ష్యంగా నిలిచింది. విశ్వవ్యాప్తంగా ఉన్న అభివృద్ధి చెందుతున్న దేశాల్లో పేదరికాన్ని అధిగమించడమే అత్యవసర ఆవశ్యకత. ఈ నేపథ్యంలో, మోదీ ప్రభుత్వం చేపట్టిన చర్యలు, ప్రవేశపెట్టిన విధానాలు దేశ చరిత్రలో ఒక విప్లవాత్మక దశను సూచిస్తున్నాయి. ప్రపంచ బ్యాంక్ నివేదికలు స్పష్టంగా చెబుతున్న దాని ప్రకారం, భారత్ పేదరికాన్ని క్రమంగా తగ్గించుకుంటూ, లక్షలాది మందిని పేదరిక రేఖకు మించి తీసుకెళ్తోంది. ఇది ప్రభుత్వ సంకల్పం, ప్రజల సహకారం, మరియు సాంకేతికత వాడకంతో సాధ్యపడిన విజయం అన్నది నిర్వివాదాంశం.

# అమరావతి పై విషం కక్కిన విషపురుగులను ఏరివేయాలి!




నీరుకొండ ప్రసాద్
9849625610


- అయిదు కోట్ల ఆంధ్రుల కలల రాజధానిపై కోసం ఎందుకు?
- రాజకీయ సేవకుల కోసం నోళ్లు అద్దెకు ఇచ్చిన అభాగ్య వృత్తి లో కొందరు
- అభివృద్ధిని అడ్డుకునేందుకు ఎనలేని యత్నం చేస్తున్న వాక్యవేశ్యలు
- భాష, ఆలోచన, యుక్తాయుక్త విచక్షణా జ్ఞానం అనేవి లేని మనుషులు వీళ్లు
- అతిదారుణ మైన తిట్ల విషాన్ని టన్నుల కొద్దీ గుమ్మరిస్తున్న మేకవన్నె పులులు

అమరావతిని వేశ్యల రాజధాని అంటూ విషం కక్కిన విషపురుగులను ఏరి వెయ్యాలి. రాజధాని నిర్మాణం జరగకూడదని కొందరు ప్రభుద్దులు ఉద్దేశ్య పూర్వకంగా పనిగట్టుకొని విష ప్రచారం చేస్తున్నారు. కావాలని అమరావతి పై విషం చిమ్ముతున్న విషపురుగులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అమరావతి అంటే గౌతమ బుద్ధుని ఆశయాలకు నిలయంగా ఉన్నపుణ్య భూమి. వేద విజ్ఞానం పరిపూర్ణంగా వికసించిన ప్రాంతాన్నివేశ్యలతో పోల్చేంత నీచంగా దిగజారడమంటే అది వారి వినాశనానికి దారితీస్తుంది.

అది అయిదు కోట్ల ఆంధ్రుల కలల రాజధాని. వేల ఎకరాల భూమిని త్యాగంగా ఇచ్చిన రైతుల గౌరవాన్ని ప్రతిబింబించే పుణ్యభూమి. దానిపై చేసిన నీచ,నికృష్ట వ్యాఖ్యలు మహిళల గుండెల్ని గాయపరిచాయి. అది మహిళలపై అవమానకరమైన దాడి,వేశ్యల రాజధాని గా అభివర్ణించడం ఒక్క రాజధానినే కాదు,అక్కడ నివసించే లక్షలాది మహిళల గౌరవాన్ని దెబ్బతీయడమే. అమరావతి పై అసూయతో వ్యతిరేక దుష్ప్రచారం. వేశ్యల రాజధాని అంటూ నిందించడం అంటే బజారు మనుషులు కన్నా దిగజారి మాట్లాడటమే. ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారు జర్నలిస్ట్‌లు కాదు,వారిది జర్నలిజం కాదు. రాజకీయ సేవకుల కోసం నోళ్లు అద్దెకు ఇచ్చిన అభాగ్య వృత్తి వారిది .వారు కేవలం జగన్ దుప్పట్లో దూరిన బూతు పిశాచులు. ఇది విమర్శ కాదు, వికృత భావజాలం. ఇది వ్యంగ్యం కాదు, వ్యతిరేక శత్రుత్వం.

అమరావతి పై అసభ్య వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టుల నేపథ్యం ఏంటి? అసలు వేశ్యల రాజధాని అన్నది ఎవరికీ వర్తిస్తుందో తెలుసా? నైతికతను అమ్ముకొన్నవారు,అభివృద్ధిని అడ్డుకునే వారు ,వీరే నిజమైన వాక్యవేశ్యలు. వాళ్ల నోట అమరావతి పేరు రావడమే అపవిత్రం,అమరావతి త్యాగానికి, అభివృద్ధికి, ప్రజల గౌరవానికి చిహ్నం. అమరావతి రాజధానిపై విషం చిమ్మే కుట్రలో భాగంగా హద్దు దాటి ప్రవర్తించారు జగన్ ముఠా అమరావతి మహిళల పై ఇలాంటి దారుణ వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరం. అమరావతి అంటే మొదటినుంచీ జగన్ కి,ఆయన ముఠా కి అసూయ,కడుపుమంటే, మొదటి నుండి అమరావతి పై వివిధ రూపాల్లో నిరంతరం విషం కక్కుతూనే వున్నారు. జనం ఛీ కొట్టినా వారి రోత బుద్ధులు మారవని ఈ ఘటనతో మరోసారి రుజువైంది. మనిషికీ జంతువులకూ కొన్ని తేడాలుంటాయి. ముఖ్యంగా భాష, ఆలోచన, యుక్తాయుక్త విచక్షణా జ్ఞానం అనేవి మనుషులకు ప్రత్యేకమైనవి.

ఇవేమీ లేని అనాగరిక జంతువులు జగన్ ముఠా.వాళ్ళ నోళ్లు ఒక మురుగు కాల్వలు కన్నా రోతగా మారాయి .డ్రైనేజీ పొంగితే ఎటువంటి కంపు కొడుతుందో జగన్ ముఠా నోళ్లు తెరిస్తే అటువంటి కంపు కొడుతోంది. ఎక్కడెక్కడి బూతు పిశాచాలు అన్నికట్టకట్టుకుని జగన్మోహన్ రెడ్డి దుప్పట్లోనే దూరాయి. తనకు నచ్చనివాళ్లందరిపై అతిదారుణ మైన తిట్ల విషాన్ని టన్నుల కొద్దీ గుమ్మరిస్తుంటే అవతలి వారు బాధతో విలవిల్లాడిపోతుంటే నవ్వుకుంటూ కేరింతలు కొట్టే వికృత స్వభావి జగన్ రెడ్డి. బండబూతులు మాట్లాడే ప్రబుద్ధు లందరినీ పోగేసి, తన ప్రత్యర్థులపైకి ఉసిగొల్పి, ఇళ్లలో మహిళలూ పిల్లలను,చివరికి అమరావతి ని చెడతిట్టించడమే పనిగా పెట్టుకున్నారు జగన్. గతంలో తన బృందం బూతులకు పరవశించిపోయి పోసాని కృష్ణకు ఏపీ చలనచిత్ర, టీవీ,నాటకరంగ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పదవిని అప్పగించిన ఘనుడు జగన్ రెడ్డి .దాంతో పోసాని ఇంకా బరితెగించి .తెలుగుదేశం, జనసేన పార్టీల అగ్రనేతలనూ వారి కుటుంబాలను పరమ అశ్లీలంగా దూషించారు. గిట్టని వారిని బూతులు తిట్టక పోతే వైకాపా సైకోలకు రోజు గడవదు.

అసభ్యతకు బ్రాండ్ అంబాసిడర్ అంబటి రాంబాబు అన్నది అందరి మాట, వల్లభనేని వంశీ, అనిల్, రోజా, గజ్జల వెంకటలక్ష్మి, శ్రీరెడ్డి, వర్రా రవీంద్రారెడ్డి, పంచ్ ప్రభాకర్ ఇలా చెప్పుకుంటూ వెళ్తే, తమ రోత భూతులతో తెలుగుకు, తెలుగువారికీ కళంకం తెచ్చిన దుర్మార్గులు. మహిళల మనోధైర్యాన్ని దెబ్బతీయడానికి, అవమానించి మానసికంగా చంపేయడానికి అలా వారిని రాజకీయాలకు దూరం చేయడానికి, విమర్శకులను బెదిరించడానికి బూతు అనే అశ్లీల ఆయుధాన్ని నమ్ముకొని ఏపీ రాజకీయాలను రోతమయం చేస్తున్నారు జగన్. ఆయన ఒక రాజకీయ పిశాచి .అధికారం కోసం ఏమైనా చేసే ఔరంగజేబ్ ఆయనలో దాగి ఉన్నాడు. ఆయన అధికారం కోసం ఏద్కెనా చెయ్యడంలో సిద్ధ హస్తుడు. ప్రమాదకరమైన జగన్ రెడ్డి పై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలి , ప్రజలలో చైతన్యం రావాలి . ప్రజాస్వామ్యాన్నిపాతరేస్తున్న పెద్ద శాడిస్టు.

ప్రజాస్వామ్యంలో జగన్ వంటి దుర్మార్గపు రాజకీయ నాయకుడిని ప్రజలు చూసి వుండరు. రాజధాని ప్రాంత మహిళల వ్యక్తిత్వాలను అవమానించేలా వేశ్యలు అంటూ చేసిన దారుణ వ్యాఖ్యలను దిక్కుమాలిన సాక్షి మీడియా సమర్థించుకొనే ప్రయత్నం చేస్తుంది. సొంత మీడియా ద్వారా జరిగిన ఈ దారుణాతి, దారుణాన్ని మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ రెడ్డి కి ఖండించడానికి కూడా నోరు రాలేదు? చేసిన తప్పుకి క్షమాపణ చెప్పడానికి నామోషీ ఎందుకు? జగన్ రోత మీడియాలో ప్రసారమైన డిబేట్ లో అమరావతి వేశ్యల రాజధాని అంటూ ఆ ఉన్మాది విషంకక్కుతుంటే, డిబేట్ నిర్వాహకుడు ముసి,ముసి నవ్వులు నవ్విన ప్రబుద్ధుడిని అరెస్టు చేస్తే కక్ష కట్టారు, అప్రజాస్వామికం అంటూ జగన్ రెడ్డి,ఆయనపెటియం బ్యాచ్ మొసలి కన్నీరు కారుస్తున్నారు. గత ఐదేళ్లు అమరావతి మహిళల మీద జగన్ ముఠా చేసిన దాడులు అన్నీఇన్నీ కావు. అమరావతి పేరిట కులాల, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టడానికి జగన్ పార్టీ చేయని కుట్రలు, కుతంత్రాలు లేవు. ఆ కుట్రలను అర్థం చేసుకున్న ప్రజలు 2024 ఎన్నికల్లో వైకాపాను పాతాళంలో పాతిపెట్టారు. రాజధాని అమరావతి మహిళలపై సజ్జల మూరుడిలా మాట్లాడుతున్నారు. మహిళలను పిశాచులతో పోల్చి రాక్షసులని, సంకర జాతి అని అవమానించారు. తప్పుకి క్షమాపణ చెప్పడానికి నామోషీ ఎందుకు? మదమెక్కి ఒళ్ళు తెలియకుండా వాగిన వారిని అరెస్టు చేస్తే భావ ప్రకటనా స్వేచ్ఛకు సంకెళ్లు అంటూ గగ్గోలు పెడుతున్నారు. కానీ జగన్ మందది భావప్రకటనా స్వేచ్ఛ కాదు–సిగ్గూశరం వదిలేసిన విచ్చల విడితన మది. నేరపూరిత రోత రాజకీయమది. మురుగులో పుట్టి మురుగులో పొర్లాడే జుగుప్సాకర క్రూర మృగాలే ఖద్దరు కట్టి ప్రజాశ్రేయస్సుఅంటూ వూరేగుతున్నాయి. గౌరవ ప్రదంగా జీవించే హక్కు పౌరులందరికీ మన రాజ్యాంగం కల్పించింది. వ్యక్తి గౌరవం దాన్ని కాపాడటం రాజ్యం కర్తవ్యం. హేయ మైన బూతులతో వ్యక్తుల గౌరవాన్ని బజారు కీడ్చే వాళ్లందరినీ చట్టం ముందు నిలబెట్టి శిక్షించాలి. కావునా బూతుల ఫ్యాక్టరీనే నడుపుతున్న పార్టీ పై ఉక్కుపాదం మోపాల్సివుంది బూతుల భాషను తన దుర్రాజకీయ పరిభాషగా మార్చడం జగన్ పార్టీ చేసిన నేరం. కావునా విద్వేష ప్రసంగాలు, వ్యాఖ్యలు చేసేవారిపై సుమోటోగా కేసులు పెట్టాలని సుప్రీంకోర్టు గతంలోనే అన్ని రాష్ట్రాలను ఆదేశించింది. అలాంటి వారిపై ఫిర్యాదులొచ్చే దాకా ఎదురుచూడకుండా ప్రభుత్వాలే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని ఉత్తర్వులిచ్చింది. కాబట్టి నైతిక విలువలూ ప్రజాస్వామ్య సూత్రాలను అడుసులోకి తొక్కి ద్వేష పూరిత వ్యాఖ్యలతో మహిళా లోకాన్ని అవమానించి మీడియా ముసుగులో వున్న వైసిపి ఉగ్రవాదులను నిర్దాక్షిణ్యంగా కటకటాల్లోకి నెట్టాలి. గిట్టని వారిపై విద్వేష విషాన్ని విరజిమ్మే క్రూరమృగాలను పట్టి బోనులో పెట్టకపోతే జగన్ ముఠా ఆంధ్రప్రదేశ్ లో ఇంకా బరితెగించి వ్యవహరిస్తోంది.

ఇటువంటి అసభ్య, అభద్ర వాగ్ధానాన్ని ప్రజాస్వామ్యంలో ఎంతమాత్రం సహించరాదు. వ్యక్తిగత గౌరవాన్ని, మహిళల ఆత్మగౌరవాన్ని తుడిచిపెట్టే ఈ విధమైన వ్యాఖ్యలు కేవలం రాజకీయ వ్యతిరేకత కోసమే కాకుండా, సమాజాన్ని చించేసే ప్రయత్నాలు. అమరావతి మహిళలపై చేసిన ఈ దాడి వాఖ్యలు కేవలం మాటల్లోనే కాదుఆత్మలను గాయపరచే వ్యథగా మారాయి. ఇది కేవలం రాజధానిపై చేసిన దుష్ప్రచారం కాదు, అది సమాజంలోని త్యాగాలను, అభివృద్ధి ఆశయాలను కుదించే కుట్ర. రాజకీయాల్లో నైతిక విలువలు కోల్పోయిన వ్యక్తులు చట్టం ముందు నిలబడాల్సిన అవసరం ఉంది. ఈ విషపూరిత రాజకీయ సంస్కృతి పట్ల నిశ్శబ్దంగా ఉండటం అంటే అక్రమాలను సమర్థించినట్లే. అందుకే, ఇకనైనా ప్రజలు మేలుకోవాలివాస్తవాన్ని గుర్తించి, ఈ కుట్రలపై బలమైన నిరసనతో స్పందించాలి. ప్రభుత్వం, న్యాయవ్యవస్థ కలిసి సమాజాన్ని అపవిత్రం చేస్తున్న ఈ రాజకీయ బూతు పిశాచాలను చట్టపరంగా శిక్షించాలి. పౌరుల గౌరవాన్ని కాపాడటమే నిజమైన ప్రజాస్వామ్య రక్షణ.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com


SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## లిక్విడ్ చాకో ఫిల్డ్ పాప్ ను విడుదల చేసిన అల్పెన్ లిబే!




అల్పెన్ లిబే ఎక్లైర్స్ ను కుటుంబాలు ఎంతో కాలంగా ఇష్టపడుతున్నాయి, దాని సిగ్నేచర్ సమృద్ధి, లిక్విడ్ చాకో వంటి సెంటర్ - వినియోగదారులు ప్రేమించి మరియు ఆశించే ఆనందం యొక్క హోల్ మార్క్ భోగలాలసత్వం. ఈ దిగ్గజపు అనుభవం ఆధారంగా, అల్పెన్ లిబే ఇప్పుడు చాకో వంటి లిక్విడ్ ఫిల్లింగ్ తో భారతదేశపు మొదటి లాలిపాప్ - అల్పెన్ లిబే ఎక్లైర్స్ పాప్ విడుదల చేసి సరికొత్త రూపంలో అదే చాకో వంటి ఆనందాన్ని తెచ్చింది.

రూ.5కి, ఎక్లైర్స్ పాప్ ప్రీమియం ఇంద్రియాల అనుభవం అందిస్తుంది - సమృద్ధియైన, సెంటర్ లో ప్రవహించే చాకో వంటి దానితో ప్రసిద్ధి చెందిన నమిలే కారామెల్ ఎక్స్ టీరియర్ ను కలిపింది. ఇది ఏ సమయంలోనైనా తమ కోరికలను సంతృప్తిపరచుకోవాలని కోరుకునే యువత, యుక్త వయస్కుల వారి కోసం సౌకర్యవంతంగా, ప్రయాణిస్తూనే నమలదగిన రూపంలో, రూపొందించబడింది. మీరు దానిని నెమ్మదిగా ఆస్వాదిస్తున్నా లేదా ఆ ఒక్క, ఆనందకరమైన బైట్ ను ఎంచుకున్నా, ఎక్లైర్స్ పాప్ రోజువారీ చిరుతిండిని స్వచ్ఛమైన చాకో వంటిది ఆనందంగా మారుస్తుంది. "అల్పెన్ లిబే ఎక్లైర్స్ పాప్ తో, అత్యంతగా ఇష్టపడిన అనుభవాన్ని కొత్త, సౌకర్యవంతమైన రూపంలోకి విస్తరించడమే మా లక్ష్యం. ఎక్లైర్స్ చాకో వంటి సెంటర్ ను ఎంత లోతుగా ప్రేమించారో మాకు తెలుసు- మరియు ఈ ఉత్పత్తి అన్ని విధాల ఆ లాలసత్వాన్ని ముందుకు తీసుకువెళ్తుంది. యువత, యుక్త వయస్సుకల వారు సమృద్ధియైన, మరింత లీనమయ్యే ట్రీట్స్ ను రోజువారీ రూపాల్లో కూడా కోరుకుంటున్నారు %-% మరియు ఎక్లైర్స్ పాప్ అక్షరాలా అది మాత్రమే. ఇది ఒంపు తిరిగినది కాదు, వారు ఇప్పటికే ఆనందిస్తున్న దానికి సహజమైన అభివృద్ధి," అని గుంజన్ ఖేతన్, డైరెక్టర్ మార్కెటింగ్, పర్ఫెట్టి వాన్ మిల్లే ఇండియా అన్నారు.

## ఇన్నర్‌బిట్ మాల్ లో లెగో సమ్మర్ ప్లేగ్రౌండ్



హైదరాబాద్: ఇనార్బిట్ మాల్ సైబరాబాద్ జూన్ 5 నుండి 15 వరకు హామ్లీస్‌తో కలిసి లెగో సమ్మర్ ప్లేగ్రౌండ్‌ను ప్రదర్శిస్తున్నందున ఒక అద్భుతమైన సాహసయాత్రకు సిద్ధంగా ఉండండి. సృజనాత్మకతను రేకెత్తించడానికి మరియు అంతులేని వినోదాన్ని అందించడానికి రూపొందించబడిన ఈ ప్రత్యేకమైన కార్యక్రమం, వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలనుకునే పిల్లలు మరియు కుటుంబాలు తప్పనిసరిగా సందర్శించాల్సిన ప్రదేశం.

లెగో సమ్మర్ ప్లేగ్రౌండ్ ఉత్తేజకరమైన, ఆచరణాత్మక అనుభవాల శ్రేణిని అందిస్తుంది. పిల్లలు సృజనాత్మక నిర్మాణ సవాళ్లు, ఆకర్షణీయమైన లెగో గేమ్‌లు మరియు ఇంటరాక్టివ్ ప్లే సెటప్‌లను కలిగి ఉన్న ప్రయోగాత్మక కార్యాచరణ జోన్‌లలోకి ప్రవేశించవచ్చు. అన్వేషణ మరియు వినోదం యొక్క పరిపూర్ణ మిశ్రమంతో, ఈ జోన్‌లు యువకులను అలరిస్తూనే ఊహను రేకెత్తించడానికి రూపొందించబడ్డాయి.

ట్రిక్ షాట్ లు, డైస్ లీడర్‌బోర్డ్ విభిన్న సవాళ్లలో పాల్గొనేవారి స్కోర్‌లను ట్రాక్ చేస్తుంది మరియు బాగా రాణించిన వారికి ఉత్తేజకరమైన బహుమతులు మరియు సర్టిఫికెట్‌లను గెలుచుకునే అవకాశం ఉంటుంది. అధిక శక్తితో కూడిన రేసింగ్ ఛాంపియన్‌షిప్‌లు మరియు మైండ్-బెండింగ్ ఎస్కేప్ రూమ్‌ల నుండి ఫ్రీ యాక్టివిటీ లెగో జోన్‌లో నిర్మాణాత్మకంగా లేని, ఓపెన్-ఎండ్ ఆట వరకు, ఈ ఈవెంట్ ప్రతి వయసు వారికి మరపురాని క్షణాలతో నిండి ఉంటుంది.

## ఆఫ్‌లైన్ కొనుగోళ్ల పై మెటా-కమిషన్డ్ అధ్యయనం




కొనుగోలు నిర్ణయాలకు మార్గనిర్దేశం చేయడంలో సోషల్ మీడియా పెరుగుతున్నందున, మెటా రిటైల్ పరిశ్రమపై ఒక అధ్యయనం నుండి కీలకమైన వి ని యో గ దా రు ల అంతర్దృష్టులను ఆవిష్కరించింది. %+ఔ×% ద్వారా మెటా-కమిషన్డ్ అధ్యయనం వినియోగదారులు ఆఫ్‌లైన్ కొనుగోళ్లలో కూడా ఆన్‌లైన్ అనుభవాలను ఎలా ఎక్కువగా కోరుకుంటున్నారో, వారు ఆన్‌లైన్‌లో కొత్త ఉత్పత్తులు మరియు బ్రాండ్‌లను ఎలా కనుగొంటున్నారో మరియు వారి షాపింగ్ అనుభవాన్ని మరియు కొనుగోలు నిర్ణయాలను నిర్ణయించడానికి ఇన్ఫ్లుయెన్సర్లు, షార్ట్-ఫారమ్ వీడియో కంటెంట్ మరియు మెసేజింగ్ వంటి ఆన్‌లైన్ టచ్‌పాయింట్‌లపై ఆధారపడటం హైలైట్ చేస్తుంది.

"కొనుగోలు ఆఫ్‌లైన్‌లో లేదా ఆన్‌లైన్‌లో జరిగిందా అనే దానితో సంబంధం లేకుండా భారతీయ దుకాణదారులు నేడు సోషల్-ఫస్ట్, మొబైల్-ఫస్ట్ మరియు వీడియో-ఫస్ట్" అని భారతదేశంలోని మెటాలోని ఈ-కామర్స్ మరియు రిటైల్ డైరెక్టర్ మేఘనా అప్పారావు అన్నారు, "వినియోగదారులు ఉత్పత్తులను కనుగొనడానికి మరియు మూల్యాంకనం చేయడానికి రీల్స్, మెసేజింగ్ మరియు ఇన్ఫ్లుయెన్సర్ కంటెంట్‌పై ఎక్కువగా ఆధారపడుతుంటారు, ఆఫ్‌లైన్ రిటైలర్లు బహుళ టచ్ పాయింట్‌లలో తమ కస్టమర్‌లను ఏకకాలంలో చేరుకోవడానికి మరియు ప్రత్యేకమైన ఆన్‌లైన్ మరియు ఫిజిటల్ అనుభవాలను నిర్మించడానికి మా ప్లాట్‌ఫామ్‌ల శక్తిని ఉపయోగించుకునే అవకాశాన్ని కలిగి ఉన్నారు, ఇవి గరాటు అంతటా కొలమానాలను కూడా కదిలిస్తాయి." అన్నారు.

## డిపిఐ4 పిపి ఇన్నోవేషన్ ఛాలెంజ్ 2025 ప్రారంభం



జూన్ 13, 2025: డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫర్ పీపుల్ అండ్ ప్లానెట్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ 2025 అధికారికంగా దరఖాస్తుల కోసం తెరవబడింది. సిఓపి 30 ప్రెసిడెన్సీతో భాగస్వామ్యంతో జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ, కో-డెవలప్, గేట్స్ ఫౌండేషన్, సెంటర్ ఫర్ డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మరియు బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ ఈ సవాలును నిర్వహిస్తున్నాయి. ఈ చొరవ క్లిష్టమైన పరివర్తన మరియు విపత్తు స్థితిస్థాపకత నుండి స్థిరమైన వ్యవసాయం మరియు కార్బన్ మార్కెట్ల వరకు వివిధ రంగాలలో వినూత్న డిపిఐ-ఆధారిత పరిష్కారాలను కోరుతుంది. జునిపి డిఎక్స్ ల్యాబ్ అధిపతి యుషి నగానో మాట్లాడుతూ, "వాతావరణ ఆవిష్కరణ మరియు డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలను వాస్తవ ప్రపంచ అమలుపై బలమైన దృష్టితో కలిపే ఒక చొరవను జెఐసిఎ సహ-హోస్ట్ చేయడం గర్వంగా ఉంది.

డిపిఐడిజిటల్ గుర్తింపు, పరస్పర చెల్లింపులు, ఓపెన్ డేటా షేరింగ్ మరియు డేటా మార్పిడి ప్లాట్‌ఫామ్‌లు వంటి పునాది వ్యవస్థలను సూచిస్తుంది. ఈ సవాలు ద్వారా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆవిష్కర్తలు డిపిఐ మరియు మౌలిక సదుపాయాలను ఉపయోగించుకుని ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిటీలకు, ముఖ్యంగా తక్కువ ఆదాయం మరియు వాతావరణ-దుర్బల జనాభాకు ప్రయోజనం చేకూర్చే సమ్మిళిత, స్కేలబుల్ మరియు ప్రభావవంతమైన పరిష్కారాలను సృష్టించవచ్చు. సౌమాలాల్ చక్రవర్తి బిసిజి మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీనియర్ భాగస్వామి "బిసిజి లో, అత్యంత అత్యవసరమైన ప్రపంచ సమస్యలకు ధైర్యమైన ఆలోచనలు అవసరమని మేము విశ్వసిస్తున్నాముసరైన ప్లాట్‌ఫారమ్‌లు, భాగస్వాములు మరియు వనరుల మద్దతుతో. డిపిఐ ఆలోచన యొక్క మార్గదర్శకుడిగా, భారతదేశం నుండి వచ్చే ఆవిష్కరణలను చూడటానికి మేము ప్రత్యేకంగా సంతోషిస్తున్నాము. అన్నారు.

## లెక్సస్ ఎల్ ఎక్స్ 500 డి డెలివరీలు ఆరంభం




బెంగళూరు : లెక్సస్ తన ఫ్లాగ్‌షిప్ ఎస్‌యువి అయిన కొత్త లెక్సస్ ఎల్ ఎక్స్ 500 డి డెలివరీలను భారతదేశ వ్యాప్తంగా ప్రారంభించింది.

లెక్సస్ ఇండియా ప్రెసిడెంట్ హికరు ఇకెయూచీ మాట్లాడుతూ, "కొత్త లెక్సస్ఎల్ ఎక్స్ 500 డి పట్ల మా అతిథుల నుండి వచ్చిన ఉత్సాహభరితమైన ప్రతిస్పందనకు మేము నిజంగా కృతజ్ఞులమై ఉన్నాము. ఇది దాని విభాగంలో కొత్త గీటురాయిని నెలకొల్పుతుంది మరియు ఇండియాలో లెక్సస్‌కు ఒక ముఖ్యమైన చాప్టర్ ని గుర్తుగా ఉంచుతుంది, బహుళ మార్గాల విధానానికి మా నిబద్ధతను బలోపేతం చేస్తుంది, మరింత సుస్థిరమైన రేపటి వైపు కదులుతూనే మా అతిథుల యొక్క పురోగమనాత్మక జీవనశైలికి అనుగుణంగా వైవిధ్యమైన శ్రేణి ప్రయాణ పరిష్కారాలను అందిస్తుంది. మా ఆవిష్కరణ మరియు కళానైపుణ్య స్ఫూర్తితో, అసాధారణమైన ఉత్పత్తులు మరియు అనుభవాలను అందించడం ద్వారా మా అతిథుల స్వంతదనపు ప్రయాణాన్ని సమృద్ధం చేయడానికి మేము అంకితమై ఉన్నాము" అన్నారు.

## 'రింగ్‌సైడ్ వ్యూ' నిర్వహించిన పిఎల్ క్యాపిటల్

ముంబై : పిఎల్ క్యాపిటల్(ప్రభుదాస్ లిల్లాదర్, భారతదేశంలోని ప్రముఖ ఆర్థిక సేవల సంస్థల్లో ఒకటి, ఇటీవలి ఇండియా-యుకె ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ కి సంబంధించిన వ్యూహాత్మక మరియు ఆర్థిక అంశాలపై లోతైన విశ్లేషణను అందించేందుకు ప్రత్యేకమైన ఉన్నత స్థాయి ప్యానెల్ చర్చను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఆతిథ్యమిచ్చిన క్యాపిటల్ చైర్‌పర్సన్ మరియు ఎండీ అమిషా వోరా, యుకె ట్రేడ్ కమిషనర్ హర్జిందర్ కాంగ్‌ను ఫోరమ్‌లో ఆహ్వానించి ప్రారంభించగా, కో-ప్యానలిస్టులు మనీష్ సింగ్ (సీఐఓ, క్రాస్ బ్రిడ్జ్ క్యాపిటల్) మరియు అనుజ్ అగర్వాల్ (గ్రూప్ చీఫ్ ఎకనామిస్ట్, వెల్‌స్పన్ (గ్రూప్) కూడా పాల్గొన్నారు. భారతదేశం వాణిజ్య వ్యూహాన్ని 'టారిఫ్-ఫస్ట్' నుండి 'ట్రస్ట్-ఫస్ట్' మోడల్ వైపు మళ్లిస్తోందని, ఇది సేవలు, తయారీ, మూలధన ప్రవాహాల్లో 120 బిలియన్ల వరకు అవకాశాలను అన్లాక్ చేయగలదని" శ్రీమతి అమిషా వోరా, చైర్‌పర్సన్ ఎండి, క్యాపిటల్ తన ప్రారంభ వ్యాఖ్యల్లో పేర్కొన్నారు. అభివృద్ధి చెందుతున్న రంగాల పరంగా, యూకేకు భారతదేశం ఎగుమతుల్లో 72% వరకూ వాణిజ్య మిగులు ఉన్నట్లు ఆమె వివరించారు. ఇందులో ఎలక్ట్రానిక్స్, ఇంధనాలు, రసాయనాలు, వస్త్రాలు, దుస్తులు వంటి సెక్టార్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ఆటో విడిభాగాలు, ఇంజనీరింగ్ వస్తువులు, మరియు గార్మెంట్ రంగాలకు ఈ ఒప్పందం అభివృద్ధికి ఊతమిస్తున్నదని స్పష్టం చేశారు.

"ఈ ఒప్పందం కేవలం వాణిజ్య ఒప్పందం మాత్రమే కాదు, ఇది యుకె-ఇండియా ఆర్థిక సహకారం యొక్క తదుపరి అధ్యాయానికి బ్లూప్రింట్" అని మిస్టర్ హర్జిందర్ కాంగ్, యూకే ట్రేడ్ కమిషనర్ తెలిపారు. ఇది తయారీదారులు, సేవల సంస్థలకు అసలైన లాభాలను తెస్తుందన్నారు. తదుపరి దశలుగా చట్టపరమైన స్క్రబ్బింగ్, ప్రధాన మంత్రి సంతకం, పార్లమెంటరీ ఆమోదం (9-12 నెలల్లో పూర్తి అయ్యే అంచనా), అమలు ప్రక్రియలతో పాటువాణిజ్య సదుపాయాల్లో సేవల సరళీకరణ, ఆటో టారిఫ్లు (కోటాల పద్ధతిలో), భవిష్యత్తులో సిద్ధంగా ఉండే టెక్-సెక్యూరిటీ కారిడార్ లాంటి అంశాలు ఇప్పటికే ఒప్పందంలో పొందుపరచబడ్డాయని వివరించారు. ఫార్మావంటి రంగాల్లో సహకారం మరింత విస్తరించే విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌తో మారుతి సుజుకి ఒప్పందం



న్యూఢిల్లీ : మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ దేశంలోని అతిపెద్ద చిన్న ఫైనాన్స్ బ్యాంకులలో ఒకటైన ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌తో వినియోగదారుల కోసం వ్యూహాత్మక వాహన ఫైనాన్సింగ్ భాగస్వామ్యంలోకి ప్రవేశించడానికి ఒక అవగాహన ఒప్పందం (అవగాహన ఒప్పందం)పై సంతకం చేసినట్లు ప్రకటించింది. ఈ అవగాహన ఒప్పందం సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ - మార్కెటింగ్ %ఱ% సేల్స్, వైస్ ప్రెసిడెంట్ - మారుతి సుజుకి ఫైనాన్స్ %ఱ% డ్రైవింగ్ స్కూల్ శ్రీ విశాల్ శర్మ సమక్షంలో సంతకం చేయబడిందిబీ

మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ %ఱ% సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ మాట్లాడుతూ, "ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌తో మా సహకారం మరింత విస్తృత ప్రేక్షకులను చేరుకోవడానికి మరియు వారికి పోటీ ఫైనాన్సింగ్ ఆఫర్‌లను అందించడానికి, కొత్త కారు కొనుగోలు చేయడంలో ఆనందాన్ని పెంచడానికి వీలు కల్పిస్తుంది. ఈ భాగస్వామ్యం వృద్ధిని మరియు కస్టమర్ సంతృప్తిని పెంచుతుందని మేము విశ్వసిస్తున్నాము. మా గౌరవనీయ కస్టమర్ల కోసం విస్తృత శ్రేణి సులభమైన మరియు ఇబ్బంది లేని ఫైనాన్స్ ఎంపికలను అందించడానికి మేము అంకితభావంతో ఉన్నాము. ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌తో మా భాగస్వామ్యం ఈ దార్శనికతను బలోపేతం చేస్తుంది, మా కస్టమర్లకు అనుకూలమైన మరియు సరసమైన ఫైనాన్సింగ్ ఎంపికలను అందిస్తుంది." అన్నారు.

ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, అసెట్స్ హెడ్ జగదీష్ జె, అసోసియేషన్ గురించి వ్యాఖ్యానిస్తూ, "ఈక్విటాస్‌లో, మేము ఎల్లప్పుడూ కస్టమర్ల ఆకాంక్షలను నెరవేర్చడంపై దృష్టి పెడతాము మరియు ఆటోమోటివ్ పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న మారుతి సుజుకితో ఈ సహకారం మా కస్టమర్లకు మరింత మెరుగ్గా సేవ చేయడానికి ఒక అడుగు. ఈ భాగస్వామ్యం 'కస్టమర్-ఫస్ట్' అనే మా లక్ష్యంతో కలిసి ఉంటుంది మరియు వారి వాహనాన్ని కొనుగోలు చేయడంలో వారికి అందుబాటులో ఉండే మరియు సరసమైన ఫైనాన్సింగ్ పరిష్కారాలను అందించడం ద్వారా వారి అవసరాలను తీరుస్తుంది. దేశవ్యాప్తంగా మరిన్ని వ్యక్తులు మరియు కుటుంబాలు మారుతి సుజుకి వాహనాన్ని సొంతం చేసుకోవాలనే వారి కలను నిజం చేసుకోవడానికి సహాయం చేయడానికి మేము ఎదురుచూస్తున్నాము."

## బెంగళూరులో వోడాఫోన్ ఐడియా 5జి వాణిజ్య సేవలు




ప్రముఖ టెలికాం ఆపరేటర్ వోడాఫోన్ ఐడియా భారతదేశంలోని కీలక టెలికాం మార్కెట్లలో ఒకటైన మరియు "సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియా" అని పిలువబడే ప్రపంచ ఐటి హబ్, బెంగళూరు ప్రాంతంలో శామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ కో, లిమిటెడ్ (శామ్‌సంగ్) తో భాగస్వామ్యం ద్వారా వాణిజ్యపరమైన 5%+% సేవలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. డాఫోన్ ఐడియా చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ జగ్బీర్ సింగ్, , మాట్లాడుతూ "బెంగళూరుతో పాటు చండీగఢ్ మరియు పాట్నాలో %ఎఱ% యొక్క 5%+% సేవలను ప్రారంభించడం ద్వారా, మా పర్యావరణ వ్యవస్థలో శామ్‌సంగ్‌ను ఒక కీలక భాగస్వామిగా ఆవిష్కరించడంతో పాటు, వినియోగదారులకు మరింత సమర్థవంతమైన, నమ్మదగిన తదుపరి తరం కనెక్టివిటీ పరిష్కారాలను అందించే దిశగా ఒక ముఖ్యమైన అడుగుని సూచిస్తుంది. శామ్‌సంగ్తో ఈ భాగస్వామ్యం ద్వారా, మెరుగైన మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ అనుభవాన్ని, అభివృద్ధి చెందిన డేటా సామర్థ్యాన్ని మరియు డిజిటల్ అవసరాలకు అనుగుణంగా అత్యుత్తమ వినియోగదారుల అనుభూతిని అందించడమే మా లక్ష్యం."

శామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ సిడెంట్ మరియు నెట్వర్క్స్ బిజినెస్ హెడ్ వూజున్ కిమ్, మాట్లాడుతూ "భారతదేశం, ముఖ్యంగా బెంగళూరు, ప్రపంచ డిజిటల్ పరివర్తనలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రదేశాల్లో ఒకటి. ఈ నేపథ్యంలో, ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఐటీ మార్కెట్లలో ఒకటైన బెంగళూరులో %ఎఱ% యొక్క తదుపరి తరం కనెక్టివిటీ ప్రయాణానికి భాగస్వామిగా నిలవడం శామ్‌సంగ్‌కు గర్వకారణం. మొబైల్ ఆపరేటర్ల భవిష్యత్ అవసరాలను ముందుగానే అంచనా వేసే దృక్కోణంతో, శామ్‌సంగ్ ఎల్లప్పుడూ ఒక అడుగు ముందుండే భాగస్వామిగా నిలుస్తోంది. ఈ భాగస్వామ్యం ద్వారా, వినియోగదారుల పెరుగుతున్న డేటా అవసరాలను తీర్చడానికి, ఆధునిక పరిష్కారాలను అందించడానికి, మరియు %ఎఱ% సంస్థ వృద్ధికి మద్దతుగా నిలవడానికి శామ్‌సంగ్ పూర్తిగా కట్టుబడి ఉంది." అన్నారు.

## గ్లోబల్ ఇనిషియేటివ్‌ను ప్రారంభించిన హెచ్‌సిఎల్ జి యువిఐ

GUVI | HCL
Skill Up. Level Up

చెన్నై : హెచ్ సి ఎల్ జి యు వి ఐ మరియు ఎడ్టెక్ వేదిక అనేది ఐ ఐ టి- మద్రాస్ మరియు ఐ ఐ ఎం- అహ్మదాబాద్ ద్వారా స్థాపించబడిన సంస్థ. అది జి 20 ఎంపవర్ అనే టెక్ ఈక్విటీ చొరవ తో మరియు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ మరియు ఇండస్ట్రీ( ఎఫ్ ఐ సి సి) తో కలిసి డిజిటల్ అక్షరాస్యత అనే గ్యాప్ ని పూరించడానికి ఒక అతర్జాతీయ చొరవ ని లాంచ్ చేసింది. ఈ భాగస్వామ్యం ద్వారా సంస్థలు ప్రపంచంలో ఉన్న ఒక మిలియన్ మహిళల కు ఉచిత, అధిక నాణ్యత తో కూడిన టెక్నాలజీ కోర్సులను వివిధ భాషలలో అందించాలి అనే గమ్యం తో ఉంది.

విద్య లో చొరవ మాత్రమే కాకుండా భార్యత దేశం లో లింగ వివక్ష అనేది ఎక్కువ ఉంది. అందువల్ల పురుషుల సాక్షరత శాతం 86.5% కాగా, మహిళల సాక్షరత శాతం 75.3% గా ఉంది. అది మాత్రమే కాకుండా ఎదుగుతున్న టెక్నాలజీ సమానం గా లేదు. అది డిజిటల్ ఎకానమీ లో మహిళల యొక్క చొరవ ని పరిమితం చేస్తుంది. ఈ చొరవ మహిళలకు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నైపుణ్యాలను సమకూర్చడానికి రూపొందించబడిన అందుబాటులో ఉన్న, స్వయం-వేగవంతమైన, పరిశ్రమ-సంబంధిత కోర్సులను అందించడం ద్వారా ఈ అసమానతలను నేరుగా పరిష్కరిస్తుంది. లాంచ్ లో భాగంగా పైతాన్ మరియు చార్ జి పి టి వంటి కోర్సులను బెంగాలీ, తమిళ్, హిందీ, మారాఠీ, మలయాళం, కన్నడ, తెలుగు, స్వహేలీ, వీట్నమీస్, ఫ్రెంచ్, అరబిక్ మరియు ఇంగ్లీష్ భాషలలో అందుబాటు లో ఉండేలా చేసింది. సమాచారాన్ని నిర్దిష్ట భాషలలో మార్చడం వల్ల ఈ కార్యక్రమం భాష అనేది డిజిటల్ అభ్యాసానికి ఒక అడ్డంకు కాదు అని తెలియజేసింది. "ఈ చొరవ ద్వారా మేము భవిష్యత్తు కి సిద్ధంగా చేసే టెక్నికల్ నైపుణ్యాలను ఒక మిలియన్ మహిళల కు అందించాలని మేము అనుకుంటున్నాం," అని హెచ్ సి ఎల్ జి యు వి ఐ యొక్క సి ఈ ఓ మరియు స్థాపకుడు అరుణ్ ప్రకాష్ ఎం అన్నారు. " టెక్నికల్ విద్య ని స్థానిక మరియు గ్లోబల్ భాషలలో అందించడం ద్వారా ఈ డిజిటల్ మార్పు లో ప్రతి ఒక్క మహిళా ఉండేలా మేము చూసుకుంటాము అని హెచ్ సి ఎల్ జి యు వి ఐ యొక్క ఎంటర్ప్రైజ్ వ్యాపార విభాగ అధిపతి అపూర్వ్ జోహరి జోడించారు.

ఈ భాగస్వామ్యాన్ని ఎఫ్ సి సి ఐ యొక్క డైరెక్టర్ జెనరల్ మిస్ జ్యోతి విజ్ మరియు ఎఫ్ సి సి ఐ యొక్క అసిస్టెంట్ సెక్రెటరీ జెనరల్ మిస్ ఉమా సేత్ అధికారికంగా ప్రకటించారు. అది ఎఫ్ సి సి ఐ యొక్క మెరుగైన ఎదుగుదల ని మరియు మహిళా సాధికారత ని విద్య ద్వారా అందిస్తుంది.

ఈ చొరవ ని శ్రీమతి స్మృతి ఇరానీ టెక్ ఈక్విటీ అనే ఒక జి 20 ఎంపవర్ ప్లాట్ఫామ్ ని లాంచ్ చేసారు మరియు దాన్ని నరేంద్ర మోడీ గారు ఆమోదించారు. టెక్ ఈక్విటీ సుమారు 100 కోర్సులను 120 కన్నా ఎక్కువ భాషలలో అందిస్తుంది మరియు దాన్ని మెటా, యాక్సెంచర్, ఇంటెల్ మరియు యూనిసెఫ్ వంటి గ్లోబల్ నాయకులు తయారు చేసారు. అవి ప్రపంచం లో ఉన్న మహిళల లో డిజిటల్, టెక్నికల్ మరియు నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడానికి తయారు చేయబడ్డాయి. ఈ భాగస్వామ్యంతో, హెచ్ సి ఎల్ జి యు వి ఐ, ఎఫ్ ఐ ఎక్స్ ఐ మరియు టెక్ఎక్విటీ సమగ్ర నైపుణ్య అభివృద్ధి వైపు ధైర్యంగా ముందడుగు వేసి, పట్టణ, గ్రామీణ మరియు ప్రపంచవ్యాప్తంగా మహిళలు రేపటి ఉద్యోగ ప్రపంచంలో విజయవంతమవ్వడానికి అవకాశాలు సృష్టిస్తున్నారు.

## సాంప్రదాయ పాలసీలపై ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ రుణాలు

ICICI PRUDENTIAL LIFE INSURANCE

ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆర్థిక సంవత్సరం 2025లో తమ కస్టమర్లకు సాంప్రదాయ పాలసీలపై రుణాలుగా రూ. 900 కోట్లకు పైగా పంపిణీ చేసింది. పాలసీపై రుణం తీసుకోవటం పాలసీ దారులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది ఎందుకంటే ఇది వినియోగదారులకు తమ దీర్ఘకాలిక పొదుపు ప్రణాళికకు ఎలాంటి అంతరాయం కలిగించకుండా లిక్విడిటీని అందిస్తుంది. ఆర్థిక సంవత్సరం 2025లో, కంపెనీ 42,700 మందికి పైగా కస్టమర్లకు రుణాలను పంపిణీ చేసింది.

"జీవిత బీమా అనేది దీర్ఘకాలిక ఉత్పత్తి, పాలసీ వ్యవధిలో వినియోగదారులు నగదు పరంగా సవాళ్లను ఎదుర్కోవచ్చు. పాలసీపై రుణం తీసుకునే అవకాశం వారి ఆర్థిక పొదుపు ప్రణాళికను క్రమ పద్ధతిలో ఉంచుతుంది. ముఖ్యంగా, కస్టమర్లు పాలసీ సరెండర్ విలువలో 80% వరకు రుణాన్ని పొందవచ్చు అని ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్, చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్, అమిష్ బ్యాంకర్ అన్నారు.

## నీట్ యుజీ 2025లో టాప్ స్కోరర్లు గా ఆకాశ్ విద్యార్థులు



హైదరాబాద్ : టెస్ట్ ప్రిపరేటరీ సేవలలో జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలిచిన ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ ప్రకటించిన ఆనందకరమైన విషయ-ఏమేమంటే, హైదరాబాద్‌కు చెందిన 15 మంది విద్యార్థులు నీట్ యుజీ 2025లో అత్యుత్తమ స్కోర్లు సాధించి టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఈ అపూర్వ విజయానికి విద్యార్థుల కృషి, విద్యా నిబద్ధత మరియు ఏఈఎస్ ఎల్ అందించిన అత్యుత్తమ శిక్షణ, మార్గనిర్దేశన ప్రధాన కారణాలుగా నిలిచాయి. ఈ ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఈ రోజు ప్రకటించింది.

ముఖ్యంగా గుర్తించదగిన విద్యార్థులలో కెక నిఖిల్ సాయికి ఏఐఆర్ 297, కునాల్ మందానాకుఏఐఆర్ 479, రుత్విక్ జోషికి ఏఐఆర్ 557, తేజేశ్వర్ కృష్ణమూర్తికి 620, హమ్ నిసార్ బాషాకు ఏఐఆర్ 686 వచ్చినవి.

ఆకాష్ చీఫ్ అకాడెమిక్ అండ్ బిజినెస్ హెడ్ మిస్టర్ ధీరజ్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ, నీట్ యుజీ 2025లో మా విద్యార్థులు చూపిన అసాధారణ ప్రతిభ పట్ల మేము చాలా గర్వపడుతున్నాము. దేశమంతటా వేలాది మంది విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొంటున్న సందర్భంలో, ఈ స్థాయిలో మార్కులు సాధించడం చాలా గొప్ప విషయం. ఇది విద్యార్థుల కృషికి, వారి తల్లిదండ్రుల మద్దతుకు, అలాగే మా అకాడెమిక్ బృందం కట్టుబాటుకు నిదర్శనం. వీరి వైద్య జీవితం విజయవంతంగా సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము," అని తెలిపారు.

## ప్రైడ్ @ గోద్రేజ్ 2025




గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూప్‌లో దశాబ్ద కాలంగా సాగుతున్న సాంస్కృతిక చేరిక ప్రాజెక్టుపై ఈ సంవత్సరం, ప్రైడ్ఏగోద్రేజ్ నిర్మించబడింది. ఇది నిజమైన క్వీర్ కథ చెప్పడం, వ్యవస్థాపక స్ఫూర్తి , కళాత్మక వ్యక్తీకరణ కోసం అర్థవంతమైన వేదికను సృష్టించడానికి ఉద్దేశించబడింది. ఈ గ్రూప్ ఇటీవల గోద్రేజ్ క్యాపిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మనీష్ షా నేతృత్వంలో దాని ప్రధాన కార్యాలయం గోద్రేజ్ వన్‌లో ఒక శక్తివంతమైన ప్రైడ్ మార్చ్‌ను నిర్వహించింది. సంస్థ లోపలి సీనియర్ నాయకులు ఈ మార్చ్ లో చేరారు. ఈ మార్చ్ భారతదేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా గోద్రేజ్ యొక్క క్వీర్ ఉద్యోగులు, వారి మిత్ర సంస్థలతో సహా కమ్యూనిటీతో సంఘీభావానికి శక్తివంతమైన ప్రదర్శనగా నిలిచింది. ప్రైడ్ఏగోద్రేజ్ 2025 కార్యక్రమం పిచ్ బజార్‌తో ప్రారంభమైంది. ఇక్కడ డజనుకు పైగా ప్రచురించబడని క్వీర్ రచయితలు ప్రచురణకర్తలు మరియు మీడియా నిపుణులతో కనెక్ట్ అయ్యారు. సమాంతరంగా, క్వీర్ బజార్‌లో క్వీర్ యాజమాన్యంలోని చిన్న వ్యాపారాల ఉత్పత్తులను ప్రదర్శించారు. ప్రైడ్ఏగోద్రేజ్ 2025 లో ప్రత్యేక ఆకర్షణగా 'క్వీర్ డైరెక్షన్స్'ను విడుదల చేయటం. వెస్ట్‌ల్యాండ్ బుక్స్‌తో కలిసి చేసిన మార్గదర్శక ప్రచురణ ఇది. "ఈ వేడుక గురించి తనను ఎక్కువగా ఉత్తేజపరిచేది ఏమిటంటే, తాము ఇంద్రధనస్సు జెండాలకు మించి నిజమైన అవకాశాలను సృష్టించడానికి ఎలా ముందుకు వచ్చామన్నది " అని గోద్రేజ్ డీఈఐ ల్యాబ్ హెడ్ మరియు క్వీరిస్తాన్ రచయిత పర్మేష్ షహాని అన్నారు. "క్వీర్ రచయితలు తమ కథలను పరిశ్రమ నిపుణులకు అందించడానికి తగినంత నమ్మకంగా ఉన్నప్పుడు, చిన్న క్వీర్ వ్యాపారాలు తమ నైపుణ్యం ప్రదర్శించడానికి ఒక వేదికను పొందినప్పుడు, సమ్మిళితత అనే భావన పని చేస్తుందని మీకు తెలుస్తుంది. మేము వైవిధ్యం గురించి మాత్రమే మాట్లాడటం లేదుబీ క్వీర్ స్వరాలు వృద్ధి చెందడానికి మేము చురుకుగా మార్గాలను సృష్టిస్తున్నాము" అని అన్నారు.

## మళ్లీ పెరిగిన గోల్డ్ రేట్స్



గోల్డ్ లవర్స్‌కు మళ్లీ ధరలు షాకిస్తున్నాయి. నిన్నామొన్నటి దాకా ధరలు అటు.. ఇటుగా ఊగిసలాడుతూ ఉండేవి. ఇప్పుడు పరిస్థితులు మారాయి. పశ్చిమాసియాలో చోటుచేసుకున్న ఉద్రిక్తతల నేపథ్యంలో మళ్లీ బంగారం ధరలు ఆకాశన్నంటుతున్నాయి. గత మూడు రోజులుగా పసిడి ధర లక్షకు పైగా కొనసాగింది. దీంతో కొనుగోలుదారులు బెంబేలెత్తిపోయారు. తాజాగా ఆ ధరలు మరింత ఎగబాకాయి. నేడు 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధరపై రూ.250 పెరగగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.280 పెరిగింది. దీంతో శనివారం బులియన్ మార్కెట్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.93, 200 కాగా 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1, 01, 680గా ట్రేడ్ అవుతోంది. ఇక వెండి ధర మాత్రం యధావిధిగాగా కొనసాగుతోంది. శుక్రవారం ఉన్న ధరే శనివారం కొనసాగుతోంది. ఈరోజు బులియన్ మార్కెట్‌లో కిలో వెండి రూ.1,10,000గా నమోదైంది.

## కలసి పనిచేయనున్న వోల్వో కార్స్ హెచ్ సిఎల్ టెక్




ప్రముఖ ప్రపంచ సాంకేతిక సంస్థ అయిన హెచ్ సిఎల్ టెక్ వోల్వో కార్స్ ఇంజనీరింగ్ సేవల కోసం హెచ్ సిఎల్ టెక్‌ను తన వ్యూహాత్మక సరఫరాదారులలో ఒకటిగా ఎంచుకున్నట్లు ఈ ప్రకటించింది.

"దాని పరివర్తన ప్రయాణంలో ఇంత కీలకమైన సమయంలో వోల్వో కార్స్‌తో మా సంబంధాన్ని విస్తృతం చేసుకోవడం మాకు గర్వంగా ఉంది" అని యూరప్‌లోని హెచ్ సిఎల్ టెక్ కార్పొరేట్ తయారీ మరియు అనుబంధ పరిశ్రమల వైస్ ప్రెసిడెంట్ పంకజ్ టాగ్రా అన్నారు. హెచ్ సిఎల్ టెక్‌తదుపరి తరం ఆటోమోటివ్ ఇంజనీరింగ్‌లో గణనీయంగా పెట్టుబడి పెడుతోంది. ఈ వ్యూహాత్మక నిశ్చితార్థం రేపటి చలనశీలతను రూపొందించడంలో సహాయపడే అధిక పనితీరు, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ఇంజనీరింగ్ పరిష్కారాలను అందించడంలో మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది." మరింత మంది కార్యనిర్వాహకులు చలనశీలత యొక్క భవిష్యత్తును అన్‌లాక్ చేయడంలో సహాయపడే దాని పరిష్కారాల సామర్థ్యాన్ని గుర్తిస్తున్నందున, ప్రపంచ ఆటోమోటివ్ నాయకులకు ఎంపిక చేసుకునే వ్యూహాత్మక ఇంజనీరింగ్ భాగస్వామిగా స్థానాన్ని ఈ భాగస్వామ్యం సుస్థిరం చేస్తుందని టాగ్రా జోడించారు.



## ఆడిట్ నిర్వహణకు ఎయిరిండియా బోర్డు ఆదేశం

న్యూఢిల్లీ : గుజరాత్లోని అహ్మదాబాద్లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై యావత్ ప్రపంచం దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఎయిరిండియా బోర్డు అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. తమ అన్ని విమానాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. విమాన ప్రమాదంలో 274 మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో అంతర్గత ఆడిట్ నిర్వహించాలని ఎయిరిండియా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. విమానాల కండీషన్, వాటి నిర్వహణ పద్ధతులు, ఇలా వివిధ శాఖలపై సమీక్ష కూడా చేయించడంపై ఎయిరిండియా ఛైర్మన్, సీఈవో సిద్ధమయ్యారు. భద్రతా ఆడిట్ నిర్వహణకు ఎయిరిండియా బోర్డును ఆదేశించారని తెలుస్తోంది. అంతేకాకుండా ఈ ఘటనపై మరో విచారణ చేపట్టనుంది. ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపరచడం, వారిని సమగ్ర శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించడంపై దృష్టి పెట్టింది. విమాన ప్రమాదంపై అన్ని

### తమ విమానాల్లో సమగ్ర తనిఖీలకు నిర్ణయం

దర్యాప్తు సంస్థలకు సహకరిస్తామని ఎయిరిండియా పేర్కొంది. కాగా.. అహ్మదాబాద్లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 విమానం ఇటీవల కూలిపోయిన సంగతి తెలిసిందే. రన్వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. ఈ ప్రమాదంలో 274 మంది మృతి చెందారు. అయితే.. ఈ ప్రమాదంపై స్వయంగా దర్యాప్తు చేపట్టేందుకు ఎయిరిండియా సిద్ధమైంది. ఇలాంటి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర తనిఖీలు చేపడుతోంది.

# జీ-7 సదస్సుకు ప్రధాని మోడీ

- మూడు దేశాలకు వెళ్తున్న ప్రధాని మోడీ
- సిందూర్ తర్వాత తొలి విదేశీ పర్యటన...
- కెనడా, సైప్రస్, క్రొయేషియాలో వెళ్లనున్న మోడీ..
- 20 ఏళ్ల తర్వాత సైప్రస్లో భారత ప్రధాని పర్యటన

న్యూఢిల్లీ : పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారిగా ప్రధాని నరేంద్రమోడీ విదేశీ పర్యటనకు వెళ్తున్నారు. వచ్చే వారం కెనడాలో జరగబోయే జీ-7 సదస్సుకు ప్రధాని హాజరు కానున్నారు. ఈ విషయాన్ని విదేశాంగ మంత్రిత్వ శాఖ శనివారం తెలిపింది. కెనడా ప్రధాని మార్క్ కార్నీ స్వయంగా మోడీకి ఫోన్ చేసి ఆహ్వానించారు. ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య తర్వాత కెనడా-భారత్ మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ పరిణామాల తర్వాత తొలిసారి ప్రధాని మోడీ కెనడా వెళ్తున్నారు. ప్రధాని మోడీ కెనడా పర్యటనలో ఎలాంటి మార్పు లేదని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. సదస్సులో పాల్గొనాలని మోడీ నిర్ణయించుకున్నట్లు తెలిపాయి. సదస్సుకు ప్రధాని ఢిల్లీ నుంచి బయలు దేరి వెళ్తారని తెలిపాయి. ప్రస్తుతం ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల మధ్య భీకర యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో జీ7 సదస్సు కీలకంగా మారింది. సదస్సులో ఇరుదేశాల వివాదంపై ప్రధాని చర్చించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. చర్చల ద్వారా వివాదానికి పరిష్కారం చూపాలని మోడీ కోరనున్నట్లు సమాచారం. ఇటీవల పాకిస్థాన్పై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గురించి ప్రపంచ నాయకులతో ప్రధాని మోడీ చర్చించనున్నట్లు తెలిసింది. కెనడాతో పాటు ప్రధాని మోడీ సైప్రస్, క్రొయేషియా దేశాల్లో కూడా పర్యటిస్తారు. జూన్ 16-17 తేదీల్లో కెనడాలోని కననాస్కిస్లో జరిగే జీ-7 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు. ఈ శిఖరాగ్ర సమావేశంలో, ఇంధన భద్రత, సాంకేతికత మరియు ఆవిష్కరణలతో సహా కీలకమైన ప్రపంచ సమస్యలపై భారతదేశం యొక్క వైఖరిని ప్రధాన మంత్రి భారత వైఖరి తెలియచేస్తారని మంత్రిత్వ శాఖ వెల్లడించింది. జూన్ 15 నుంచి 16 వరకు మోడీ సైప్రస్ పర్యటనలో ఉంటారు. ఆ తర్వాత 16-17 వరకు జీ-7 సమావేశంలో పాల్గొంటారు. సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలైడ్స్ ఆహ్వానం మేరకు ప్రధాని మోడీ జూన్ 15,16 తేదీల్లో పర్యటన చేయనున్నారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత అక్కడ పర్యటించనున్న మొదటి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీయే కావడం విశేషం. అక్కడ వ్యాపారవేత్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించనున్నారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడం, మధ్యధరా ప్రాంతంలో సంబంధాలు పెంచుకోవడం, యూరోపియన్ యూనియన్లతో సంబంధాలు మరింత పటిష్టం చేసేలా భారత్, సైప్రస్ మధ్య ఒప్పందాలు జరగనున్నాయి. ఆ తర్వాత అక్కడి నుంచి మోదీ నేరుగా కెనడా వెళ్తారు. జూన్ 16,17న ఆయన అక్కడ జరగనున్న జీ7 సదస్సుకు హాజరుకానున్నారు. అయితే జీ7 సదస్సులో ప్రధాని మోడీ పాల్గొనడం ఇది ఆరోసారి. జీ7 దేశాల్లోని అంతర్జాతీయ సంస్థల అధినేతలతో సాంకేతికత, ఆవిష్కరణలు, ఇంధన భద్రత, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనుసంధానం,



ఇతర కీలక అంతర్జాతీయ సమస్యల గురించి చర్చలు నిర్వహించనున్నారు. ఇక తిరుగు ప్రయాణంలో భాగంగా జూన్ 18న మోదీ ఐరోపాలోని క్రొయేషియాకు వెళ్తారు. అయితే క్రొయేషియాలో ప్రధాని పర్యటించడం ఇదే మొదటిసారి.

### అక్రమ వలసదారుల అరెస్టుపై

# వెనక్కి తగ్గిన ట్రంప్



వాషింగ్టన్ : అక్రమ వలసదారులను వలస సేవలు, సుంకాల విభాగం (ఐస్) అధికారులు అరెస్టు చేయడానికి వ్యతిరేకంగా అమెరికాలోని లాస్ ఏంజెలెస్లో పెద్దఎత్తున నిరసనలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా ఈ అరెస్టుల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాస్త వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. వలసదారులు ఎక్కువగా పనిచేస్తున్న ఈ ప్రాంతంలో వ్యాపార కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా త్వరలోనే ఓ ఉత్తర్వును జారీ చేస్తానని ట్రంప్ ఇటీవల పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో లాస్ఏంజెలెస్ ప్రాంతంలోని వ్యవసాయ పరిశ్రమలు, హోటళ్లు, రెస్టరంట్లలో సోదాలు నిలిపివేయాలని ఆయన ఆదేశించినట్లు తెలుస్తోంది. ఈమేరకు పలు మీడియాల్లో కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇమిగ్రేషన్ మరియు కస్టమ్స్ ఎన్ఫోర్స్మెంట్లోని ఓ సీనియర్ అధికారి కూడా వ్యవసాయ పరిశ్రమలు, హోటళ్లలో తనిఖీలను వెంటనే ఆపేయాలని స్థానిక అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అధికార ప్రకటన వెలువడలేదు. అక్రమ వలసదారులను అరెస్టు చేసేందుకు ఐసీఈ అధికారులు గత శుక్రవారం లాస్ ఏంజెలెస్లోని డౌన్టౌన్లో సోదాలు ప్రారంభించడంతో ఈ నిరసనలు ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత అవి దేశమంతటా విస్తరించాయి. ఈక్రమంలో లాస్ఏంజెలెస్లో ట్రంప్ భారీస్థాయిలో నేషనల్ గార్డ్లను మోహరించారు. దీంతో ఉద్రిక్తతలు మరింత తీవ్రతరమయ్యాయి. ఈ నేపథ్యంలో నిరసనకారులను అడ్డుకునేందుకు మరో 2వేల మంది నేషనల్ గార్డులను మోహరించాలని ట్రంప్ ఆదేశాలు జారీ చేశారు. ఈ చర్యను కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్, లాస్ ఏంజెలెస్ మేయర్ కరెన్ బాస్తోపాటు స్థానిక పోలీసు అధికారులు వ్యతిరేకించారు. గవిన్ దీనిపై ఫెడరల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. అధ్యక్షుడి ఆదేశాలు చెల్లవని న్యాయస్థానం తేల్చిచెప్పింది.

### బ్లాక్ బాక్స్ విశ్లేషణ తర్వాత అన్ని

# విషయాలు తెలుస్తాయ్

- కేంద్ర హెూంశాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో మరో కమిటీ ఏర్పాటు
- 3 నెలల్లో నివేదిక ఇస్తుందని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్నాయుడు వెల్లడి

న్యూఢిల్లీ అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనను కేంద్రప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్నాయుడు తెలిపారు. ప్రమాద ఘటనపై దర్యాప్తునకు ఐదుగురు సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అవసరమైతే మరికొంతమంది సభ్యులనూ చేరుస్తామన్నారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్లాక్ బాక్స్ విశ్లేషణ తర్వాత అన్ని విషయాలు తెలుస్తాయని మంత్రి పేర్కొన్నారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో మరో కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వివిధ రంగాల నిపుణులతో ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ 3 నెలల్లో నివేదిక ఇస్తుందని వెల్లడించారు.

# ఇజ్రాయల్ ఇరాన్ మధ్య ముదిరిన సంఘర్షణ..

- క్షిపణులతో విరుచుకుపడిన ఇరు దేశాలు..
- టెల్ అవీవ్ లక్ష్యంగా ఇరాన్ మిస్సైల్ ఎటాక్..

గాజా : ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. రెండు దేశాలు కూడా క్షిపణులతో విరుచుకుపడుతున్నాయి. శుక్రవారం తెల్లవారుజాము ఇజ్రాయిల్ ఇరాన్ అణు కేంద్రాలను, కీలక శాస్త్రవేత్తలు, అధికారులను టార్గెట్ చేస్తూ దాడులు చేసింది. దీనికి ప్రతీకారంగా శనివారం, ఇజ్రాయిల్ అతిపెద్ద నగరం టెల్ అవీవ్పై ఇరాన్ క్షిపణి దాడులు చేసింది. టెల్ అవీవ్తో పాటు రాజధాని జెరూసలెంలో కూడా పేలుళ్లు జరిగాయి. మరోవైపు, 24 గంటల్లోనే ఇజ్రాయిల్ మరోసారి ఇరాన్పై భీకర దాడి చేసింది. ఇజ్రాయిల్ పై దాడులకు ఇరాన్ ఆపరేషన్ ట్రూ ప్రామిస్గా పేరు పెట్టింది. టెల్ అవీవ్పై జరిగిన తర్వాత ఒక వ్యక్తి మరణించగా, దాదాపుగా 34 మంది గాయపడినట్లు ఇజ్రాయిల్ అధికారులు తెలిపారు. దీనికి ప్రతిస్పందనగా ఇజ్రాయిల్ ఆపరేషన్ రైజింగ్ సన్ కింద ఇరాన్పై దాడులు ప్రారంభించింది, ఇందులో కనీసం 78 మంది మరణించారు, 320 మందికి పైగా గాయపడ్డారు. ఇరాన్ అణ్వాయుధాన్ని అభివృద్ధి చేయకుండా నిరోధించే లక్ష్యంతో ఇజ్రాయెల్ శుక్రవారం అతిపెద్ద దాడిని ప్రారంభించింది. శనివారం తెల్లవారుజామున ఇరాన్, ఇజ్రాయిల్ వైమానిక, క్షిపణి దాడులకు దిగాయి. స్థానిక మీడియా నివేదికల ప్రకారం.. ఇరాన్ కీలకమైన వైమానిక స్థావరమైన మెహ్రాబాద్ ఎయిర్ పోర్టుపై ఇజ్రాయిల్ ప్రొజెక్టైల్ దాడి చేసింది. ఈ దాడితో ఎయిర్ పోర్టు మంటల్లో చిక్కుకుంది. ఇరాన్ అణు కార్యక్రమాన్ని కూల్చేందుకు చర్యలు ఇప్పుడే ప్రారంభమైనట్లు ఇజ్రాయిల్ పీఎం బెంజమిన్ నెతన్యాహూ అన్నారు. ఇరాన్ ప్రజల్ని పేదరికంలో ముంచెత్తిన హంతక ఇస్లామిక్ పాలనపై దాడిగా అభివర్ణించారు. మరోవైపు, ఇజ్రాయిల్ని దారుణంగా దెబ్బతీస్తామని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హెచ్చరించారు.

ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో ఇరాన్ సాయుధ దళాలకు చెందిన వ్యక్తులు, శాస్త్రవేత్తలు మరణించారు. ఆర్మీ చీఫ్ జనరల్ మొహమ్మద్ బాఘేరి, పారామిలిటరీ రివల్యూషనరీ గార్డ్స్ నాయకత్వం వహించిన వ్యక్తి జనరల్ హోస్సేన్ సలామి, రివల్యూషనరీ గార్డ్ బాలిస్టిక్ క్షిపణి ప్రోగ్రాం అధిపతి జనరల్ అమీర్ అలీ హాజీజాదే హతమయ్యారు.

# దారికి వస్తున్న కెనడా..

- ఉగ్రవాదంపై ఇంటెలిజెన్స్ షేరింగ్కి భారత్తో ఒప్పందం..
- హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య తర్వాత సాధారణంగా మారుతున్న సంబంధాలు..



న్యూఢిల్లీ : కెనడా ఇప్పుడిప్పుడే దారికి వస్తోంది. గతంలో, జస్టిన్ ట్రూడో ప్రధానిగా ఉన్న సమయంలో ఖలిస్తానీ వేర్పాటువాదులకు మద్దతుగా నిలిచాడు. తన రాజకీయాల కోసం భారత్తో సంబంధాలను పణంగా పెట్టాడు. ప్రస్తుతం, మార్క్ కార్నీ ప్రధానిగా గెలిచిన తర్వాత భారత్తో కెనడా సంబంధాలు మెరుగుపడుతున్నాయి. జీ -7 సమావేశానికి ప్రధాని నరేంద్రమోడీని కెనడా ఆహ్వానించింది. స్వయంగా కెనడా ప్రధాని కార్నీ మోడీకి ఫోన్ చేశారు. ఇదిలా ఉంటే, రెండు దేశాలు అంతర్జాతీయ నేరాలు, తీవ్రవాదం పెరుగుతున్న ముప్పును ఎదుర్కోవడానికి సహకరించుకోవాలని అనుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే భారత్, కెనడాలు నిఘా సమాచారాన్ని పంచుకోవాలని ఒక ఒప్పందంపై సంతకాలు చేయబోతున్నాయి. రెండు దేశాలు అంతర్జాతీయ నేరాలు, ఉగ్రవాదం, తీవ్రవాద కార్యకలాపాలపై సహకరించుకునేందుకు సిద్ధమయ్యాయి. అయితే, ఈ ఒప్పందానికి సంబంధించిన పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది. జీ-7 సమావేశంలో భాగంగా , భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కెనడా ప్రధాన మంత్రి మార్క్ కార్నీ సమావేశమయ్యే అవకాశం ఉంది. ఈ ఒప్పందం భారత్కు దౌత్య విజయంగా చెప్పవచ్చు. కెనడా భారత వ్యతిరేకతకు కేంద్రంగా మారుతోంది. పలువురు నేరస్తులు, ముఖ్యంగా ఖలిస్తానీ వేర్పాటువాదులకు, ఉగ్రవాదులకు కేంద్రంగా ఉంది. ఈ నేపథ్యంలో రెండు దేశాల మధ్య ఈ ఒప్పందం కుదరడం కీలకం మారింది. కెనడా నుంచి భారత్లో ఖలిస్తానీ ఉగ్రవాదాన్ని, మాఫియాను నడువుతున్న వారి పట్ల కఠినంగా వ్యవహరించే అవకాశం ఉంది. 2023లో ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య తర్వాత రెండు దేశాల మధ్య సంబంధాలు ఉద్రిక్తంగా మారాయి. అప్పటి ప్రధాని జస్టిన్ ట్రూడో మాట్లాడుతూ.. ఈ హత్యలో భారత ప్రమేయం ఉందని ఆరోపించారు. అయితే, ఆయన ఆరోపణల్ని భారత్ తీవ్రంగా తప్పుపట్టింది. కెనడావి అసంబద్ధ, ప్రేరేపిత వ్యాఖ్యలుగా తిరస్కరించింది. దీని తర్వాత రెండు దేశాల మధ్య దౌత్యపరమైన వివాదం ఏర్పడింది. రెండు దేశాలు కూడా దౌత్య సిబ్బందిని తగ్గించుకున్నాయి.

# విమాన ప్రమాదంలో 274కు చేరిన మృతులు

అహ్మదాబాద్ : గుజరాత్లోని అహ్మదాబాద్లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మరణించిన వారి సంఖ్య పెరుగుతోంది. గురువారం మధ్యాహ్నం ఎయిరిండియా విమాన కుప్పకూలగా, మృతుల సంఖ్య 274కు చేరింది. ఈ మేరకు అధికారులు తాజాగా ప్రకటించారు. వారిలో 241 మంది విమానంలోని ప్రయాణికులతోపాటు సిబ్బంది ఉన్నారు. మెడికోల వసతి గృహ సముదాయంలో ఉన్న కొందరు మరణించినట్లు చెప్పారు.

**ఒక్కరు తప్ప అంతా సమాధి :** అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిరిండియా బోయింగ్ 787-8 డ్రీమ్ లైనర్ విమానం ప్రమాదానికి గురైంది. టేకాఫ్ అయిన కొంతసేపటికే ఎయిర్పోర్ట్ సమీపంలోని వైద్యులు, నర్సింగ్ సిబ్బంది వసతి సముదాయం వద్ద కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో విమానంలో 230 మంది ప్యాసింజర్లు, ఇద్దరు పైలట్లు, 12 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో విశ్వాస్ కుమార్ అనే ప్రయాణికుడు తప్ప అంతా మరణించారు.

**274కు చేరిన మృతుల సంఖ్య :** అయితే విమానం కూలగా, బీజే వైద్య కళాశాల మెడికోల వసతి గృహ సముదాయం దాదాపు ధ్వంసమైంది.

### ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేయనున్న కేంద్రం

అంతులో 24 మంది మరణించరాని అధికారులు చెప్పగా, ఇప్పుడు ఆ సంఖ్య 33రి చేరిందని అధికారులు శనివారం ఉదయం వెల్లడించారు. ఇప్పటి వరకు మొత్తం విమానం కూలిన ఘటనలో 274 మంది చనిపోయినట్లు ప్రకటించారు.

**మల్టీ డిసిప్లినరీ కమిటీ ఏర్పాటు :** మరోవైపు, విమాన ప్రమాదంపై మల్టీ డిసిప్లినరీ కమిటీని ఏర్పాటు చేయనుంది కేంద్ర పౌరవిమానయాన శాఖ. ఘటన ఎలా జరిగిందన్న దానిపై దర్యాప్తు జరిపేందుకు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. భవిష్యత్తులో ఇలాంటి గగనతల ప్రమాదాలు జరగకుండా కఠినమైన ఫ్రేమ్వర్క్ను కమిటీ ప్రతిపాదించనుందని తెలిపింది. కమిటీ స్వతంత్రంగా పనిచేయనుందని పేర్కొంది. ప్రస్తుతం ఘటనపై సంబంధిత అధికారుల సాంకేతిక దర్యాప్తు యథావిధిగా కొనసాగనుందని స్పష్టం చేసింది.

**ప్రమాద స్థలికి ఏఏఐబిఅధికారులు :** ఎయిరిండియా విమానం కూలిపోయిన ప్రదేశానికి ఎయిర్క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో అధికారులు



చేరుకున్నారు. ప్రమాదస్థలిని పరిశీలించారు. మరోవైపు క్రాష్ సైట్లో ఛిన్నాభిన్నమైన విమానం అవశేషాలను అధికారులు పరిశీలించారు.

# 34 రోజుల్లో 13 సార్లు ట్రంప్ నోట అదే మాట



- ట్రంప్ మధ్యవర్తిత్వం వ్యాఖ్యలపై మోదీ స్పందించరా
- మోడీజీ - మౌనం వీడాలంటూ అంటూ కాంగ్రెస్ విమర్శలు

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పించింది. భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణను తానే కుదిర్చానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటివరకు 13 సార్లు బహిరంగంగా బాకా (పదేపదే చెప్పడాన్ని ఉద్దేశిస్తూ) ఊదారని ఆరోపించింది. ట్రంప్ వ్యాఖ్యలపై ప్రధాని మోదీ ఎప్పుడు స్పందిస్తారని ప్రశ్నించింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

నేడు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు 79 ఏళ్లు నిండుతాయి. 2025 మే 10 నుంచి జూన్ 13 మధ్య 34 రోజుల్లో వాణిజ్య సుంకాల అస్త్రంతో భారత్, పాక్ లను దారికి తెచ్చానని ట్రంప్ ప్రచారం చేసుకుంటున్నారు. 3 వేర్వేరు దేశాల్లో 13 సార్లు పలు సందర్భాలలో ట్రంప్ తానే కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం చేశానని బహిరంగంగా చెప్పారు. ట్రంప్ రెండు దేశాలను సమానంగా ప్రశంసించారు. కాల్పుల విరమణపై ట్రంప్ వ్యాఖ్యలపై ప్రధాని మోదీ ఎప్పుడు స్పందిస్తారు. అని జైరాం రమేశ్ ఎక్స్ లో పోస్ట్ చేశారు. అలాగే భారత్ - పాక్ కాల్పుల విరమణకు తానే మధ్యవర్తిత్వం వహించానని ట్రంప్ చెప్పుకుంటున్న కోట్స్, మీడియా నివేదికలను తన ట్వీట్ కు జైరాం రమేశ్ జతచేశారు.

భారత్, పాక్ మధ్య యుద్ధాన్ని ఆపానని ట్రంప్ ఇప్పటివరకు 13 సార్లు చెప్పారని జైరాం రమేశ్ అన్నారు. అయినా ఈ వ్యాఖ్యలపై ప్రధాని మోదీ మౌనం వహిస్తున్నారని విమర్శించారు. అహ్మదాబాద్ విమాన దుర్ఘటనపై యావత్ భారత్ తీవ్ర బాధలో ఉండగా, యూఎస్ అధ్యక్షుడు ట్రంప్ మరోసారి భారత్, పాక్ కాల్పుల విరమణ విషయంలో తన వాదనలను కొనసాగించారని చెప్పారు. శుక్రవారం వాషింగ్టన్ డీసీలోని కెన్నెడీ సెంటర్ లో ట్రంప్ ఇదే తరహా వ్యాఖ్యలను చేసినా, మోదీ మౌనంగా ఉన్నారని ఎద్దేవా చేశారు.

భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు

పహల్గాం ఉగ్రవాద దాడి తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. మే 7న తెల్లవారుజామున పాక్, పీఓకేలోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై భారత్ ఖచ్చితమైన దాడులు చేసింది. మే 8, 9, 10 తేదీలలో పాక్ భారత సైనిక స్థావరాలపై దాడి చేయడానికి ప్రయత్నించింది. అయితే ఆ చర్యలను భారత్ తిప్పికొట్టింది. మే 10న ఇరుదేశాల డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ మధ్య జరిగిన చర్చల తర్వాత కాల్పుల విరమణకు అంగీకారం కుదిరింది. అయితే, వాణిజ్య సుంకాల అస్త్రంతో భారత్, పాక్ లను తానే దారికి తెచ్చానని ట్రంప్ పదే పదే చెబుతున్నారు. కాగా, భారత్, పాక్ ల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) స్థాయిలో చర్చలు జరుపుకొని కాల్పుల విరమణపై అవగాహనకు వచ్చాయని భారత ప్రభుత్వం చెబుతోంది. ఈ చర్చల్లో మూడో పక్షం మధ్యవర్తిత్వమేదీ లేదని అంటోంది.

కాగా, ఇటీవల భారత్ గురించి అమెరికా వైఖరిపై జైరాం రమేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా నుంచి భారత్ మూడు భారీ దౌత్యపరమైన ఎదురుదెబ్బలు ఎదుర్కొందని ఆరోపించారు. మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానం విఫలమైందని విమర్శించారు. ప్రధాని మోదీ విభజన రాజకీయాలు ఆడటంలో మాత్రమే ఆసక్తి చూపుతున్నారని, అమెరికా ఇటీవలి కాలంలో చేసిన ప్రకటనలపై తీవ్రమైన ఆలోచనలు అవసరమన్నారు. అలాగే అమెరికా సవాళ్లపై చర్చించేందుకు మోదీ తన మొండితనాన్ని పక్కన పెట్టి ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు, అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

మొదటి ఎదురుదెబ్బ- ఉగ్రవాదంపై తమ పోరాటంలో పాకిస్థాన్ అద్భుతమైన భాగస్వామి అని అమెరికా సెంట్రల్ కమాండ్ జనరల్ మైఖేల్ కురిల్లా ప్రకటన చేయడం. రెండోది- పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ను అమెరికా ఆర్మీడేకి ఆహ్వానించడం. మూడో ఎదురుదెబ్బ: అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి మరోసారి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదిర్చారని చెప్పడం. అమెరికా నుంచి ఈ మూడు ఎదురుదెబ్బలు భారత్కు తగిలాయి. అని జైరాం రమేశ్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

# భారతదేశ మ్యాప్ను తప్పుగా చూపిన ఇజ్రాయల్..

- పాక్లో జమ్మూ కాశ్మీర్, నేపాల్లో ఈశాన్య రాష్ట్రాలు..
- భారత్ను క్షమాపణలు కోరిన ఐడీఎఫ్..




ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య తీవ్ర సంఘర్షణ జరుగుతోంది. ఇరాన్ అణు కార్యక్రమాలే లక్ష్యంగా శుక్రవారం ఇజ్రాయిల్ దాడులు ప్రారంభించింది. దీనికి ప్రతీకారంగా ఇజ్రాయిల్ లోని అతిపెద్ద నగరమైన టెల్ అవీవ్ని ఇరాన్ క్షిపణులతో టార్గెట్ చేసింది. అయితే, ఇప్పుడు ఇజ్రాయిల్ పొరపాటున చేసిన పనికి భారతదేశానికి క్షమాపణలు చెప్పింది. భారతదేశ పటాన్ని ఇజ్రాయిల్ తప్పుగా చూపించింది. జమ్మూ కాశ్మీర్ ని పాకిస్తాన్లో భాగంగా, ఈశాన్య రాష్ట్రాలు నేపాల్లో భాగంగా చూపించింది.

ఇరాన్ క్షిపణుల పరిధిని వివరించే క్రమంలో ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్సెస్ భారతదేశ మ్యాప్ని తప్పుగా చూపించింది. ఐడిఎఫ్ శుక్రవారం మ్యాప్ను పోస్ట్ చేసింది, ఇరాన్ ప్రపంచ ముప్పు, ఇజ్రాయెల్ అంతిమ లక్ష్యం కాదు, ఇది ప్రారంభం మాత్రమే అని పేర్కొంది. మాకు చర్య తీసుకోవడం తప్ప వేరే మార్గం లేదు అని అది సైనిక దాడిని ప్రస్తావిస్తూ జోడించింది. మ్యాప్లో భారతదేశాన్ని కూడా ఇరాన్ క్షిపణి పరిధిలో చేర్చారు. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య పెరుగుతున్న సైనిక వివాదం మధ్య విడుదల చేసిన మ్యాప్పై భారతదేశం నుండి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. సోషల్ మీడియాలో ఇజ్రాయిల్ తీరుపై నెటిజన్లు మండిపడ్డారు. అయితే, ఈ తప్పుపై ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్సెస్(ఐడీఎఫ్) క్షమాపణలు తెలిపింది. ఈ మ్యాప్ సరిహద్దులను ఖచ్చితంగా వర్ణించడంలో విఫలమైందని, ఈ చిత్రం వల్ల జరిగిన ఏదైనా నేరానికి మేము క్షమాపణలు కోరుతున్నాము అని చెప్పింది. ఇజ్రాయిల్ పోస్ట్ చేసిన మ్యాప్ ప్రకారం, భారత్, రష్యా, చైనా సహా 15 దేశాలు ఇరాన్ క్షిపణి పరిధిలోకి వస్తున్నాయి.

# ఇరాన్పై ఇజ్రాయెల్ భీకర దాడులు

### తాజా దాడుల్లో 78 మంది మృతి

గాజాః ఇరాన్పై ఇజ్రాయెల్ భీకర దాడులు చేస్తోంది. 24 గంటల్లో వరుసగా రెండు సార్లు దాడులకు పాల్పడింది. శుక్రవారం జరిపిన దాడుల్లో ఇరాన్ కీలక నేతలంతా హతమయ్యారు. ఇక తాజాగా శనివారం మరొకసారి ఇజ్రాయెల్ దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో 78 మంది మృతిచెందారని ఇరాన్ ఐక్యరాజ్యసమితి రాయబారి అమీర్ సయీద్ తెలిపారు. 320 మందికి పైగా గాయపడ్డారని పేర్కొన్నారు. మృతుల్లో ఎక్కువ మంది పౌరులు, మహిళలు, చిన్న పిల్లలు ఉన్నారని చెప్పారు. ఇజ్రాయెల్.. ఇరాన్లోని సైనిక ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తోందని తెలిపారు. ఇజ్రాయెల్ శుక్రవారం ఇరాన్పై ఆపరేషన్ రైజింగ్ లయన్ ప్రారంభించింది. కేవలం ఇరాన్ అణు స్థావరాలే లక్ష్యంగా దాడులు చేసింది. దీంతో అణు శాస్త్రవేత్తల సహా ఇరాన్ కీలక నేతలంతా చనిపోయారు. ఇరాన్ అణు కార్యక్రమంపై ఇజ్రాయెల్ పలుమార్లు ఆందోళన వ్యక్తం చేసింది. ఇరాన్.. అణు కార్యక్రమంతో టెల్ అవీవ్ భద్రతకు ప్రత్యక్ష ముప్పు కలిగిస్తుందని పేర్కొంది. ఇదిలా ఉంటే ఇరాన్ కూడా ఇజ్రాయెల్పై ప్రతి దాడులు ప్రారంభించింది. మొదటి దాడికి ప్రతీకారంగా 100 డ్రోన్లు ప్రయోగించింది. వీటిని ఇజ్రాయెల్ గాల్లోనే తిప్పికొట్టింది. తాజాగా రెండో దాడికి ప్రతీకారంగా ఇరాన్ క్షిపణులు ప్రయోగించింది. నివాసాల సమీపంలో పడడంతో 10 మంది గాయపడ్డారు. ఇక వీటిని కూడా ఐడీఎఫ్ ఎదుర్కొంది. ట్రంప్ స్పందన.. : ఇక ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. అమెరికా.. ఇజ్రాయెల్కు చాలా దగ్గరగా ఉందని.. ఇప్పటి వరకు ఇజ్రాయెల్ నెంబర్ వన్ మిత్రదేశం అని పేర్కొన్నారు. అణు ఒప్పందం కుదుర్చుకోని ఇరాన్పై ఇజ్రాయెల్ దాడులు సరైనవే.. న్యూక్లియర్ డీల్ కోసం ఇరాన్కు 60 రోజుల సమయం ఇచ్చాం.. న్యూక్లియర్ డీల్పై సంతకం చేయకుంటే ఇజ్రాయెల్ చేతిలో ఇరాన్ నాశనం కావడం ఖాయమని డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. అణు ఒప్పందం గురించి ఇరాన్కు దాదాపు 60 రోజులు సమయం ఇచ్చాం.. ఈరోజు 61వ రోజు.. ఇరాన్కు దౌత్యం.. సంభాషణల ద్వారా తగినంత సమయం ఇచ్చామని.. అయినా కూడా పట్టించుకోలేదని రాయిటర్స్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ అన్నారు. ఇజ్రాయెల్ దాడి చేస్తానంటే మొదట్లో ఆపామని.. కానీ ఇరాన్ తన పరిధి దాటడంతో కష్టాలు కొని తెచ్చుకుందని అభిప్రాయపడ్డారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చెలరేగడం గురించి తనకు ఎలాంటి ఆందోళన లేదని



వ్యాఖ్యానించారు. ఇరాన్తో అణు చర్చలను ముందుకు తీసుకెళ్లేందుకు తాను ఇంకా సమయం ఇస్తున్నట్లు చెప్పారు. ఆదివారం ఒమన్లో జరగనున్న చర్చలకు వాషింగ్టన్ ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇజ్రాయెల్ దాడి తర్వాత ఇరాన్ చర్చల్లో పాల్గొంటుందనే విషయం తనకు సందేహంగానే ఉందన్నారు. అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్ జూన్ 15న ఇరాన్ ప్రతినిధి బృందాన్ని కలవనున్నట్లు పేర్కొన్నారు. అయినా ఇప్పటికైనా సమయం మించి పోలేదని.. ఇంకా ఆలస్యం కాకముందే ఇరాన్ ఒప్పందం చేసుకుంటే మంచిది అని హితవు పలికారు. ఇరాన్ ప్రతిదాడుల గురించి స్పందిస్తూ.. ఏం జరుగుతుందో చూద్దాం అంటూ వ్యాఖ్యానించారు.

# ఖమేనీ నివాస సమీపంలో వైమానిక దాడులు..!



గాజా : ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య నెలకొన్న భీకర యుద్ధంతో పశ్చిమాసియా భగ్గుమంది. మిలిటరీ స్థావరాలే లక్ష్యంగా శుక్రవారం రాత్రి ఇరుదేశాలు పరస్పర దాడులకు దిగాయి. ఈక్రమంలో ఓ అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ నివాస సమీపంలోనూ వైమానిక దాడులు జరిగినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్గా మారాయి. టెహ్రాన్లోని మోనిరియాలో ఈ వైమానిక దాడులు జరిగాయి. అక్కడే ఖమేనీ నివాసంతో పాటు ఇరాన్ అధ్యక్ష కార్యాలయం ఉంది. ఈ క్రమంలోనే అక్కడ దాడులు చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. స్థానిక మీడియా దీనికి సంబంధించిన వీడియోను విడుదల చేసింది.

**మిలిటరీ చీఫ్గా అమీర్ హతామీ.. :** ఇదిలాఉండగా.. ఇరాన్ మిలిటరీ చీఫ్గా అమీర్ హతామీని నియమించినట్లు ఖమేనీ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ () జరిపిన వైమానిక దాడుల్లో ఇరాన్ మిలిటరీ చీఫ్ మహమ్మద్ బాఘేరి మృతిచెందిన విషయం తెలిసిందే. 2013 నుంచి 2023 వరకు హతామీ దేశ రక్షణ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరుతో గురువారం అర్ధరాత్రి నుంచి ఇరాన్పై ఇజ్రాయెల్ పెద్దఎత్తున దాడులకు దిగింది. ఇరాన్లోని అణు, సైనిక స్థావరాలు, సైనిక ఉన్నతాధికారులే లక్ష్యంగా వందల క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది. ఈ దాడిలో టెహ్రాన్ పలు కీలకమైన మిలిటరీ అధికారులను, అణుశాస్త్రవేత్తలను కోల్పోయింది. దీనికి టెహ్రాన్ ప్రతిదాడులను కూడా చేసింది. టెల్అవీవ్ చేసిన దాడుల్లో 78 మంది ఇరాన్ పౌరులు మృతి చెందగా.. 329 మంది గాయపడ్డారు.



## ప్రజాస్వామ్యంలో ఎన్నికలే కీలకం : మాజీ ఎంపీ బూర నర్సయ్య

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రజాస్వామ్యంలో ఎన్నికలు కీలకం. అవి అసెంబ్లీ అయినా కావొచ్చు, పార్లమెంట్ అయినా కావొచ్చు, స్థానిక సంస్థలైన సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికలైనా కావొచ్చు. ప్రతి స్థాయిలో ఈ ఎన్నికలు సమయానికి అనుగుణంగా జరగాలి. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో భువనగిరి మాజీ ఎంపీ డా. బూర నర్సయ్య గౌడ్ మాట్లాడారు. కాని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదావు 18 నెలలు గడిచినా, ఇప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలపై స్పష్టత లేదు. రాష్ట్రంలో 12,769 మంది సర్పంచుల పదవీకాలం 2024 జనవరి 31న ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా 5,717 మంది ఎంపీటీసీల పదవీకాలం 2024 మే నెలలో ముగిసింది. ఇప్పటికీ ఈ స్థానాల్లో ఎన్నికలు జరగలేదు. 538 మంది జెడ్పీటీసీలు, ఎంపీపీలు, జెడ్పీ చైర్ పర్సన్ల పదవీకాలం కూడా పూర్తయ్యి సంవత్సరం దాటిపోయింది. రాష్ట్రంలోని 130 మున్సిపాలిటీలలో 128 మున్సిపాలిటీల పదవీకాలం పూర్తి ఆరు నెలలు గడిచింది. అయినా ఇప్పటికీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కాలేదు. స్థానిక సంస్థల ఎన్నికలు అనేవి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-, 243-యు, 243-జెడ్ఏ అది ప్రగతి నగర్ పరిధిలో ఉన్నాయి. ఈ ఎన్నికల నిర్వహణ పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత మరియు స్టేట్ ఎలక్షన్ కమిషన్ అధీనంలో ఉంటుంది. కేంద్ర ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణతో సంబంధం లేదు. ఇది పూర్తిగా రాష్ట్ర పరిధిలో ఉన్న అంశం. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు లేట్ కావడం వల్ల తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతోంది. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు వంటి లోకల్ బాడీలకు అభివృద్ధి నిధులు ప్రధానంగా కేంద్ర ఫైనాన్స్ కమిషన్ ద్వారా వస్తాయి. ప్రస్తుతం 15వ ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రానికి రావలసిన రూ. 1514 కోట్లు నిధులు ఎన్నికలు జరగకపోవడం వల్ల నిలిచిపోయాయి. రాష్ట్ర ప్రజలు ఈ నష్టాన్ని భరించాల్సి వస్తోంది. అంతేకాక, గతంలో 14వ ఆర్థిక సంఘం కింద రావలసిన రూ. 800 కోట్ల బకాయిలు కూడా పెండింగ్లో ఉన్నాయి. ఇవి కూడా ఎన్నికల నిర్వహణ లేకపోవడం వల్ల విడుదల కాలేదు. ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టంగా సూచిస్తోంది.

# చంద్రబాబు ముందు జగన్ ఆటలు సాగవ్

- జగన్ కుట్రలు సాగనివ్వం
- మహిళల్ని అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయడం సిగ్గు చేటు
- జగన్‌కు కేజీకి..క్వింటాలుకు తేడా తెలియదు
- హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత మరోసారి నిప్పులు చెరిగారు. శనివారం నాడు అమరావతిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఉన్నంత వరకూ వైఎస్ జగన్ ఆటలు సాగవని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు ఎలాగైనా విఘాతం కలిగించాలని చూసే జగన్ కుట్రలు రాష్ట్రంలో సాగనివ్వబోమని ఆమె కుండ బద్దలు కొట్టారు. రాష్ట్రంలో మహిళలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని వివరించారు. దీనికి ఎవ్వరు విఘాతం కలిగించాలని చూసినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మహిళల్ని అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయాలనుకుంటున్న జగన్‌కు సిగ్గనిపించట్లేదా? అంటూ ఆమె సందేహం వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లా పొదిలిలో పోలీసులు తిరిగి ఎదురు రాళ్ల దాడి చేసి ఉంటే వైఎస్ జగన్ చుట్టూ ఎంత మంది మిగిలే వారో గుర్తుపెట్టుకోవాలంటూ వైసీపీ నేతలను మంత్రి అనిత హెచ్చరించారు. కేజీ పొగాకు ధర కూడా తెలియకుండా రైతుల పరామర్శకు వెళ్లిన జగన్ మానసిక పరిస్థితి అర్థం చేసుకోవచ్చంటూ ఈ సందర్భంగా హోంమంత్రి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. వులివెందులకు మాత్రమే పరిమితమైన ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్ రెడ్డని, ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని ఎద్దేవా చేశారు.

కూటమి ప్రభుత్వంలో మహిళలు, తల్లులు సంతోషంగా ఉండటాన్ని వైసీపీ జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు. ప్రతిపక్ష హోదా కూడా లేని ఓ విపక్ష పార్టీ కడుపు మంట చూస్తే నవ్వొస్తుందని ఎద్దేవా చేశారు. అమరావతి గురించి కొందరు వెధవలు చేసిన వ్యాఖ్యల్ని జగన్ సమర్థించటం సిగ్గు చేటు అంటూ వ్యాఖ్యానించారు. సాక్షి జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు నిర్దోషి అంటూ సుప్రీంకోర్టు ఎక్కడా నిర్ధారించలేదని గుర్తు చేశారు. ఎలాంటి టీవీ డిబేట్లు నిర్వహించకూడదని కొమ్మినేనికి సుప్రీంకోర్టు షరతులతో కూడిన బెయిల్ మాత్రమే మంజూరు చేసిందని సోదాహరణగా మంత్రి వంగలపూడి అనిత వివరించారు.

వైఎస్ జగన్, వైఎస్ భారతీతో క్షమాపణలు చెప్పించడానికి సమావేశం పెట్టుకోవాలంటూ వైసీపీ నేతలకు మంత్రి అనిత హితవు పలికారు. సాటి మహిళల్ని కించపరిస్తే ఆ అంశాన్ని సమర్థించుకోవడానికి వైసీపీ మహిళా నేతలు సమావేశం పెట్టుకోవడాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. వులివెందుల ఎమ్మెల్యేగా కూడా మిగలని పరిస్థితిని వైఎస్ జగన్ తెచ్చుకుంటున్నాడని జోస్యం చెప్పారు. తల్లికి వందనం నిధులపై మంత్రి లోకేశ్ విసిరిన ఛాలెంజ్ స్వీకరించే దమ్ము ఒక్కరికి కూడా లేకపోయిందంటూ వైసీపీ నేతలపై మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన శక్తి యాప్‌కు, గత ప్రభుత్వం తెచ్చిన బూటకపు దిశ యాప్‌కు పొంతనే లేదన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అభివృద్ధిని అడ్డుకోవచ్చనే కుట్రతో జగన్ కిందా మీద పడుతున్నారని విమర్శించారు.

రాజకీయ ముసుగులో ఉన్న నేరస్థుడు కాబట్టే ఏపీలో జరుగుతున్న అభివృద్ధి చూసి జగన్ ఓర్వలేకపోతున్నాడన్నారు. పోలీసులు మీద రాళ్లు విసిరితే మాకు బీపీలు రావా? అని ప్రశ్నించారు. మాకు బీపీలు వచ్చినా, చేసిన అవమానాలకు కడుపు మండినా సంయమనం పాటిస్తున్నామని మంత్రి వంగలపూడి అనిత చెప్పుకొచ్చారు. డైవర్షన్ పాలిటిక్స్‌ను జగన్ పేటెంట్ తీసుకున్నాడని ఎద్దేవా చేశారు. జగన్ తన నియోజకవర్గానికి వస్తే ఐదుగురు పిల్లల ఉన్న తల్లులకు తల్లికి వందనం నగదు పడిన వారిని చూపిస్తానని చెప్పారు. డీఎస్సీ నిలువుదల చేయటానికి సుప్రీంకోర్టు వరకూ వెళ్లి కుట్రలు చేయలేదా? అంటూ వైసీపీ నేతలపై హోంమంత్రి అనిత మండిపడ్డారు.

# బీసీలు రాజకీయ పార్టీలు స్థాపించాలి

- రాజ్యాధికారం సాధించాలి
- బీసీల పాలన తోటే అభివృద్ధి సాధ్యం : టీ చిరంజీవులు
- బీసీలు రాజకీయాలు నేర్వాలి : మాజీ ఐపీఎస్ పూర్ణచందర్ రావు
- చైతన్యంతో ముందుకు వెళ్లాలి : డాక్టర్ చెరుకు సుధాకర్
- నల్గొండ జిల్లా బీసీ సదస్సులో ప్రముఖుల పిలుపు
- విజయవంతంగా జరిగిన బీసీ సదస్సు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి; భారతదేశంలోని మిగతా రాష్ట్రాలను ఆదర్శంగా తీసుకొని బీసీలు రాజకీయ పార్టీలు స్థాపించి రాజ్యాధికారంలోకి రావాలని, రాజ్యాధికారమే నిజమైన ఆత్మగౌరవమని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్, మాజీ కలెక్టర్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు పిలుపునిచ్చారు. శనివారం నాడు బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం నల్గొండ శాఖ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని ప్రకాశం బజార్ లో గల టీఎన్జీవో భవన్ లో శ్రీకాంతాచారి ప్రాంగణం లో ' విద్యా ఉద్యోగాలు స్థానిక సంస్థలల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ' అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సదస్సు కు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీహార్ లో బీసీలైన యాదవులు కురుమలు రాజకీయ పార్టీలు స్థాపించి, తమిళనాడులో డీఎంకే ,ఉత్తరప్రదేశ్ లో సమాజ్వాది పార్టీ ద్వారా బీసీలు స్థాపించి రాజ్యాధికారం సాధించారని ఆయన చెప్పారు తమిళనాడులో బీసీలు పరిపాలిస్తుండడం వల్లనే ఆ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని తలసరి ఆదాయం అందరికీ సమానంగా పెరిగిందని తెలిపారు బీహార్లు జనతదళ్ ఆర్జెడీలు సుదీర్ఘంగా పరిపాలిస్తూ బీసీల ఆత్మగౌరవ బహుట ఎగురవేస్తున్నారని చెప్పారు. ఒక్క తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లలో తప్ప బీసీలు అన్నిచోట్ల అధికారంలో కొనసాగాలని ఆయన విపులంగా వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు తెలంగాణలో సాయుధ రైతాంగ పోరాటం నక్సల్ బరి పోరాటం తెలంగాణ ఉద్యమం జల్ జంగల్ జమీన్ పేరిట జరిగిన ఆదివాస ఉద్యమాలు జరిగాయని ఇకముందు బీసీ ఉద్యమం ఒక్కటే జరగాల్సి ఉందని ఆయన హితువు చెప్పారు. వెస్ట్ బెంగాల్లో బ్రాహ్మణుల పరిపాలన వల్ల ఆ రాష్ట్రంలో ఇప్పటివరకు అభివృద్ధి సాధించలేదని గుర్తు చేశారు. బ్రిటిష్ వారు పరిపాలించిన కాలంలో మనకు సమానత్వం సంప్రదాత్రత్వం పరిచయం చేసినప్పటికీ ఆత్మగౌరవం కోసం స్వపరిపాలన కోరుకున్నామని సందర్భంగా గుర్తు చేశారు. అగ్రకులాలు చేసే ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ బీసీల ఆత్మ అభిమాన ఉద్యమంలో వెనుకబడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ జనాభా ఉన్న రెడ్లు వెలుమలు కమ్మల నుంచి అధిక శాతం ఎమ్మెల్యేలు ఎన్నికవుతున్నారని అధిక జనాభా ఉన్న బీసీల నుంచి తక్కువ శాతం ఎమ్మెల్యేలు ఎన్నికవుతున్నారని లెక్కలతో సహా వివరించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలకు పోవాలని లేని పక్షంలో ఎన్నికల్లో యావత్ తెలంగాణ బీసీలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతారని చెప్పారు. ప్రజా ఉద్యమం ముందు ఎంతటి కఠినమైన సర్కార్ అయినా మెడలు వంచాల్సిందేనని తెలంగాణలో బీసీలు పోరాటం చేసి కుల గణన సాధించుకున్నారని అదే విధంగా 42% రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తారని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐపీఎస్ అధికారి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ బీసీలు రాజకీయ పరిజ్ఞానం పెంచుకొని రాజకీయ పార్టీల ద్వారా రాజ్యాధికారం సాధించాలని పిలుపునిచ్చారు. తెలుగు రాష్ట్రాల్లో తమిళనాడు పెరియార్ తరహాలు బిసి పోరాటాలు చేస్తామని చెప్పారు. బీసీలు రాజ్యాధికార పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మరో మాజీ ఐఏఎస్ అధికారి సొల్లేటి ప్రభాకర్ మాట్లాడుతూ బీసీలు ఉద్యమ చైతన్య తో దూసుకెళ్లాలని పోరాటాలు మరింత విస్తరింప చేయాలని సూచించారు. ప్రముఖ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్ మాట్లాడుతూ బీసీలు చైతన్యవంతం కావాలని బీసీలు చైతన్యవంతమవుతూ రాజకీయ పోరాటాలు విస్తరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షత బీసీ ఇంటలెక్షన్స్ ఫోరం కోర్ కమిటీ సభ్యులు పాలకూరి అశోక్ గౌడ్ వహించగా ఈ కార్యక్రమంలో కోరు కమిటీ సభ్యులు చామకూర రాజు, కెవి గౌడ్, చెన్నా శ్రీకాంత్ కొండల్ గౌడ్ అవ్వరు వేణులతో పాటు నల్గొండ జిల్లాకు సంబంధించిన ఉద్యోగ సంఘాల నేతలు పరశురాం యాదవ్, సమీర్ కుమార్, నకరికంటి కాశయ్య, పందుల సైదులు, రామరాజు, రాఘువేంద్ర కళాశాల శంకర్ గౌడ్, మల్లయ్య ముదిరాజ్, తాండ కృష్ణ కౌండిన్య తదితరులు పాల్గొన్నారు.





## కవిత ప్రకటనతో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల
# రహస్య ఒప్పందం బయటపడింది



తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎపిసోడ్ ఇప్పుడు రాజకీయాల్లో ఒక కొత్త చర్చకు దారితీసింది. బీజేపీతో బీఆర్ఎస్ కలవబోతుందనే కవిత ప్రకటనపై పలువురు రాజకీయ నేతలు స్పందిస్తున్నారు. తాజాగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు షాకింగ్ కామెంట్స్ చేశారు. కవిత ప్రకటనతో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మధ్య ఉన్న రహస్య ఒప్పందం బయటపడిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్ షర్మిల స్థితిగతులు ఎలా ఉన్నాయో..తెలంగాణలో కవిత పరిస్థితి కూడా అలాగే ఉందని ఆయన విమర్శించారు. శనివారం హనుమకొండలో కూనంనేని సాంబశివరావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూనంనేని సాంబశివరావు కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టును రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల సొమ్మును ఇకపై కాళేశ్వరం కోసం ఖర్చు చేయొద్దని సూచించారు. కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాళేశ్వరం అంటే కేసీఆర్ అన్నోళ్లు ఇప్పుడు నోరు మూసుకున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో అన్నీ తానే అన్న కేసీఆర్ ఇప్పుడు తనకు సంబంధం లేదని ఎందుకు అంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. మహారాష్ట్ర పర్మిషన్ ఇవ్వలేదని మాజీ మంత్రి హరీశ్రావు అంటున్నారని చెప్పారు. గతంలో 140మీటర్ల ఎత్తులో తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్ట్ కట్టాలని తాము డిమాండ్ చేశామని గుర్తుచేశారు. కాళేశ్వరం నిర్మించాక ఒక చుక్కనీరు అదనంగా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. పంటలకు వచ్చేవి ఎల్లంపల్లి నీళ్లేనని స్పష్టం చేశారు కూనంనేని సాంబశివరావు.

# నటి కల్పిక గణేశ్‌పై మరో కేసు నమోదు





తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః నటి కల్పిక గణేశ్ పై మరో కేసు నమోదైంది. ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ఇన్స్టాగ్రామ్ వేదికగా అసభ్య పదజాలంతో కల్పిక తనని దూషించిందని, వేధింపులకు పాల్పడిందని ఆరోపిస్తూ కీర్తన అనే యువతి హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనికి సంబంధించి ఆధారాలను కూడా పోలీసులకు అందించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కల్పికపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టారు. కాగా, నానక్రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్లోని ప్రిజం పబ్ వ్యవహారంలో ఇప్పటికే కల్పికపై ఓ కేసు నమోదైన విషయం తెలిసిందే. కల్పిక గత నెల 29న ప్రిజం పబ్కు వెళ్లింది. అక్కడ కేక్ విషయంలో కల్పిక గణేశ్కు, పబ్ సిబ్బందికి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఆ సమయంలో నటి కల్పిక తమ సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించినట్లు పబ్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ప్లేట్స్ విసిరేయడం, సిబ్బందిని బాడీ షేమింగ్ చేయడం, బూతులు తిట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసుల సమక్షంలోనే హంగామా సృష్టించినట్లు తెలిపారు.

ఈ ఘటనపై పోలీసులు కల్పికపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు పబ్లో గొడవకు సంబంధించి కల్పిక ఇటీవలో ఓ వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసిన విషయం తెలిసిందే. ఓ కేక్ విషయంలో తనతో సిబ్బంది దురుసుగా ప్రవర్తించడమే కాకుండా డ్రగ్ ఎడిక్ట్ అంటూ దూషించారని అందులో పేర్కొంది. ఈ క్రమంలో సిబ్బందితో వాగ్వాదం జరిగిందని, అది ముదరడంతో పబ్ నిర్వాహకులు దురుసుగా ప్రవర్తించారని తెలిపింది. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపించింది.

# పవన్ కళ్యాణ్ చెప్పిన ప్రకారం మురళీ నాయక్ కుటుంబానికి 25 లక్షలు అందజేత

### వీర జవాన్ కుటుంబానికి జనసేన పార్టీ తరపున తిరుపతి ఎమ్మెల్యే ఆరణి 25 లక్షలు చెక్కును అందజేశారు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆపరేషన్ సింధూర్ లో వీర మరణం పొందిన జవాన్ మురళీ నాయక్ తల్లి తండ్రులకు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రకటించిన 25 లక్షల ఆర్థిక సాయాన్ని ఆ పార్టీ తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయ కృష్ణ లు శనివారం ఉదయం అందించారు. మురళీ నాయక్ స్వగ్రామం కల్లితండా కు స్థానిక జనసేన నాయకులు లతో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి తో కలిసి చెక్ ను ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, నిమ్మక జయకృష్ణ లు శ్రీరాం నాయక్, జ్యోతి బాయి లకు అందించారు. మురళీ నాయక్ ఆపరేషన్ సింధూర్ లో మృతి చెందటం పవన్ కళ్యాణ్ ని కలిచి వేసిందని ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, నిమ్మక జయకృష్ణ లు తెలిపారు. మురళీ నాయక్ అంత్యక్రియలకు వచ్చి పవన్ కళ్యాణ్ నివాళులు ఆరోపించడంతో పాటు మూడు గంటలు ఉన్నారని వారు గుర్తుచేశారు. మురళీ నాయక్ మృతితో అధైర్యపడ్డ వారి తల్లితండులకు దైర్యం చెప్పి తన సొంత నిధుల నుంచి 25 లక్షలు ఆర్థిక సాయం పవన్ కళ్యాణ్ ప్రకటించారని వారు తెలిపారు. పవన్ కళ్యాణ్ సూచనల మేరకు తాము 25 లక్షల చెక్ ను శ్రీరాం నాయక్, జ్యోతి బాయి లకు అందించినట్లు వారు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకులు లోకేష్ లు ప్రభుత్వం తరువున 50 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారని వారు గుర్తు చేశారు. ఐదెకరాల వ్యవసాయ భూమి, ఇంటి జాగా త్వరలోనే మురళీ నాయక్ తల్లితండ్రులకు అధికారులు అందిస్తారని వారు తెలిపారు. మురళీ నాయక్ వాలీ బాల్ ఆటగాడని తమ తండాలో వాలీబాల్ కోర్టు ఏర్పాటు చేయాలని మురళీ నాయక్ తల్లితండ్రులు ఎమ్మెల్యేలను కోరారు. అలాగే తమ తండా పేరును మురళీ నాయక్ తండాగా మార్చడంతో పాటు రోడ్ల నిర్మించాలని కోరారు. మురళీ నాయక్ తల్లి తండ్రులు కోరిన అన్ని కోరికల్ని సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఎమ్మెల్యేలు హామీ ఇచ్చారు.



# సవాల్ చేస్తే సౌండ్ ఆఫ్!

## మిత్రమా! శరణమా..న్యాయ సమరమా?



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బురద చల్లడం పారిపోయి ప్యాలెస్‌లో దాక్కోవడం జగన్ రెడ్డి గారికి అలవాటని మంత్రి లోకేష్ ఎద్దేవా చేశారు. తల్లికి వందనం డబ్బులు నా జేబులోకి వెళ్ళాయి అంటూ చేసిన ఆరోపణలు నిరూపించాలని 24 గంటల ఛాలెంజ్ చేసాను. సమయం ముగిసింది, రుజువు చెయ్యలేదు, క్షమాపణ కోరలేదు. అందుకే మిమ్మల్ని ఫేకు జగన్ అనేది. లీగల్ యాక్షన్ చర్యలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండండి అని పేర్కొన్నారు. సమయం లేదు మిత్రమా! శరణమా..న్యాయ సమరమా? తేల్చుకోండన్నారు.

# ఆదిపత్య కుల మూడు ముక్కలాటను ఓడిద్దాం

- స్థానిక ఎన్నికల్లో బీసీని గెలిపించుకుందాం
- బత్తుల సిద్దేశ్వర పటేల్ సంచార నిరాహార దీక్షా యాత్ర
- కామారెడ్డి నుండి కోడంగల్ వరకు 22 రోజులు
- జూన్ నుండి జూలై వరకు బీసీ సోదరులారా తరలిరండి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పల్లెల్లో స్థానిక సంస్థల సమరం మొదలైంది. ఉద్యమాల సమయంలో ఒకటిగా నిలబడిన బీసీ సమాజాన్ని ఎన్నికల సమయంలో ఒకటిగా నిలపడమే అగ్నిపరీక్ష అవుతుంది. ఆధిపత్య కుల పార్టీల వారు బీసీ సమాజాన్ని చీల్చి మూడు ముక్కలు చేయడానికి రకరకాల పథకాలతో... ఊహల పల్లకిలో ఊరేగించే వాగ్దానాలతో... అరచేతిలో వైకుంఠం చూపిస్తూ బీసీ సమాజాన్ని ముక్కలు చేసి, మూడు ముక్కలాట ఆడుకుంటారు. తల్లికి పిల్లకు ఎడబావుతుంటారు. అన్నా చెల్లెలకు, అక్కా తమ్ముళ్లకు చివరికి భార్య భర్తలకు కూడా కొట్లాట పెడుతారు. డబ్బు మద్యం ఏరులై పారుతుంటది. బీసీలను ఉద్ధరించింది తామేనంటూ ఉపన్యాసాలు దంచుతుంటారు. 42 శాతం రిజర్వేషన్లు చట్ట బద్దం కాకపోవడానికి కారణం మీరంటే మీరు అని ఒకరి మీద దుమ్మెత్తి పోసుకుంటారు. చట్టబద్ధంగా కాకున్నా పార్టీ తరవున ఇస్తున్నమంటూ తమ గొప్పదనాన్ని కీర్తించాలంటారు. ఒక పార్టీ ఒక ఊర్లో బీసీకి ఇస్తే, ఇంకో పార్టీ మరో ఊర్లో బీసీకి ఇస్తుంది. లేదా రెండు పార్టీల తరఫున బీసీలకు ఇచ్చినా లో లోపల అన్ని పార్టీలు కలిసి బీసీని ఓడించే కుట్రలకు తెర లేస్తుంది. బీసీ ఓట్లు చీలిపోయి ఆధిపత్య కుల వ్యక్తి గెలిచే వ్యూహాలకు పదును పెడుతుంటారు. అంతటా బీసీలు ఓడిపోతుంటారు. అందరూ శాకాహారులే రొయ్యల మూట మాయం అన్నట్టు అన్ని పార్టీలు 42 శాతం ఇవ్వచ్చు అందరిని వోడించొచ్చు. మండల్ ఉద్యమ సందర్భంలో ఆధిపత్య కులాలు పార్టీల కతీతంగా వ్యవహరించింది మనం మరిచి పోవద్దు. మేమైతే బీసీలను నిలబెట్టినం, వాళ్ళు గెలవలేదు, మేమేం చేయాలని, బీసీలకు చైతన్యం లేదని తిరిగి బీసీ సమాజాన్నే నిందిస్థారు. కనుక ఎన్నికల సమయంలో బీసీ ఐక్యత చెదర కుండా వుండడం కోసం కృషి చేయాల్సిన బాధ్యత బీసీ ఉద్యమ సంస్థలపై మరింత ఎక్కువగా వుంది. ఇప్పటివరకు సభలు, సమావేశాలు, సదస్సులు, పాదయాత్రలు, ఆమరణ దీక్షలు... ఎన్ని చేసినా ఈ ఎన్నికల సమయంలోనే అసలైన యుద్ధం ఉంటుంది. అధికారంలో ఉన్న పార్టీ ఇచ్చిన హామీ కామారెడ్డి డిక్లరేషన్ 42 శాతం కోసం ఎన్నో కోల్పోతూ వచ్చినం. గెలువు గుర్రాల లేవని చెప్పి ఉదయపూర్ డిక్లరేషన్ అమలు చేయలేదు. దీనివల్ల అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు రావాల్సిన టికెట్లు రానేలేదు. ముస్లిమేతరులు ఎవరైనా...ఎంత పెద్ద హేమా, హేమీలు నిలబడ్డా గెలవని పాత బస్తీలో బీసీలకు సీట్లు ఇస్తే పోటీ చేసి బలి కాబడ్డం. మంత్రి పదవులలో, అధికార నామినేటెడ్ పదవులలో అన్యాయం జరిగినా పోనీలే అనుకున్నం. కేంద్రం తెచ్చిన ఈడబ్ల్యూఎస్, రాష్ట్రంలోకి తెచ్చిన గత ప్రభుత్వం, యధాతథంగా అమలు చేసిన నేటి ప్రభుత్వం మన నిరుద్యోగ బిడ్డలకు అన్యాయం చేస్తుంటే మౌనంగా రోదించినం. కుల గణన జరుపాలని ఆమరణ దీక్ష జరిపితే చేసిన కుల గణన లో వున్న బీసీ ల లెక్క గల్లంతు అయ్యింది. గీ పల్లెల్లో నయినా న్యాయం దక్కుతుందని ఆశ పడ్డం. కాని చివరికి మిగిలింది మోసమే. చట్టబద్ధంగా 42 శాతం ఇస్తామని చెప్పి పార్టీ తరవున 42 శాతం ఇవ్వడం వల్ల బీసీ లకు మేలు చేయక పోగా కీడు చేసినట్టే అవుతుంది. బీసీలను బలిపీఠం మీద ఎక్కించడమే అవుతుంది. 78 సం,, స్వతంత్ర భారతంలో బీసీ లకు దక్కింది మోసమే. దేశంలోనూ, రాష్ట్రంలోనూ మూల వాసుల మై వుండి కూడా రెండవ తరగతి పౌరులుగా దౌర్భాగ్య కర పరిస్థితిలో జీవిస్తున్నం. ఆధిపత్య కులాల మాటలు నమ్మి ఎన్నో కోల్పోయినం. ఇక ప్రస్తుత ఈ పోరాటంలో ఎట్టి పరిస్థితిలో పల్లెను గెలిచే అవకాశాన్ని జారవిడుచుకోవద్దు. పల్లెలే ఈ దేశానికి పట్టుగొమ్మలు. ఈన గాచి నక్కల పాలు చేసినట్టు కావద్దు. ఆదిపత్య కులాల పార్టీల మంచి చెడలతో మనకు పని లేదు. ఆ పార్టీలు బీసీలకు మంచి చేసే ప్రసక్తే లేదు. వులి పిల్లెప్పుడు ఎప్పుడు మేక పిల్లకు న్యాయం చేయదు. నేడు తెలంగాణ పల్లెను గెలిస్తేనే రేవు ఢిల్లీని గెలుస్తాం. మన దేశంలో అత్యున్నత చట్ట సభ పార్లమెంటులో జనాభా దామాషా బీసీ ప్రాతినిధ్యం సాధన కోసం జరిగే పవిత్ర యుద్ధం. నిజమయిన ప్రజాస్వామ్య యుద్ధం. కొన్ని రాష్ట్రాలలో బీసీలు అధికారంలో ఉన్నా తెలంగాణ బీసీ ఉద్యమంపైనే దేశ వ్యాప్త బీసీ ఉద్యమం ఆధారపడి వుంది. అప్పుడే ఈ దేశం నిజమైన ప్రజాస్వామ్య దేశంగా ఈ దేశం మన గలుగుతుంది. ప్రస్తుతం పార్లమెంటులో కేవలం 132 మంది బీసీ ఎంపీలు మాత్రమే ఉన్నారు. బీసీ జనాభా దామాషా ప్రకారం తక్కువలో తక్కువ 300 మంది బీసీ ఎంపీలు పార్లమెంటులో ఉండాలి. 300 బీసీ ఎంపీ లుంటే పార్లమెంటులో బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు అనుకూలంగా చట్టాలు రూపొందుతాయి. తక్కువ జనాభా ఉన్న ఎస్సీ ఎస్టీలకు జనాభా దామాషా ప్రాతినిధ్యాన్ని అంగీకరించిన బ్రాహ్మణ, బనియాలు దేశంలో 56 శాతం వున్న బీసీలకు జనాభా దామాషా 300 పైగా బీసీ ఎంపీలుంటే తమ ఆధిపత్యం కూలిపోతుందనే భయంతో బీసీ జనాభా దామాషా ప్రాతినిధ్యానికి అంగీకరించడం లేదు. మహనీయులు మహాత్మ జ్యోతిబావులే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన ఆయుధంగా మాన్య శ్రీ కాన్షిరాం, బీసీ సమస్యనే ఈ దేశ సమస్యగా గుర్తించి 1990లో మండల్ కమిషన్ అమలు కరో నహీ యే తో కుర్సీ కాలి కరో అంటూ ఢిల్లీలో 48 రోజులపాటు ధర్నా చేశాడు. ఆ మహనీయుల స్ఫూర్తితో శాంతియుత పంథాలో హిందూ బీసీ మహాసభ, ఎలాంటి రాజకీయ, అధికార పదవులు ఆశించనని ప్రకటించిన బత్తుల సిద్దేశ్వర పటేల్ సారథ్యంలో బీసీ ల ఐక్యత కోసం, కామారెడ్డి డిక్లరేషన్ కోసం, దేశవ్యాప్త కుల గణన కోసం, దేశ అత్యున్నత చట్టసభ అయిన పార్లమెంటులో బీసీ దామాషా ప్రాతినిధ్యం కోసం, సభలు సమావేశాలు, పాదయాత్రలు, సైకిల్ యాత్రలు నిర్వహించింది. హిందూ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షుడు హైదరాబాదులో 12 రోజులు ఆమరణ దీక్ష, ఢిల్లీలో 22 రోజుల ఆమరణ దీక్ష చేయడం జరిగింది. స్థానిక ఎన్నికల సమరంలో పల్లెల్లో బీసీ లను ముక్కలు కాకుండా కాపాడుకోవడం బీసీ ఆ యుద్ధంలో మొదటి అడుగుగా స్థానిక ఎన్నికలలో గెలుపుతో ముడివడి వుంది. కనుక అది పత్య కుల మూడు ముక్కలాటను ఓడిద్దాం, స్థానిక ఎన్నికల్లో బీసీ ని గెలిపించుకుంధాం అనే నినాదం తో హిందూ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్, 42 శాతం హామీ ఇచ్చిన కామారెడ్డి నుండి పల్లె పల్లె తిరుగుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నియోజక వర్గం కోడంగల్ వరకు 22 రోజులపాటు చరిత్రలో ఎన్నడూ లేని సరి కొత్త పోరాట రూపం సంచార నిరాహార దీక్షా యాత్ర చేయనున్నారు. ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని కోరారు.



# వాయుమార్గాన పెను ప్రమాదాలు



**దేశంలో విమాన ప్రమాదాలు తీరని శోకాన్ని మిగులుస్తున్నాయి. హెలికాప్టర్లు, విమానాలు అందుబాటులోకి వచ్చాక ప్రయాణం సులువుగా, వేగంగా సాగుతున్నప్పటికీ ప్రమాదాలు కూడా పెరిగాయి. . భారత్లో ఇప్పటివరకు జరిగిన విమాన ప్రమాదాల్లో ఎంతోమంది రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, సినీ ప్రముఖులు వంటి ఎందరో ప్రాణాలు కోల్పోయారు.. అందుకు ఉదాహరణలుగా చాలా ఘటనలే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు విమాన ప్రమాదాల్లో మృతిచెందిన పలువురు రాజకీయ ప్రముఖులు, సెలబ్రిటీల వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం....**

గుజరాత్లోని అహ్మదాబాద్ ఎయిర్ పోర్ట్ సమీపంలో భారీ విమాన ప్రమాదం జరిగింది. అహ్మదాబాద్ నుంచి 242 మంది ప్రయాణికులతో లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన కాసేపటికే ఓ బిల్డింగ్ను ఢీకొటి కుప్పకూలింది. ఈ ప్రమాదంలో సిబ్బందితో సహా సుమారు 241 మంది ప్రయాణికులు మరణించగా కేవలం ఒక్క వ్యక్తి మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. కాగా ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారిలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ కూడా ఉన్నారు. ఈయన 2016 ఆగస్టు 7 నుండి 2021 సెప్టెంబరుగు 12 వరకు గుజరాత్ ముఖ్యమంత్రిగా విధులు నిర్వహించారు. అయితే ఇలా 1965 నుంచి ఇప్పటి వరకు విమాన, హెలికాప్టర్ ప్రమాదాల్లో 8 మంది రాజకీయ నేతలు మరణించినట్టు తెలుస్తోంది. ఇలా విమాన, హెలికాప్టర్ ప్రమాదాల్లో మరణించిన వారి వివరాలు చూసుకుంటే..

## పైలట్ల తప్పిదం హెూమీ బాబా విమానం క్రాష్



హెూమీ జహంగీర్ బాబా భారత అణు కార్యక్రమ పితామహుడు. ఆయన మన దేశానికి చెందిన విశ్వవిఖ్యాత అణు భౌతిక శాస్త్రవేత్త. 1966 జనవరి 24న హెూమీ బాబా ప్రయాణిస్తున్న ఎయిర్ ఇండియా 101 విమానం స్విట్జర్లాండ్లోని స్విస్ ఆల్ప్స్ పర్వతాల్లో ఉన్న మోంట్ బ్లాంక్ శిఖరంలో కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఆయన మరణించారు. స్విట్జర్లాండ్లోని జెనీవాలో ఉన్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) విభాగంతో విమాన పైలట్లు సరిగ్గా కమ్యూనికేట్ చేసుకోకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని తేల్చారు.

## సంజయ్ గాంధీ ఏరోబాటిక్స్ చేస్తుండగా



మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ కుమారుడు సంజయ్ గాంధీ విమాన ప్రమాదంలోనే చనిపోయారు. ఆయనకు 1976లో పైలట్ లైసెన్స్ వచ్చింది. విమానాలతో గగనతలంలో విన్యాసాలు చేసే కళను ఏరోబాటిక్స్ అంటారు. ఏరోబాటిక్స్లో ఎన్నో ప్రైజులను సైతం సంజయ్ గెలుచుకున్నారు. ఈ క్రమంలోనే 1980 జూన్ 23న దిల్లీలోని సఫ్దర్ గంజ్ ఎయిర్పోర్టు సమీపంలో దిల్లీ ఫ్లయింగ్ క్లబ్కు చెందిన విమానంలో సంజయ్ గాంధీ ఏరోబాటిక్స్ చేస్తున్న క్రమంలో అకస్మాత్తుగా కంట్రోల్ కోల్పోయారు. ఫలితంగా విమానం కూలడంతో సంజయ్ గాంధీ చనిపోయారు. అంతకుముందు 1977 మార్చిలో సంజయ్పై హత్యాయత్నం జరిగింది. ఎన్నికల ప్రచారం చేస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు ఆయన కారు లక్ష్యంగా 300 మీటర్ల దూరం నుంచి కాల్పులు జరిపిన తప్పించుకున్నారు.

## మాధవ్ రావు సింధియా



సీనియర్ కాంగ్రెస్ నేత మాధవ్రావ్ సింధియా గతంలో విమానయాన శాఖ మంత్రిగా సేవలు అందించారు. ఈయన కూడా విమాన ప్రమాదంలోనే ప్రాణాలు కోల్పోయారు. 2001 సెప్టెంబరు 30న ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్లో జరిగే ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొనేందుకు మాధవ్రావ్ సింధియా బయలుదేరారు. అయితే, విమానం మార్గం మధ్యలో ఉండగా వాతావరణం ప్రతికూలించింది. దీంతో 10 సీటర్ ప్రైవేటు విమానం ఉత్తరప్రదేశ్లోని మణిపురి సమీపంలో కూలిపోవడంతో మరణించారు.

## జీఎంసీ బాలయోగి



లోక్సభ మాజీ స్పీకర్, టీడీపీ నేత జీఎంసీ బాలయోగి 2002 మార్చి 3న హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయారు. ఆయన ఒక ప్రైవేటు హెలికాప్టర్లో ఆంధ్రప్రదేశ్లోని పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం నుంచి బయలుదేరారు. అయితే కృష్ణా జిల్లా కైకలూరు సమీపంలో ఉన్న ఒక చెరువు వద్ద హెలికాప్టర్ కూలిపోవడంతో చనిపోయారు.

## సైప్రియన్ సంగ్మా, మరో 9 మందికి ఏమైందంటే



ఆనాటి మేఘాలయ రాష్ట్ర మంత్రి సైప్రియన్ సంగ్మా, మరో 9 మంది పవన్ హన్స్ హెలికాప్టర్లో అసోంలోని గువహటి నుంచి మేఘాలయలోని షిల్లాంగ్కు బయలుదేరారు. షిల్లాంగ్ శివార్లలోని బారాపానీ సరస్సు సమీపంలో హెలికాప్టర్ కూలిపోయి మరణించారు. షిల్లాంగ్కు కేవలం 20 కి.మీ దూరంలో 2004 సెప్టెంబరు 22న ఈ ప్రమాదం జరిగింది.




## గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ

తాజాగా గురువారం గుజరాత్లోని అహ్మదాబాద్లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ చనిపోయారు. లండన్లో నివసిస్తున్న ఆయన కుమార్తె రాధికను కలిసేందుకు జూన్ 1నే భార్య అంజలి రూపానీతో కలిసి వెళ్లాలని విజయ్ రూపానీ భావించారు. అయితే పంజాబ్ బీజేపీ ఇంఛార్జి హెూదాలో లూధియానా పశ్చిమ అసెంబ్లీ స్థానం ఉప ఎన్నికపై ఆయన పూర్తి ఫోకస్ పెట్టారు. దీంతో భార్య అంజలిని ముందుగానే లండన్కు పంపించేశారు. చివరకు జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్కు విజయ్ రూపానీ బయలుదేరగా, టేకాఫ్ అయిన కాసేపటికే విమానం కూలిపోయింది.

# ప్రాణాలు కోల్పోయిన ప్రముఖులెందరో..

# మృతులలో వైఎస్ నుంచి రూపాణీ వరకు

## హీరోయిన్ సౌందర్య



హీరోయిన్ సౌందర్య కూడా 2004 ఏప్రిల్ 17న జరిగిన విమాన ప్రమాదంలో చనిపోయారు. సింగిల్ ఇంజిన్ కలిగిన సెస్నా 180 రకం విమానంలో బెంగళూరులోని జక్కూర్ ఎయిర్ఫీల్డ్ నుంచి తెలంగాణలోని కరీంనగర్కు సౌందర్య బయలుదేరారు. ఈ విమానం టేకాఫ్ అయిన కొన్ని నిమిషాల్లోనే కూలిపోయింది. దీంతో అందులోని సౌందర్య సహా నలుగురు ప్రయాణికులు చనిపోయారు. ఆ సమయానికి సౌందర్య వయసు 32 ఏళ్లు. ఆమె 7 నెలల గర్భిణిగా ఉన్నారు.

## ఓం ప్రకాశ్ జిందాల్



విమాన ప్రమాదంలో ప్రముఖ పారిశ్రామికవేత్త ఓం ప్రకాశ్ జిందాల్ మరణించారు. అప్పట్లో హరియాణా రాష్ట్ర మంత్రిగా ఉన్న ఆయన, 2005 మార్చి 31న మరో మంత్రి సురీందర్ సింగ్ కలిసి హెలికాప్టర్లో దిల్లీ నుంచి చండీగఢ్కు బయలుదేరారు. ఉత్తరప్రదేశ్లోని సహరన్పూర్ సమీపంలో ఈ హెలికాప్టర్ కూలింది. ఈ ప్రమాదంలో ఓం ప్రకాశ్ జిందాల్, సురీందర్ సింగ్ చనిపోయారు.

## అరుణాచల్ మాజీ సీఎం దోర్జీ ఖండు



2011 ఏప్రిల్ 30న నాటి అరుణాచల్ ప్రదేశ్ సీఎం దోర్జీ ఖండు, మరో నలుగురు హెలికాప్టర్లో తవాంగ్ నుంచి ఇటానగర్కు బయలుదేరారు. రాష్ట్రంలోని వెస్ట్ కామెంగ్ జిల్లాలోకి ప్రవేశించగానే హెలికాప్టర్ అదుపుతప్పి కూలిపోయింది. దీంతో అందులోని వారంతా చనిపోయారు.

## భారత తొలి సీడీఎస్ బిపిన్ రావత్




భారతదేశ తొలి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ బిపిన్ రావత్ 2021 డిసెంబరు 8న హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయారు. బిపిన్ రావత్, ఆయన భార్య, మరో 11 మంది హెలికాప్టర్లో తమిళనాడులోని సూలూర్ నుంచి వెల్లింగ్టన్కు బయలుదేరారు. తమిళనాడులోని కూనూర్ సమీపంలో హెలికాప్టర్ కూలిపోయింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న వారంతా ప్రాణాలు కోల్పోయారు.

## హిమాచల్ప్రదేశ్ మాజీ గవర్నర్ సురేంద్ర నాథ్



హిమాచల్ప్రదేశ్ మాజీ గవర్నర్ సురేంద్ర నాథ్ జూలై 9, 1994న విమాన ప్రమాదంలో మృతి చెందారు. ప్రభుత్వ విమానం టేకాఫ్ అయిన కొన్ని నిమిషాల్లోనే హిమాచల్ప్రదేశ్లోని కొండల్లో కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఆయనతో పాటు మరో తొమ్మిది మంది కుటుంబ సభ్యులు కూడా చనిపోయారు.

## నల్లమల అడవుల్లో మాజీ సీఎం వైఎస్సార్





ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సీఎంగా ఉన్న సమయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డితో పాటు మరో నలుగు రు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ కర్నూలుకు తూర్పున 49 నాటికల్ మైళ్ల దూరంలో ఉన్న ఒక కొండపై కూలిపోవడంతో మరణించా రు. 2009 సెప్టెంబరు 2న బెల్ 430 హెలికాప్టర్లో ఆయన బయలుదేరారు. ఈ హెలికాప్టర్ నల్లమల అడవుల్లోకి ప్రవేశించగానే వాతావరణం ప్రతికూలించింది. ది. దక్షిణ ఆంధ్రప్రదేశ్లోని చిత్తూరుకు ఎగురుతూ అదృశ్యమైన 23 గంటల తర్వాత, 60 ఏళ్ల డాక్టర్ రెడ్డి మరియు ఇతరుల కాలిపోయిన మృతదేహాలు మరియు జంట ఇంజిన్లతో కూడిన బెల్ 430 హెలికాప్టర్ శిథిలాలు గురువారం ఉదయం 8.30 గంటలకు కర్నూలు నుండి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒక కొండపై కనుగొనబడ్డాయి. ఆయన మరణ వార్త జీర్ణించుకోలేని %ూ=% అభిమానులు వందల సంఖ్యలో చనిపోయారు.

## నటి రాణి చంద్ర



మలయాళం హీరోయిన్ రాణి చంద్ర విమాన ప్రమాదంలోనే చనిపోయారు. మిస్ కేరళగా ఎంతోమంది హృదయాలను గెలుచుకున్న రాణి చంద్ర(27).. 1976, 12 అక్టోబర్న జరిగిన విమాన ప్రమాదంలో మృతిచెందారు.

## తరుణి సచ్దేవ్



నటి తరుణి సచ్దేవ్ హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. ఆ సమయంలో ఆమె వయసు కేవలం 14 ఏళ్లు మాత్రమే.

## నటుడు ఇందర్ ఠాకూర్



1985లో ఎయిర్ ఇండియా కనిష్క-182 విమాన ప్రమాదంలో నటుడు ఇందర్ ఠాకూర్ మరణించారు.

ఇలా ఎందరో ప్రముఖులు విమాన ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారు. వారి మరణాలు వారి కుటుంబాలకు, అభిమానులకు తీరని లోటును మిగిల్చాయి.


**బి.వి. రమణ – 94407 40015**

వరల్డ్ టెస్ట్ చాంపియన్ షిప్‌లో

# సౌతాఫ్రికా నయా హిస్టరీ




ప్రపంచ టెస్ట్ ఛాంపియన్షిప్ మూడో రౌండ్ (2023-25) ఫైనల్లో ఆస్ట్రేలియా దక్షిణాఫ్రికా హోరాహోరీగా తలపడ్డాయి. లండన్లోని చారిత్రాత్మక లార్డ్స్ క్రికెట్ మైదానంలో జరిగిన మ్యాచ్ లో దక్షిణాఫ్రికా విజయ దుందుభి మోగించింది.
వరల్డ్ టెస్ట్ చాంపియన్ షిప్ లో సౌతాఫ్రికా నయా హిస్టరీ క్రియేట్ చేసింది. వరల్డ్ టెస్ట్ చాంపియన్ షిప్ విజేతగా సౌతాఫ్రికా నిలిచింది. డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాను సఫారీలు చిత్తు చేశారు. కెప్టెన్ భవుమా, ఓపెనర్ మార్ క్రమ్ అద్భుత ఇన్నింగ్స్ ఆడారు.
27 ఏళ్ల తర్వాత తొలిసారి టైటిల్ సాధించింది. 27 ఏళ్ల కలను నిజం చేసుకున్న సఫారీలు. దక్షిణాఫ్రికా ఐదు వికెట్లు నష్టపోయి 282 లక్ష్యాన్ని చేధించింది. గత 27 సంవత్సరాలుగా ఆఫ్రికాపై ఉన్న చోకర్స్ ముద్ర తొలిగిపోయింది.
దక్షిణాఫ్రికా 1998లో తన ఏకైక టైటిల్ను గెలుచుకుంది. టాస్ ఓడిపోయి ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్లో 212 పరుగులు చేసింది. బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా తన తొలి ఇన్నింగ్స్లో 138 పరుగులకు ఆలౌట్ అయింది.
రెండో ఇన్నింగ్స్లో కంగారూ జట్టు 207 పరుగులు చేసి బవుమా జట్టుకు 282 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. మార్ క్రమ్ 207 బంతుల్లో 14 ఫోర్లు బాది 136 పరుగులు సాధించాడు. డేవిడ్ గై బెడింగ్హామ్ 18 పరుగులతో రాణించారు. కెప్టెన్ బవుమా 134 బంతుల్లో 66 పరుగులు చేసి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. లార్డ్స లో 250కి పైగా పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన ఘనత సాధించింది సౌతాఫ్రికా. టెస్ట్ చరిత్రలో కేవలం మూడు సార్లు మాత్రమే ఇది సాధ్యం అయ్యింది. నాలుగోసారి ఆ రికార్డ్ క్రియేట్ చేసింది సఫారీ జట్టు. 1984లో వెస్టిండీస్ 344 పరుగులను 2004లో ఇంగ్లాండ్ 282 పరుగులను 2022లో ఇంగ్లాండ్ 277 పరుగులను విజయవంతంగా ఛేదించింది.. తాజాగా సౌతాఫ్రికా కూడా 282 పరుగుల లక్ష్యాన్ని చేధించింది.

## ఇక నుంచి ఆ క్యాచ్‌లపై నిషేధం.. బౌండరీ క్యాచ్ రూల్‌ను మార్చిన ఐసీసీ




క్రికెట్ నిబంధనల్లో అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) మరో కీలక మార్పు చేసింది. బన్నీ హాప్ క్యాచ్లపై నిషేధం విధించింది. ఈ మార్పుతో బౌండరీ లైన్పై అందుకునే క్యాచ్లపై మరింత స్పష్టతను ఇచ్చింది. ఇక బౌండరీపై క్యాచ్లు అందుకునే ఫీల్డర్లు.. బయట ఒకసారి మాత్రమే బంతిని తాకాలి. రెండోసారి తాకితే సిక్సర్గా పరగణిస్తారు.
గతంలో బౌండరీ బయట గాల్లో ఉంటూ బంతిని ఒకటి కంటే ఎక్కువ సార్లు తాకి అందుకున్న ఔటిచ్చేవారు. కానీ ఇప్పుడు ఈ రూల్ను సవరించారు. బౌండరీ బయట గాల్లో ఒకసారి మాత్రమే బంతిని తాకాలి. మరోసారి తాకితే సిక్సర్గా ఇస్తారు. ఈ రూల్ రిలే క్యాచ్లకు కూడా వర్తిస్తుంది. అంటే ఓ ఫీల్డర్ బౌండరీ బయట బంతిని గాల్లో నుంచి లోపల ఉన్న ఫీల్డర్కు అంద జేసినా.. అతను పూర్తిగా గ్రౌండ్లోనే ఉండాలి. లేకుంటే ఇది కూడా బౌండరీ అవుతుంది.
ఆస్ట్రేలియా టీ20 ఫ్రాంచైజీ టోర్నీ బిగ్ బాష్ లీగ్లో మైకేల్ నెసర్ అందుకున్న ఓ క్యాచ్ తీవ్ర వివాదాస్పదమైంది. బౌండరీ బయట మైకేల్ నెసర్.. రెండు సార్లు బంతిని తాకి క్యాచ్ను పూర్తి చేశాడు. పాత రూల్స్ ప్రకారం అది ఔట్ అయినా.. ఇక నుంచి అలాంటి క్యాచ్లు బౌండరీగా మారుతాయి. మైకేల్ నెసర్ అందుకున్న ఈ క్యాచ్పై సోషల్ మీడియా వేదికగా తీవ్ర విమర్శలు వచ్చాయి. ఇది క్రీడా స్ఫూర్తికి విరుద్ధం అంటూ చాలా మంది అభిప్రాయపడ్డారు. దాంతో ఈ రూల్ను ఐసీసీ సవరించింది. ఈ నయా రూల్.. మేరిల్బోన్ క్రికెట్ క్లబ్ రూల్ బుక్లో అక్టోబర్ 2026లో అధికారికంగా చేర్చనున్నారు. డబ్ల్యూటీసీ 2025-27లో భాగంగా జూన్ 17 నుంచి బంగ్లాదేశ్, శ్రీలంక మధ్య జరిగే మ్యాచ్తో ఈ రూల్ను అమలు చేయనున్నారు.

# భారత్ జోరుగా ప్రాక్టీస్



లండన్: ఇంగ్లాండ్తో తొలి టెస్టులో జట్టు కూర్పు ఎలా ఉండాలి? పేసర్లలో ఎవరిని ఆడించాలి? ఓపెనర్లుగా వచ్చేదెవరు? నాలుగో స్థానంలో దిగేదెవరు? ఈ అన్ని ప్రశ్నలకు సమాధానం కోసం టీమ్ఇండియా ఆఖరి సన్నాహక మ్యాచ్పై ఆధారపడనుంది. టీమ్ఇండియా, భారత్-ఎ మధ్య నాలుగు రోజుల మ్యాచ్లో ఆటగాళ్ల ప్రదర్శన ఆధారంగా టీమ్ మేనేజ్మెంట్ తొలి టెస్టు కూర్పుపై ఓ నిర్ణయానికి వచ్చే అవకాశముంది. ఈ మ్యాచ్లో ఆటగాళ్లు రెండు జట్లుగా విడిపోయి ఆడుతున్నారు.
అయితే పూర్తిగా ఓ మ్యాచ్లా కాకుండా కీలక ఆటగాళ్లందరికీ సరైన ప్రాక్టీస్ లభించేలా.. భిన్న పరిస్థితులను కల్పించి మ్యాచ్ను ఆడిస్తున్నారని సమాచారం. టెస్టు జట్టులో ఉన్న బౌలర్లందరూ కనీసం పదిహేను ఓవర్లు వేసేలా.. బ్యాటర్లు కఠిన సవాళ్లకు సిద్ధమయ్యేలా టీమ్ మేనేజ్మెంట్ ప్రణాళిక సిద్ధం చేసింది.
అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించిన వారికి భారత ఆటగాళ్లు సంతాపం తెలిపారు.
మ్యాచ్ ప్రారంభానికి ముందు ఒక నిమిషం మౌనం పాటించి నివాళులు అర్పించారు. భుజాలకు నల్ల రిబ్బన్లు ధరించి మ్యాచ్లో పాల్గొన్నారు. ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్లో తలపడుతున్న ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్లు కూడా నల్ల రిబ్బన్లు ధరించి మ్యాచ్లో పాల్గొన్నారు.

# సురుచి సంచలనం

## వరుసగా మూడో ప్రపంచకప్‌లో స్వర్ణం



మ్యూనిచ్: ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్ షూటింగ్లో భారత యువ సంచలనం సురుచి సింగ్ జైత్రయాత్ర కొనసాగుతోంది. వరుసగా మూడో అంచెలోనూ పసిడిని గెలుచుకుని హ్యాట్రిక్ సాధించింది. మ్యూనిచ్ టోర్నీ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో 19 ఏళ్ల సురుచి 241.9 స్కోరుతో అగ్రస్థానంలో నిలిచింది. పారిస్ ఒలింపిక్స్లో రజత పతక విజేత కామిలె జెద్రెజివిస్కి (241.7)ను రెండో స్థానానికి పరిమితం చేసింది. యో కియన్జువన్ (221.7) కాంస్యం నెగ్గింది. అంతకుముందు క్వాలిఫికేషన్లో సురుచి 588 పాయింట్లతో మను బాకర్ పేరిట ఉన్న జాతీయ రికార్డును సమం చేసింది. ఈ విభాగంలో బాకర్ 574 పాయింట్లతో 21వ స్థానంలో నిలిచి ఫైనల్కు దూరమైంది. ఈ టోర్నీ కంటే ముందు బ్యూనస్ ఎయిర్స్, లిమాలో జరిగిన ప్రపంచకప్లలోనూ సురుచి స్వర్ణం సొంతం చేసుకుంది. ఆమె బరిలో దిగిన అన్ని ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్ దశల్లోనూ పసిడి నెగ్గడం విశేషం. నేను ఆడిన అన్ని ఫైనల్స్లో అత్యంత కఠిన పోరు ఇదే. కొంత ఒత్తిడికి లోనయ్యా అని విజయానంతరం సురుచి చెప్పింది. మ్యూనిచ్ ప్రపంచకప్లో భారత్కు ఇదే తొలి స్వర్ణం. అంజుమ్ మౌద్గిల్, సిఫ్ట్ కౌర్ శర్మ కాంస్య పతకాలు నెగ్గిన సంగతి తెలసిందే.

## అర్జున్ బృందానిదే ప్రపంచ ర్యాపిడ్ టైటిల్



లండన్: ప్రపంచ ర్యాపిడ్ టీమ్ టైటిల్ను ఎంజీడీ-1 జట్టు కైవసం చేసుకుంది. శుక్రవారం 12వ రౌండ్లో 3.5-2.5తో మాల్కమ్స్ మేట్స్పై ఎంజీడీ-1 గెలిచింది. మొత్తం 21 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. ఆఖరి రౌండ్లో అర్జున్ ఇరిగేశి, ప్రణవ్ విజయాలు సాధించగా.. డేవిడ్ గుజారియో (స్పెయిన్), లియోన్ ల్యూక్, స్టావ్రౌలా (స్కాట్లాండ్) గేమ్లు డ్రా అయ్యాయి. వరుసగా 11 గేమ్లు నెగ్గిన అథర్వ చివరి గేమ్లో మాత్రం ఓడిపోయాడు. ఎంజీడీ-1 జట్టులో పెంటేల హరికృాఎష్ణ కూడా సభ్యుడు. హెక్సామైండ్ జట్టు 20 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. వివిధ దేశాల ఆటగాళ్లు జట్లుగా విడిపోయి ఈ టోర్నీలో ఆడారు.

## గేల్ రికార్డు బద్దలు కొట్టిన అలెన్



ఓక్లాండ్: మేజర్ క్రికెట్ లీగ్ (ఎంఎల్సీ) ఆరంభం అదిరిపోయింది. శుక్రవారం ప్రారంభమైన ఈ లీగ్లో శాన్ఫ్రాన్సిస్కో యునికార్న్స్ బ్యాటర్ ఫిన్ అలెన్ (151; 51 బంతుల్లో 5స4, 19స6) రికార్డుల పంట పండించాడు. వాషింగ్టన్ ఫ్రీడమ్తో జరిగిన మ్యాచ్లో అలెన్ కేవలం 51 బంతుల్లోనే 296 స్ట్రైక్రేట్తో 151 పరుగులు సాధించాడు. 4 బౌండరీలు, 19 సిక్సర్లు బాదాడు. ఈ క్రమంలో టీ20 క్రికెట్లో అత్యంత వేగంగా 150 పరుగులు సాధించిన ఆటగాడిగా రికార్డు సృాఎష్టించాడు. 49 బంతుల్లోనే అతను ఈ ఘనత అందుకున్నాడు. కేవలం 34 బంతుల్లోనే సెంచరీతో టీ20 క్రికెట్లో అత్యంత వేగంగా శతకం సాధించిన న్యూజిలాండ్ బ్యాటర్గా రికార్డు అందుకున్నాడు. టీ20 ఇన్నింగ్స్లో అత్యధిక సిక్సర్లు (19) బాదిన ఆటగాడిగా ఘనత సాధించాడు. గతంలో క్రిస్ గేల్ (వెస్టిండీస్), సాహిల్ చౌహాన్ (ఎస్తోనియా) ఒక్కొక్కరు 18 సిక్సర్లు కొట్టారు.
నిరుడు నవంబరులో జరిగిన ఐపీఎల్ వేలంలో అలెన్ను ఎవరూ కొనుక్కోకపోవడం గమనార్హం. రూ.2 కోట్ల కనీసం ధరతో వేలం బరిలో దిగినా ఫ్రాంచైజీలు ఆసక్తి చూపలేదు. ఇక ఈ మ్యాచ్లో యునికార్న్స్ 123 పరుగుల ఆధిక్యంతో వాషింగ్టన్పై విజయం సాధించింది. మొదట యూనికార్న్స్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 269 పరుగులు చేసింది. బదులుగా వాషింగ్టన్ 13.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది.

# '8 వసంతాలు' లో
## వెరీ మెమరబుల్ రోల్ చేశాను

పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన '8 వసంతాలు' ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించిన కాన్సెప్ట్-సెంట్రిక్ మూవీ. అనంతిక సనీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన 8 వసంతాలు సోల్ ఫుల్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం జూన్ 20న వరల్డ్ వైడ్ విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ అనంతిక సనీల్‌కుమార్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ సినిమా ప్రమోషన్స్ మెటీరియల్ చూస్తుంటే ఈ కథంతా మీ చుట్టూనే ఉంటుందనిపిస్తుంది?**

ఇది విమెన్‌కి సంబంధించిన కథ. కథలో అమ్మాయి పాత్ర కీలకం అయినప్పటికీ మిగతా పాత్రలన్నిటికీ సమానంగా ప్రాముఖ్యత వుంది. ప్రతి క్యారెక్టర్ ఇంపార్టెంట్. ప్రతి క్యారెక్టర్ కి లేయర్స్ ఉంటాయి.

**మ్యాడ్ తర్వాత ఈ సినిమాని ఎంచుకోవడానికి కారణం?**



మంచి కథ కోసం వెయిట్ చేశాను. ఈ కథలో నేను కోరుకున్న ప్రతిదీ ఉంది. నాకు యాక్షన్, బ్యూటిఫుల్ లవ్ స్టోరీ చేయాలని ఉండేది. అవన్నీ కూడా ఈ కథ లోనే కుదిరాయి. ఫర్ఫార్మెన్స్ చేయడానికి చాలా మంచి స్కోప్ ఉండే క్యారెక్టర్. కథ చదివినప్పుడు చాలా కనెక్ట్ అయ్యాను. లిటరల్‌గా ఏడ్చేశాను. అంత ఎమోషనల్ చెప్తున్న కథ ఇది. నేను శుద్ధి యోగ్య పాత్రలో కనిపి స్తాను. తను ఒక రచయిత అలాగే తనకి మార్షల్ ఆర్ట్స్ నేపథ్యం కూడా ఉంటుంది.

**ఈ ప్రేమ కథలో ప్రత్యేకత ఏమిటి ?**

చాలా ప్యూర్ లవ్ స్టోరీ ఇది. రియల్ ఒక జీవితాన్ని చూస్తున్న అనుభూతి కలుగుతుంది. అన్ని ఏజ్ గ్రూప్స్ కి రిలేట్ అవుతుంది.

**ఈ సినిమా కోసం ఎలా ప్రిపేర్ అయ్యారు?**

నాకు బ్లాక్ బెల్ట్ వచ్చు. ఈ సినిమా కోసం కళరి ఫైట్ నేర్చుకున్నాను. అలాగే Wing Chun అనే చైనీస్ ఆర్ట్ ఫామ్‌ని కూడా నేర్చుకున్నాను. దాని కోసం మూడు నెలలు అంజి మాస్టర్ దగ్గర ట్రైనింగ్ తీసుకున్నాను.

**మిగతా నటీనటుల గురించి?**

హను రెడ్డి వెరీ గుడ్ యాక్టర్. చాలా ఫాస్ట్‌గా నేర్చుకుం టారు. రవి కూడా చాలా మంచి యాక్టర్. ఎంత పెద్ద డైలాగ్ అయినా సులువుగా చెప్పగలరు.

**డైరెక్టర్ ఫణీంద్ర గురించి?**

ఫణీంద్ర నాకు గురువు లాంటి వారు. ఈ జర్నీలో ఎన్నో విషయాలు ఆయన నుంచి నేర్చుకున్నాను. ఆయన క్లియర్ విజన్‌తో ఉంటారు. చాలా పాషనేట్ ఫిలిం మేకర్. ఆయనతో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్.

# 'సౌండ్ అఫ్ లవ్' సాంగ్

యంగ్ హీరో నరేష్ అగస్త్య, దర్శకుడు విపిన్ దర్శకత్వంలో, సునేత్ర ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై ఉమా దేవి కోట నిర్మించిన మ్యూజికల్ రొమాంటిక్ డ్రామా 'మేఘాలు చెప్పిన ప్రేమ కథ'లో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన రెండు టీజర్లు సినిమాపై అంచనాలను



పెంచాయి. చిత్రంలో రబియా ఖతూన్ కథానాయిక. ఫస్ట్ సింగిల్ "సౌండ్ ఆఫ్ లవ్" విడుదలతో మేకర్స్ మ్యూజిక్ జర్నీ ప్రారంభించారు. జస్టిన్ ప్రభాకరన్ "సౌండ్ ఆఫ్ లవ్"ని మనసుని కదిలించే సాంగ్‌గా కంపోజ్ చేశారు. అన్నీ సహజమైన శబ్దాలతో ఈ సాంగ్‌ని కంపోజ్ చేయడం విశేషం. గొప్ప ఆర్కెస్ట్రేషన్‌తో ఈ పాట క్లాసిక్ రొమాంటిక్ మ్యూజిక్ ఎసెన్స్‌ని అందించింది. 'సౌండ్ ఆఫ్ లవ్' కు రెహ్మాన్ పొయిటిక్ సాహిత్యం ఆకట్టుకుంది. ఎస్పీబీ చరణ్, షాషా తిరుపతి వాయిస్ లు మ్యాజికల్‌గా వున్నాయి. విజువల్‌గా పాట అద్భుతంగా వుంది. నరేష్ అగస్త్య, రబియా ఖటూన్ కెమిస్ట్రీ హార్ట్ ఫుల్‌గా వుంది. మోహన కృష్ణ ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, తోట తరణి ఆర్ట్ డైరెక్టర్ కాగా మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్. 'మేఘాలు చెప్పిన ప్రేమ కథ' మేకర్స్ ఈ చిత్రాన్ని త్వరలో థియేటర్లలో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు.

# విజయవంతంగా దూసుకుపోతోన్న 'డియర్ ఉమ'

సుమయా రెడ్డి నిర్మాతగా, హీరోయిన్‌గా, రచయితగా చేసిన చిత్రం 'డియర్ ఉమ'. సమాజాన్ని మేల్కొపే ఓ కథతో సుమయా రెడ్డి చేసిన ఈ మొదటి ప్రయత్నం థియేటర్లో అందరినీ ఆకట్టుకుంది. మంచి సందేశాత్మక చిత్రంగా 'డియర్ ఉమ' నిలిచింది. నటిగా, నిర్మాతగా, కథా రచయితగా సుమయా రెడ్డికి మంచి పేరు వచ్చింది.



థియేటర్లలో మంచి ఆదరణను దక్కిం చుకున్న ఈ చిత్రం ఇప్పుడు సన్ నెక్స్ట్ లో ప్రసారం అవుతోంది. ఈ చిత్రం ఓటీటీలో మరింత ఎక్కువగా ట్రెండ్ అవుతోంది. సుమయా రెడ్డి తన సొంత బ్యానర్ అయిన సుమ చిత్ర ఆర్ట్స్‌పై రచయిత, నిర్మాతగా 'డియర్ ఉమ' నిర్మించింది. ఆమె సరసన పృథ్వీ అం బర్ నటించారు. సాయిరాజేష్ మహా దేవ్ దర్శకత్వం వహించారు. ఇక ఈ మూవీకి సుయమా రెడ్డి స్క్రీన్ ప్లే, సం భాషణలు కూడా రాశారు. కార్పొరేట్ రంగం, వైద్య రంగంలోని లోపాల్ని ఎత్తి చూపుతు తీసిన ఈ 'డియర్ ఉమ' ప్రస్తుతం అన్ని వర్గాల ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటోంది.

# 'రా' కార్తీక్‌తో ఫైనల్



కింగ్ నాగార్జున సెంచరీ కొట్టేదెప్పుడా ? అని అక్కినేని అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న సంగతి తెలిసిందే. చిరంజీవి, బాలయ్య సెంచరీలు ఎప్పుడో కొట్టే సారు. దీంతో సీనియర్లలో వెనుకబడి నాగార్జున...వెంకటేష్ మాత్రమే. వెంకీకి ఇంకా సమయం పడుతుంది. కానీ నాగార్జున మాత్రం 100 చిత్రానికి చేరువలో ఉండటంతో ఆసక్తి రెట్టింపు అవుతుంది. ఈ నేపథ్యంలో ఆ ఛాన్స్ ఏ దర్శకుడు అందుకుంటాడు? అన్న దానిపైనా సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో చాలా మంది దర్శకుల పేర్లు తెరపైకి వచ్చాయి. ఈ లిస్ట్ లో తమిళ దర్శకుడు 'రా' కార్తిక్ కూడా వెలుగులోకి వచ్చాడు. అయితే దర్శకుడిగా అతడికి పెద్దగా అనుభవం లేకపోవడం...కేవలం ఒక్క సినిమా డైరెక్టర్ చేయడం..అదీ ఆశించిన ఫలితం లేకపోవడంతో? ఇతడికి నాగార్జున అవకాశం ఇవ్వడం కష్టమనుకున్నారంతా. కానీ సంగతేంటంటే కింగ్ రా కార్తిక్ నే తన 100వ సినిమా దర్శకుడిగా ఎంచుకున్నట్లు కాంపౌండ్ వర్గాల నుంచి తెలుస్తోంది. మిగతా దర్శకులందరి కథ కంటే కార్తీక్ కథ మాత్రమే నాగార్జునను మెప్పించిందని దీంతో ఆయన ఫైనల్ చేసినట్లు వినిపిస్తుంది. జూలైలో ఈ చిత్ర ప్రారంభోత్సవం ఉంటుందంటున్నారు. లాంచింగ్ కు మంచి మూహూర్తం తేదీ వెతికే పనిలోనూ పురోహితులు పడ్డట్లు సమాచారం. అయితే ఈసినిమా స్టోరీ లైన్ ఏంటి? అన్నది ఇంకా లీక్ అవ్వలేదు. ప్రస్తుతం నాగార్జున నటించిన 'కూలీ', 'కుబేర' చిత్రాలు రిలీజ్ కు రెడీ అవుతున్నాయి. ఈ రెండు భారీ యాక్షన్ చిత్రాలే. రెండింటిలోనూ నాగ్ డిఫరెంట్ రోల్స్‌తో అలరించనున్నారు. హిట్ అయితే నాగార్జున ఇమేజ్ రెట్టింపు అవుతుంది.

# పక్కింటి అమ్మాయిలా

పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతోన్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జోరుగా జరుగుతోంది. ఈ చిత్రానికి హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే. ఇక మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఇక ఇందులో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమె క్యారెక్టర్ నెవ్వర్ బిఫోర్ అనేలా పక్కింటి అమ్మాయి తరహాలో ఆకట్టుకుంటుందని సమాచారం. అయితే జూన్ 14న శ్రీలీల పుట్టిన రోజు సందర్భంగా మూవీ టీం ఓ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేసింది. ఆ పోస్టర్‌లో ఆమె



ఆరెంజ్ చుడిదార్ డ్రెస్‌లో, చేతిలో కాఫీ కప్ పట్టుకుని రిలాక్స్ అవుతున్న స్టైల్‌లో కనిపించింది. ఈ లుక్ ఫ్యాన్స్‌ను చాలా ఆకట్టుకుంది. అలాగే ఈ పోస్టర్‌తో శ్రీలీల అభిమానులు ఫుల్ ఖుష్ అయ్యారు. సినిమాలో ఆమె పాత్ర ఎలా ఉంటుందా అన్న ఆసక్తి పెరిగింది. పవన్ కళ్యాణ్‌తో ఆమె కెమిస్ట్రీ థియేటర్స్‌లో ఎలా ఉంటుంది అనే విషయంపై అందరూ ఎదురుచూస్తున్నారు. ఇక డీఎస్పీ సంగీతం, హరీష్ శంకర్ టేకింగ్ సినిమాకు బలాన్ని ఇస్తాయని టాక్. శ్రీలీల సెట్స్‌పై చాలా చురుకుగా ఉంటుందని టీం చెబుతోంది. టీం అందరితో కలిసిమెలిసి ఉంటూ, ఎప్పుడూ ఎనర్జిటిక్‌గా కనిపిస్తుందని మెచ్చుకుంటున్నారు. ఆమె పనితనంతో దర్శకుడు, నిర్మాతల ప్రశంసలు పొందిందట. ఈ బర్త్‌డే సందర్భంగా శ్రీలీలకు టీమ్ ఈ విధంగా శుభాకాంక్షలు తెలిపింది. ఇక ఈమధ్య కాలంలో కాస్త స్లో అయినప్పటికీ ఈ సినిమా శ్రీలీల కెరీర్‌కి ఒక మంచి అవకాశమని అంటున్నారు. పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ కూడా ఆమెపై ఆసక్తిగా ఉన్నారు. ఈ సినిమా విజయవంతం అయితే, శ్రీలీలకి ఫాలోయింగ్ మరింత పెరిగే ఛాన్స్ ఉంది. సినిమా రిలీజైన తర్వాత ప్రేక్షకుల స్పందన ఎలా ఉంటుందో చూడాలి. మరోవైపు శ్రీలీల రవితేజ మాస్ జాతర సినిమాతో పాటు అఖిల్ తో లెనిన్ అనే సినిమాతో బిజీగా ఉంది.

# 'దంగల్' గుట్టువిప్పేసిన అమీర్‌ఖాన్

అమీర్ ఖాన్ కథానాయకుడిగా నటించిన దంగల్ ప్రపంచ వ్యాప్తంగా ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. కుస్తీ పోటీ నేపథ్యంలో తెరకెక్కిన గొప్ప చిత్రమిది. బలమైన భావోద్వేగంతో నితష్ కుమార్ పండిచిన ప్రతీ సన్నివేశం షెభాష్ అనిపిస్తుంది. అందుకే అంత గొప్ప విజయం సాధించింది. భారతీయ చిత్ర పరిశ్రమలోనే భారీ వసూళు సాధించిన చిత్రంగా బాక్సాఫీస్ వద్ద రికార్డు సృష్టించింది. 2000 కోట్ల వసూళ్లతో ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర రాసింది. ఇప్పటికీ ఆ రికార్డు అంతే పదిలంగా ఉంది. ఆ రికార్డును కొట్టే ప్రయత్నాలు టాలీవుడ్ చేస్తున్నా పనవ్వడం లేదు. ఈ సినిమా ఒక్క చైనాలోనే వందల కోట్ల వసూళ్లను రాబట్టడంతోనే ఈ ఫీట్ సాధ్యమైంది. అయితే ఈసినిమా అప్పట్లో పాకిస్తాన్ లో విడుదల కాలేదు. రిలీజ్ అయితే అక్కడ నుంచి భారీ వసూళ్లు వచ్చేవి. అమీర్ ఖాన్ సినిమాలకు అక్కడ మాంచి డిమాండ్ ఉంది. కానీ రిలీజ్ కాలేదు. దీంతో అక్కడ రిలీజ్ అన్నది సస్పెన్స్ గా మారింది. కారణాలు ఏంటి? అన్నది వరకూ అమీర్ ఖాన్ కూడా రివీల్ చేయలేదు. అయితే తొలిసారి ఈ విషయం గురించి అమీర్ ఖాన్ స్పందించారు. %-%సినిమాలో మన జాతీయ గీతాన్ని, జాతీయ జెండాను తొలగించాలని పాకిస్తాన్ సెన్సార్ సూచించింది. అలా చేయకపోతే వాళ్ల దేశంలో విడుదల చేయలేమన్నారు. వాళ్లు ఆలా చెప్పిన ఒక్క క్షణంలోనే పాకిస్తాన్ లో మా సినిమా విడుదల కాదని వాళ్లకు చెప్పేసాను. అలా చెప్పడానికి క్షణం కూడా ఆలోచించలేదు. నేను అలా చేయడం వల్ల సినిమా వసూళ్ల ప్రభావం చూపు తుందని నిర్మాతలు భావించారు. అయినప్పటికీ భారత్ కి వ్యతిరేకంగా దేనికి మద్దతివ్వనని స్పష్టంగా చెప్పాను%-% అన్నారు.



# కొరటాల 'దేవర 2'

రాజమౌళి అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా మూవీ 'RRR'. ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా ఏ స్థాయి సంచలనాలు సృష్టించిందో అందరికి తెలిసిందే. ఇండియన్ సినిమాకు తొలి ఆస్కార్‌ని అందించి ప్రపంచ యవనికపై ఇండియా గొప్పదనాన్ని సగర్వంగా చాటి చిరత్ర సృష్టించింది. ఈ సినిమాతో ఎన్టీఆర్, రామ్‌చరణ్‌లకు వరల్డ్ వైడ్‌గా పాపులారిటీ దక్కిన విషయం తెలిసిందే. ఈ మూవీ తరువాత ఏర్పడిన క్రేజ్‌ని దృష్టిలో పెట్టుకుని ఎన్టీఆర్, చరణ్ సినిమాలు ఎంచుకుంటున్నారు. చరణ్ గేమ్ ఛేంజర్ చేస్తే, ఎన్టీఆర్ 'దేవర' చేయడం తెలిసిందే.



ప్రస్తుతం వరుస పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లతో ఎన్టీఆర్ ఫుల్ బిజీగా ఉన్నాడు. ప్రస్తుతం బాలీవుడ్ స్పై యాక్షన్ థ్రిల్లర్ 'వార్ 2'లో నటిస్తున్న ఎన్టీఆర్ దీని షూటింగ్ పూర్తయి పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతుండటంతో ప్రశాంత్ నీల్ సినిమాని పట్టాలెక్కించాడు. దీనికి సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా నడుస్తోంది. ఈ మూవీని 2026లో ప్రేక్షకుల ముందుకు భారీ స్థాయిలో తీసుకురాబోతున్నారు. దీని తరువాత జైలర్ ఫేమ్ నెల్సన్ దిలీప్ కుమార్ డైరెక్షన్‌లో ఎన్టీఆర్ ఓ భారీ సినిమా చేయబోతున్నాడు. ప్రస్తుతం జైలర్ 2 పనుల్లో బిజీగా ఉన్న నెల్సన్ ఈ ప్రాజెక్ట్ తరువాత ఎన్టీఆర్ తో చేయబోయే మూవీని 2027లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నాడు. దీని తరువాత అంటే 2028లో త్రివిక్రమ్‌తో చేయబోతున్న మైథలాజికల్ యాక్షన్ డ్రామా ఉంటుంది. ఇలా 2026 నుంచి 2028 వరకు ఎన్టీఆర్ వరుస ప్రాజెక్ట్‌లతో బిజీ బిజీగా గడిపేయబోతున్నాడు. కొరటాల శివ 'దేవర 2' పరిస్థితేంటనే టాక్ వినిపి స్తోంది. 2026 నుంచి 2028 వరకు ఎన్టీఆర్ డైరీ ఖాళీ లేకపోవడంతో ఇప్పట్లో కొరటాల శివ దేవర 2 పట్టాలెక్కడం కష్టమనే వాదన వినిపిస్తోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ల మధ్య ఎన్టీఆర్‌కు దేవర2 కోసం డేట్స్ కేటాయించే పరిస్థితి లేదు.

# మీనాక్షి ఏంటి ఇలా?

ఈ ఏడాది ఆరంభంలో సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో సూపర్ హిట్ దక్కించుకున్న మీనాక్షి చౌదరి కెరీర్‌లో దూసుకు పోతుంది. గత ఏడాది ఈమె నుంచి పలు సినిమాలు వచ్చాయి. వాటిల్లో లక్కీ భాస్కర్ మినహా మరే సినిమాలు అంతగా ఆడలేదు. అందుకే ఈసారి కాస్త జాగ్రత్తగా సినిమాలను ఎంపిక చేసుకుంటున్నట్లు సమాచారం అందుతోంది. ఇప్పటికే ఈమె చేస్తున్న సినిమాలను చూస్తే పక్కా హిట్ అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో కామెడీ యాంగిల్‌ను చూపించిన మీనాక్షి చౌదరి ముందు ముందు మరిన్ని గ్లామర్ షో పాత్రలను చేయడంతో పాటు, నటనకు ఆస్కారం ఉన్న పాత్రలను ఎంపిక చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ అమ్మడు నాగ చైతన్యకు జోడీగా ఒక సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఇక నవీన్ పొలిశెట్టి మోస్ట్ అవైటెడ్ ఎంటర్‌టైనర్ అనగనగ ఒక రాజు సినిమా సైతం ఈ ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆ సినిమాలోనూ మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా కనిపించబోతుంది. ఈ రెండు సినిమాలు కాకుండా మరికొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. ఈ ఏడాది మరో రెండు సినిమాలకు కమిట్ కావాలని ఈ అమ్మడు భావిస్తుంది. కానీ రెండు సినిమాలు మాత్రమే ఈ ఏడాదిలో విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. సినిమాల సంఖ్య పెంచకుండా ఎక్కువ హిట్స్ కొట్టాలని ఈమె కోరుకుంటుంది. మీనాక్షి చౌదరి సోషల్ మీడియాలో ఈ మధ్య చాలా యాక్టివ్‌గా ఉంటుంది. గత ఏడాది నుంచి ఈమె ఫాలోవర్స్ సంఖ్య అత్యధికంగా పెరుగుతూ వస్తుంది. ఇన్‌స్టాలో దాదాపుగా మూడు మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న మీనాక్షి చౌదరి వరుసగా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఈమె షేర్ చేసిన ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిసున్నాయి.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044-